

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
1-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 301, పేజీలు : 10+4 వెల : 6.50

పార్లమెంట్ సందర్భంగా రేపు అఖిలపక్ష భేటీ
కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు: ఏడుగురు సజీవ దహనం
5లో

## మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో
# సర్కార్లు తారుమారు!
## తెలంగాణలోనూ అదేతీరు!
## ఛత్తీస్‌ఘర్‌లో పోటాపోటీ, మిజోరమ్‌లో ఎంఎన్ఎఫ్, జడ్పిఎందే హవా?
## ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశవ్యాప్తంగాఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో ఫలితాల అంచనాలను సర్వే సంస్థలు వెల్లడించాయి. మధ్యప్రదేశ్; రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్, తెలంగాణ; మిజోరమ్ రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో అంచనాలు తారుమారు అవుతున్నాయి. గతంవరకూ ఉన్న ప్రభుత్వాలస్థానంలో కొత్త పార్టీప్రభుత్వాలు వస్తాయన్న అంచనాలు అభ్యర్థులను కలవరపెడుతున్నాయి. మొత్తం ఐదు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్ సరళి అధారంగా వివిధ సర్వేసంస్థలు విభిన్న ఫలితాలు ప్రకటించాయి. రాజస్థాన్‌లో అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను మూతా రాజకీయాలు, వేరుకుంపట్లు వెంటాడుతున్నాయి. బిజెపికే అక్కడ ఎక్కువ మెజార్టీ లభిస్తుందని సర్వేలు చెపుతున్నాయి.
ఇక ఛతీస్‌ఘర్‌లో కూడా కాంగ్రెస్‌ను వెన్నంటే బిజెపి నడుస్తోంది. పోటాపోటీగా రెండుపార్టీలున్నాయి. ఇక మధ్యప్రదేశ్‌పరంగాచూస్తే అధికార బిజెపికి కాంగ్రెడెస్ గట్టిపోటీ ఇస్తోంది. ప్రస్తుతపోలింగ్ సరళిని పరిశీలిస్తే కాంగ్రెస్‌కే ఎక్కువస్థానాలు లభించేటట్లుగా ఉంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయడం ద్వారా బిజెపి అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుం అంచనాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. ఇక ఈశాన్యంలోనిమిజోరమ్‌లో అయితే మిజోప్రాబల్యం ఎక్కువ ఉంది. ఎంఎన్ఎఫ్, జడ్పిఎంలే ఎక్కువస్థానాలు గెలుచుకోగలవన్న అంచనాలున్నాయి. కాంగ్రెస్, బిజెపిలకు నామమాత్రంగా మాత్రమే సీట్లు లభించే ఛాన్స్‌లు ఎక్కువ ఉన్నట్లు సర్వేలు చెపుతున్నాయి.

**రాజస్థాన్‌లో..**

| మొత్తం 199 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సిసర్వేలో | 94-114 | 71-91 | 00 |
| ఇండియాటుడే | 80-100 | 86-106 | 1-2 |

≫2

# తెలంగాణలో 70% పోలింగ్!
## చెదురుమదురు ఘటనల మధ్య ఓటింగ్ ప్రశాంతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు30:** చెదురుమదురు ఘటనల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం మందకొడిగాసాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత పుంజుకుంది. సాయంత్రం వరకు పోలింగ్ వేగంగానేసాగింది. పట్టణప్రాంతాల్లో ఉదయం ప్రముఖులు ఓట్లు వేసినప్పటికీ, తర్వాత సాధారణ ఓటర్లు ముందుకు వచ్చారు.
≫2


గురువారం హైదరాబాద్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో బారులుతీరిన ఓటర్లు

# జలయజ్ఞంలో మరో మైలురాయి


గురువారం అవుకు టన్నెల్ వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వేల ఎకరాలు సస్యశ్యామలం
## ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు సాగునీరు
## అవుకు ప్రాజెక్టు కోసం రూ. 1501.74 కోట్లు
## రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేసిన సిఎం జగన్

**అవుకు/బనగానపల్లె,నవంబర్30,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అవుకు ప్రాజెక్టుకు సంబంధించిన అవుకు టన్నెల్-2ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేయడానికి చేపట్టిన అవుకు టన్నెల్-2ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేశారు. గాలేరు-నగరి సుజలస్రవంతి పథకం ద్వారా గోరుకల్లు జలాశయానికి మరియు అవుకు జలాశయానికి తరువాత గండికోట జలాశయానికి తరలించే ప్రక్రియలో అంతర్గతమైన అవుకు టన్నెల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. రాయలసీమ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ గాలేరు-నగరి సుజలస్రవంతిలోభాగంగా రూ.567.74కోట్ల వ్యయంతో పూర్తిచేసిన అవుకు ప్రాజెక్టు మొదటి మరియు రెండుటన్నెళ్లను ఇతర అనుబంధ పనుల్లో భాగంగా కూడా ఇప్పటికే రూ.934కోట్ల విలువైన పనులు పూర్తిచేసిన పనులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితంచేసి గోరుకల్లు రిజర్వాయర్ నుండి అవుకు రిజర్వాయర్‌కు 20వేల క్యూసెక్కుల నీటిని అవుకు మండలంలోని మెట్టుపల్లి వద్ద విడుదల చేశారు.
ఈ పథకం ద్వారా శ్రీశైలం కుడిగట్టు కాలువ కింద 1.5లక్షల ఎకరాలకు సాగునీటి సరఫరా, గాలేరు-నగరి సుజలస్రవంతి పథకం కింద గండికోట, వామికొండ, సర్వారాయసాగర్, మైలవరం, పైడిపాలెం తదితర రిజర్వాయర్లకు
≫2

# ఇక విలేజి డిజిటల్ లైబ్రరీలు
## త్వరలో పలు పంచాయితీల్లో అందుబాటులోకి
## తొలి విడతలో 4530 గ్రామాల్లో ఏర్పాటు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు అంతర్జాలం (ఇంటర్నెట్) ఏర్పాటు, డిజిటల్ గ్రంథాలయాల నిర్మాణం దిశలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం వేగవంతంగా అడుగులు ముందుకు వేస్తోంది, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకునే దిశలో గ్రామాలకు ఆధునీక సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని సిఎం జగన్ ప్రకటించారు. ఆ దిశలోనే పట్టణాలకు దీటుగా సాంకేతిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సాంకేతిక అంశాలపై ఇకపై గ్రామాలు పట్టణాలపై ఆధారపడే పరిస్థితి ఉండదన్నారు. అనుకున్న నిర్దేశిత వ్యవధిలో డిజిటల్ లైబ్రరీలను పూర్తి చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.
అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందన్నారు. అవసరమైన చోట్ల డిజిటిల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు. వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి వివరాలు తీసుకున్నారు. ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. అంత వరకు బాగానే ఉందని వీటి ప్రగతి ఎంత వరకువచ్చిందని అధికారులను సిఎంజగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేదికనేఉటంకిస్తూ సిఎం వైఎస్ జగన్ తెలిపారు.
తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ అతిత్వరలో పూర్తిస్థాయిలో పూర్తవుతుందన్నారు. ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుందన్నారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్‌టాప్ టెబుల్స్, సిస్టం చెయిర్స్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు, సిఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. అంత వరకు బాగానే ఉందని వీటిప్రగతి ఎంత వరకు వచ్చిందని అధికారులను సిఎం జగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేదికనే ఉటంకిస్తూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ అతి త్వరలో పూర్తి స్థాయిలో పూర్తవుతుందన్నారు. ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుందన్నారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్‌టాప్ టెబుల్స్, సిస్టంచెయిర్స్, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు, సిఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా ్మణం చేపడుతున్నామ న్నారు. తొలివి దతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వీటి ఏర్పాటు, నిర్మాణ ప్రగతి గురించి అధికారుల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

# అమీర్‌పీర్ దర్గా సందర్శించిన సిఎం జగన్

**కడప, నవంబరు 30, ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న అమీన్‌పీర్ దర్గాను సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం కడప విమానాశ్రయం నుండి రోడ్డుమార్గాన అమీన్‌పీర్ దర్గా ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు దర్గా ప్రతినిధులు దర్గా సాంప్రదాయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ లాంఛనాలతో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలచాదర్ సమర్పించారు. ముందుగా పెద్దదర్గా ప్రధాన మందిరంలోకి ముఖ్యమంత్రిని సాదరంగా పీఠాధిపతి హారిఫుల్లా హుస్సేని, దర్గా కమిటి సభ్యులు ఆహ్వానించారు. అనంతరం దర్గాసేవలో నిరంతరం పునీతులవుతున్న దర్గా ముజావర్లు, దర్గా కమిటి సభ్యులను చౌదరి కలీఫాలను దర్గా పీఠాధిపతులు హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు.
అనంతరం దర్గా పీఠాధిపతులచే సూఫీ సర్మాస్త సానీ షిలాక్ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి తలపాగా అలంకరణ చేసి మెడలో షేలా, ఇలాచి ధరింపచేశారు. పీఠాధిపతులతో కలిసి ముఖ్యమంత్రి అమీన్‌పీర్ దర్గా గుమ్మం ముందుకు చేరుకుని అక్కడి నారికేళా రాతిపై కొబ్బరికాయ కొట్టి స్వామివారిని సమర్పించుకున్నారు. అనంతరం ముజావర్లు పూలు, వస్త్రచాదర్,
≫2

# తడలో భారీ వర్షం
## పొంగుతున్న పంట కాలువలు
## జాతీయ రహదారిపైకి నీళ్లు

**తడ, నవంబరు 30 ప్రభాతవార్త:** తమిళనాడులో గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ మీద ప్రభావం చూపాయి. గత రెండు రోజులుగా అధిక వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా మండలంలోని పల్లపు ప్రాంతాల్లో జలమయం అయ్యాయి. పంట కాలువలకు వరదనీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పులికాట్ సరస్సు సముద్రంలా నీటి నురగలను సంతరించుకుంది. దీనితో జాలర్లంతా వేట మానుకొని కుప్పాలలోనే ఉంటున్నారు. పులికాట్ సరస్సు మధ్యలో ఉన్న ఇరకం, వేనాడు దీవులు తుపాను భయంతో అల్లాడుతున్నాయి. తడలో జాతీయ రహదారిపై నీళ్లు ప్రవహించాయి. రెవెన్యూ, పోలీసు అధికారులు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడానికి నడుంకట్టారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సహాయ చర్యలు చేపడుతున్నారు. ఇదిలావుంటే తడ మండలంలో ఆలస్యంగా వరినాట్లు వేసుకున్న రైతులకు ఈ వర్షం కన్నీళ్లు తెప్పించింది. ఇప్పుడిప్పుడే మందులు వేసుకుంటున్న రైతులు కుండపోత వర్షంతో అవికొట్టుకుపోవడంతో దిగాలు పడ్డారు. పైగా పాముల కాలువ సమీపంలో, కాళంగినది ఒడ్డున నెర్రికాలువ ఆయకట్టు దారులైన తీరప్రాంత గ్రామాల రైతులు పంట పూర్తిగా మునిగిపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు చెప్పారు.

# 'సాగర్'వద్ద ఉద్రిక్తత


డ్యాంపై ముళ్లకంచెను ఏర్పాటు చేసిన దృశ్యం

## తెలంగాణ, ఏపి పోలీసుల హైడ్రామా
## ఒకరినొకరు అడ్డుకోవడంతో టెన్షన్, టెన్షన్
## టెంట్లు, ముళ్లకంచెలతో 500 మంది పోలీసులు పహారా
## ఎన్నికల రోజున సెంటిమెంట్ రగిల్చే యత్నం: రేవంత్

**హైదరాబాద్,నవంబరు 30,ప్రభాతవార్త :** తెలంగాణలో బుధవారం ఓవైపు బ్యాలెట్ పోరుకు ఇవిఎంలు సన్నద్ధం చేస్తున్న సమయంలో నాగార్జున సాగర్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు తెలెత్తాయి. సాగర్ డ్యామ్‌పైకి ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అధికారులను, పోలీసులను వెళ్లకుండా తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారు. తెలంగాణ పోలీసులు నాగార్జునసాగర్ వైపు వెళ్లకుండా గేటువేసి ఆంధ్రప్రదేశ్ అధికారగణంను అడ్డుకున్నారు. గేటు తీయమని శాంతి యుతంగా ఎపి అధికారులు చెప్పినా తెలంగాణ పోలీసులు వినలేదు. ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్న గేటుకు సంబంధించిన సెన్సార్‌ను తెలంగాణ పోలీసులు పగలగొట్టారు. ఎపి ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు వారి సెక్యూరిటీ కల్పించారు. పోలీసుల సహకారంతో సాగర్ డ్యామ్‌పై ఎపి సరిహద్దుల్లో తమ పరిధిలో ఇరిగేషన్ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్రామ్ వద్ద ఇంకా ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నది. అర్ధరాత్రి నుంచి డ్యామ్‌పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు పెద్ద ఎత్తనుచేరుకున్నారు. 26గేట్లులో మధ్యలో 13గేట్ల వద్ద ముళ్ల కంచె, టెంట్లు వేసుకొని మోహరించారు. విద్యుత్ ఉత్పత్తి చేస్తూ కుడికాల్వకు అధికారులు నీటిని విడుదల చేసుకున్నారు. 5వ గేట్ ద్వారా గంటలకు 500 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే
≫2


డ్యాంపై పహారాకాస్తున్న పోలీసులు



## ఫైబర్ నెట్ కేసు : బాబు ముందస్తు బెయిలుపై
## 'సుప్రీం' విచారణ
# 12కు వాయిదా

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిల ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణ డిసెంబరు 12వ తేదికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పిటిషన్‌ను విచారిస్తామని, అంతవరకు చంద్రబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి గత నెల 13,17,20 తేదిల్లోను, నవంబరు 9 తేదిల్లో ఇదే పిటిసన్ సుప్రీం కోర్టు ధర్మాసనం ముందుకు వచ్చింది. అయితే ఈకేసు విచారణకు సంబంధించి నిర్ణయం చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో క్వాష్ పిటషన్ దాఖలు చేసి ఉన్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వు చేసి ఉంచింది, ఈ తీర్పు వెలువడిన తరువాత ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు ఇచ్చిన సాధారణ బెయిల్ రద్దు అంశంపై సుప్రీం కోర్టు విచారణను డిసెంబర్8కి వాయిదా వేసింది. ఈ లోపుగా కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును ఎపి సీఐడీ ఆశ్రయించింది. అయితే చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం చంద్రబాబు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు అంశాన్ని వచ్చే నెల 8న వరకు స్కిల్‌స్కామ్ కేసులో ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది. అయితే ర్యాలీలు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశం క్వాష్ పిటిషన్ పెండింగ్‌లో ఉండటం, దీనితోనే ఫైబర్‌నెట్
≫2



గోరుకల్లు నుంచి టన్నెల్ ద్వారా అవుకు రిజర్వాయర్‌లోకి వెళుతున్న నీటిని పరిశీలిస్తున్న సిఎం, ప్రతినిధులు

# జలయజ్ఞంలో మరో మైలురాయి

≫రోజుకు 1 టీఎంసీ చొప్పున అదనపు నీటి సరఫరాకు వెసులుబాటు ఉంటుందని సిఎం జగన్ మోహన్‌రెడ్డి తెలియజేశారు. ఉమ్మడి కడప, చిత్తూరు,నెల్లూరు జిల్లాల్లో 2.60లక్షల ఎకరాలకు సాగునీరు,1.31లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీక రణ, 640 గ్రామాల్లోని 20లక్షల మందికి తాగు నీరు అందుతుందని ఆయన తెలియజేశారు. అవుకు ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ.1501.74కోట్లను ఖర్చుచేసినట్లు ఆయన తెలియజేశారు.గోరుకల్లు నుండి 20వేల క్యూసెక్కుల సామర్థ్యంతో 60కిలో మీటర్ల పొడవునా వరద కాలువ కొనసాగింపుగా సొరంగం తవ్వకం పనులు పూర్తయ్యాయని అన్ని ఆవాంతరా లను అధిగమించి ఫాల్ట్ జోన్‌లో 180 మీటర్ల సొరంగ నిర్మాణంతోపాటు లైనింగ్ పనులు పూర్త య్యాయని కుడి,ఎడమ టన్నెళ్లల్లో సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు పూర్తయ్యాయని ఈ పథకంద్వారా రాయలసీమకు మరో 10వేల క్యూసె క్కుల నీరు తరలించే వెసులుబాటు ఉంటుందని గాలేరు-నగరి కాలువద్వారా 15 రోజుల్లోనే గండి కోట రిజర్వాయర్ నింపేందుకు అవకాశం ఉంటుం దని తెలియజేశారు.శ్రీశైలం జలాశయానికి వరద వచ్చే సమయంలో 20వేల క్యూసెక్కుల చొప్పున రాయలసీమకు రోజుకు 2టీఎంసీల నీటిని సరఫరా చేయవచ్చునని ఆయన తెలియజేశారు.ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞంలో ఒక మైలురాయి అని ఆయన తెలియజేశారు. రాయల సీమ దుర్భిక్ష నివారణ పథకం కింద అవుకు రిజ ర్వాయర్ ద్వారా తక్కువ సమయంలో సాగునీరు సరఫరా చేయవచ్చునని ఆయన తెలియజేశారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యల్లో అవుకు ప్రాజెక్టు ఒకటని ఆయన తెలియజేశారు. ఎస్సార్బీసీ,జీఎన్ఎస్ఎస్ సామర్థ్యం రెండు కలిపి 30వేల క్యూసెక్కులకు పెంచేందుకు చురుగ్గా పనులు సాగుతున్నాయని ఆయన తెలియజేశారు. రూ.253 కోట్లతో లక్కసాగరం వద్ద హెచ్ఎన్ ఎస్ఎస్ పంప్‌హౌస్ ప్రాజెక్టు చేపట్టి ఇప్పటికే పూర్తిచేసి కర్నూలు,నంద్యాల జిల్లాలకు 77 చెరువులకు సాగునీరు అందించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వేల ఎకరాలకు పైగా రాష్ట్ర ప్రభుత్వం సస్యశ్యామలం చేసిందని ఆయన తెలియజేశారు.

# సర్కార్ తారుమారు!

≫ ఛత్తీస్‌ఘర్‌లో

| మొత్తం సీట్లు 90 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 36-48 | 41-53 | 00 |
| ఇండియా టుడే | 36-46 | 40-50 | 00 |

మిజోరామ్‌లో..

| మొత్తం సీట్లు 40 | కాంగ్రెస్ | ఎంఎన్‌ఎఫ్ | జడ్‌పిఎం | |
|---|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | | 2-8 | 15-21 | 12-18 |
| ఇండియా టివి సిఎన్ఎక్స్ | 8-10 | 15-21 | 12-18 | |

మధ్యప్రదేశ్‌లో..

| మొత్తం సీట్లు 230 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| దైనిక్ భాస్కర్ | 95-115 | 105-120 | 00 |
| ఇండియా టుడే | 140-162 | 68-90 | 0-2 |

తెలంగాణలో..

| మొత్తం సీట్లు 119 | బిఆర్ఎస్ | కాంగ్రెస్ | బిజెపి |
|---|---|---|---|
| ఆరా ఎగ్జిట్ పోల్ | 41-49 | 58-67 | 5-7 |
| సిఎన్ఎన్ న్యూస్ | 48 | 56 | 10 |

# 'సాగర్'వద్ద ఉద్రిక్తత

≫ రెండు రోజుల్లో డ్యామ్ డెడ్ స్టోరేజికు చేరుకోనున్నది. దీంతో సాగర్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతాంగం ఆందోళన గురవుతున్నారు. డ్యామ్‌పై ఏపి వైపు వాహనాలు రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. సుమారు 500 మంది పోలీసులతో ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారులు కలిసి వచ్చిన ఆశాఖ ఉన్నతాధికారులు తమను అడ్డుకున్న డ్యామ్ సిబ్బందిపై అడ్డుకున్నారు. మొబైల్ ఫోన్‌లతో పాటు అక్కడి సిసిటివి కెమెరాలను ధ్వంసంచేశారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి డ్యామ్ వద్ద చేరుకుని ఏపి పోలీసులతో మాట్లాడి ముళ్ల కంచె తొలగించాలని కోరారు. ఏపి పోలీసులు ససేమిరా అన్నారు దీనితో ఆయన వెనక్కి వెళ్లారు .నాగార్జునసాగర్ డ్యామ్ నిర్వహణను కృష్ణా నది యాజమాన్య బోర్డు తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించింది.

నాగార్జునసాగర్ ఘటనపై రేవంత్ స్పందిస్తూ 'ఎన్నికలు వచ్చినప్పడల్లా తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని రాజకీయ లబ్ధి కోసం కెసిఆర్ పన్నాగాలు పన్నుతున్నారు.ఏం ఆశించి ఇలా చేస్తున్నారో కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నది. ఎన్నికల సమయంలో ఇలాంటి పనులు చేయడం కేసీఆర్‌కు అలవాటే. ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సాగర్ డ్యామ్ అక్కడ ఉంటుందని, నీళ్లెక్కడికీ పోవు, సామరస్యపూర్వకంగా ఇలాంటి సమస్య పరిష్కరించుకోవాలి. ఎన్నికలపై ఇలాంటి కుట్రలు పనిచేయవు. దేశంలో నీటి సమస్యలు పరిష్కరించు కుంటున్నట్టుడు రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించుకోలేమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు సమయస్ఫూర్తి ఉన్న వాళ్లని, సమస్యను అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నా అన్నారు. పోలింగ్‌కు ముందురోజు సెంటిమెంట్ రగిల్చేందుకు యత్నిం చారు అని విమర్శించారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఘటనపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రసమితి పార్టీని బిఆర్ఎస్ చేసి ఇంకా తెలంగాణ సెంటిమెంట్ ఏంటి అని ప్రశ్నించారు. తెలంగాణ, ఆంధ్ర ఫీలింగ్ తీసుకొచ్చే కెసిఆర్ అండ్ టీమ్ రెచ్చగొట్టే యత్నం చేస్తోంది. నాగార్జునసాగర్ ఇష్యూ ఇప్పుడే ఎందుకు తెరపైకివచ్చింది? తెరవెనుక ఎవరున్నారు? కెసిఆర్ ఫాల్స్ రాజకీయాలు అంటూ తీవ్ర విమర్శలుచేశారు.



అమీన్‌పీర్ దర్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపుతున్న సిఎం జగన్

# దర్గా సందర్శించిన సిఎం జగన్

≫ సుగంధ పరిమళాల అత్తరుతో కూడిన తట్టను ముఖ్యమంత్రికి అందజేయగా ఆయన తలపై పెట్టుకుని భక్తి పారవశ్యమైన మనసుతో ప్రధాన దర్గాలోపలికి ప్రవేశించారు. అక్కడ పీఠాధిపతులు మాలిక్ జీవసమాధి వద్ద గుడ్డచాదర్, పూలమాల, అత్తరు సమర్పించిన అనంతరం వారు ఫాతెహా నిర్వహించి ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడి నుండి నేరుగా ఆరిఫుల్లా మాలిక్, అమీన్‌స్వామి మొదలైన 16మంది పూర్వపు పీఠాధిపతుల మజార్ల వద్దకు చేరుకుని గంధం, గుడ్డచాదర్, పూలు సమర్పించారు. అక్కడ ఉన్న పూర్వ పీఠాధిపతుల మజార్లకు పూలు సమర్పించి గురువులకు ప్రార్థనలు చేయించారు. అక్కడి నుండి అమీన్‌పీర్ దర్గా గ్రంథాలయం చేరుకున్న ముఖ్యమంత్రికి పీఠాధిపతులు వారు దర్గా విశిష్టత, ప్రాశస్త్యాన్ని, చారిత్రక వైభవాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిన సొంత జిల్లాలో ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అంతటిమహిమ అమీన్‌పీర్ దర్గాను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదరిస్తున్న ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబు, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, కడప నగరపాలక కమీషనరు ప్రవీణ్‌చంద్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ ఆధ్వర్యంలో అమీన్‌పీర్ దర్గా ప్రాంగణమంతా గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. బద్వేలు ఆర్డీవో వెంకటరమణ, డీఎస్పీ షరీఫ్, దర్గా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# 12కు వాయిదా

≫ కేసును కలిపి చూడాలని చంద్రబాబు న్యాయవాదులు వాదించిన పరిస్థితుల్లో సుప్రీం కోర్టు ధర్మాసనం ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబర్12కి వాయిదా వేసినట్లు సమాచారం. ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబరు 6కి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.ఇసుకకు సంబంధించి అక్రమా లకు పాల్పడ్డారన్న అబియోగాలు ఎదుర్కొంటున్న కేసులో చంద్రబాబు హైకోర్టులో విపక్షనేత చంద్ర బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారించింది. ఏజీ శ్రీరామ్ అభ్యర్దన మేరకు బెయిల్ విచారణను డిసెంబరు 6వ తేదికి హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# ఎంపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వీర రాణా

**భోపాల్,నవంబరు 30 :** మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారిణి వీర రాణా నియమితులయ్యారు. రాష్ట్ర సిఎస్ గురువారం ఆమె అదనపు బాధ్యతలు స్వీకరి స్తు న్నారు. ఈ మేరకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నోటీ సులు జారీ చేసింది. వీర రాణా ప్రస్తుతం మధ్య ప్రదేశ్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఛైర్ పర్సన్‌గా ఉన్నారు. ఆమె రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తి స్తున్నారు. రెండుసార్లు పొడిగింపుల తర్వాత పదవీ విరమణ చేయనున్న అవుట్‌గోయింగ్ సీఎస్ ఇక్బాల్ సింగ్ బెయిన్స్ స్థానంలో 1988 బ్యాచ్‌కు చెందిన వీర రాణా నియమితులయ్యారు. 1985 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన బెయిన్స్ పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. 2022 డిసెంబర్ 1 నుంచి 2023 మే 31 వరకూ మొదటిసారి పదవీ కాలాన్ని పొడిగించగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా 2023 జూన్ 1నుంచి 2023 నవంబర్ 30 వరకు మరోసారి పొడిగించారు.

మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రెండో మహిళగా వీర రాణా రికార్డు సృష్టించారు. 1990 వ దశకం ప్రారంభంలో మధ్యప్రదేశ్‌కు తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా ఐఏఎస్ అధికారిణి నిర్మలా బుచ్ నియమితుల య్యారు.

ఈమె ఈ ఏడాది జులైలో కన్నుమూ శారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం బెయిన్స్‌కు వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశాన్ని కూడాఏర్పాటు చేసింది. 230 మంది సభ్యులున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ నవంబర్ 17న ఎన్నికలు నిర్వహించారు. డిసెంబర్3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# తెలంగాణలో 70% పోలింగ్!

≫గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లే కూలీలు ఉదయమే ఓటింగ్‌లో పాల్గొని పనులకు వెళ్లారు. ఉదయం 9 గంటల వరకు 8 శాతం పోలింగ్ జరగ్గా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 36.69శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 63.94 శాతం పోలింగ్ జరిగింది. తర్వాత లైన్‌లో ఉన్న ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో పోలింగ్ శాతం 70శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. గత 2018లో 73శాతం పోలింగ్ జరిగింది. సరిహద్దులోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సిర్పూర్, చెన్నూరు,బెల్లంపల్లి,మంచిర్యాల,ఆసిఫాబాద్,మంథని,భూపాలపల్లి,ములుగు, పినపాక,ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. మిగిలిన 106 నియోజకవర్గాల్లో... సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఎన్నికల్లో మొత్తం 2,290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అందులో 2068 మంది పురుషులు 221 మంది మహిళలు కాగా... ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. బిఆర్ఎస్ మొత్తం 119 స్థానాల్లో పోటీ చేయగా.. 118 చోట్ల కాంగ్రెస్, 111 చోట్ల బిజెపి పోటీ చేశాయి. భారతీయ జనతా పార్టీ మిత్రం పక్షం జనసేన 8 స్థానాల్లో బరిలో నిలిచింది. సిపిఎం 19,సిపిఐ ఒకచోట,బిఎస్పీ నుంచి 108 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇతర పార్టీలు,స్వతంత్రులు పెద్ద సంఖ్యలో పోటీలో నిలిచారు. అత్యధికంగా ఎల్‌బి నగర్‌లో 48 మంది పోటీ చేస్తుండగా... అత్యల్పంగా నారాయణపేట,బాన్సువాలో కేవలం ఏడుగురు మాత్రమే బరిలో నిలిచారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. 27,094 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 80 ఏళ్లు పైబడిన వారికి ఉచిత రవాణా సదుపాయం కల్పించారు. బ్రెయిలీ లిపిలోనూ ఓటరు స్లిప్పులు, నమూనా బ్యాలెట్లు ముద్రించారు. ఓటింగ్ శాతం పెంచేందుకు స్థానిక సంస్కృతిని చాటేలా 644 మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 120 కేంద్రాలను దివ్యాంగులు, 597 కేంద్రాలను మహిళలు, 119 కేంద్రాలను పూర్తిగా యువ ఉద్యోగులే నిర్వహించారు. ఎన్నికల పరిశీలన కోసం 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు,స్క్వాడ్లను ఎన్నికల కమిషన్ నియమించుకుంది. దీంతో ఈ ఎన్నికల్లో దాదాపు 1.85 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొనున్నట్లు సమాచారం. 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు కోసం కేంద్ర ఎన్నికల సంఘం 375 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను, రాష్ట్ర ప్రభుత్వం 50వేల మంది పోలీసులను కేటాయించింది. ఎన్నికల కోసం 12,570 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన అధికారులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టారు. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్త ఘటనలు చోటు చేసుకున్నా... మొత్తంగా పోలింగ్ ప్రశాంతంగానే ముగిసినట్లు అధికారులు తెలిపారు.

కాగా, అన్ని నియోజకవర్గాల్లోని బూత్‌లలో పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాలు ముందు అంటే ఉదయం 5 గంటలా 30 నిమిషాలకు మాక్ పోలింగ్ చేపట్టారు. ఉదయం పోలింగ్ సమయాల్లో పలు పోలింగ్ యంత్రాలు మొరాయించాయి. తర్వాత వాటి స్థానాల్లో వెంటనే మరో పోలింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి పోలింగ్‌కు అంతరాయం కలగకుండా చేశారు. రాష్ట్రంలో మొత్తం 3కోట్ల 26లక్షల 2వేల 799 మంది ఓటర్లు ఉండగా,. అందులో పురుషులు ఒక కోటీ 62లక్షల 98వేల 418 ఓట్లు, మహిళలు ఒక కోటీ 63లక్షల ఒక వెయ్యి 705 ఓట్లు ఉన్నాయి.

అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా 2676 ట్రాన్స్‌జెండర్ ఓట్లు ఉన్నాయి. కొత్తగా యువ ఓటర్లు(18-19) 9లక్షల 99వేల 667 మంది ఉన్నారు. అందులో అబ్బాయిలు 5లక్షల 70వేల 274 మంది, అమ్మాయిలు 4లక్షల 29వేల 273 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్స్ 120 మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్ ఓటర్లు (80వేల పైబడి) 4లక్షల 40వేల 371 మంది ఉన్నారు. వీరి కోసం ఉచిత రవాణా సదుపాయం ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 2,944,దివ్యాంగులు 5లక్షల 6వేల 921 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల వయస్సు వారి సంఖ్య 9 లక్షల 99వేల 667 ఉన్నారు. అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని 59వేల 779 బ్యాలెట్ యూనిట్లను పోలింగ్ కోసం వినియోగించారు. రిజర్వ్ బ్యాలెట్ యూనిట్లు కలిపి 75వేల 464 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో ఉంచారు. 44వేల 828 కంట్రోల్ యూనిట్లు, 49వేల 460 వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించారు. ఈవీఎం యంత్రాలకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిచేసేందుకు వీలుగా 400కు పైగా ఈసీఐఎల్ ఇంజనీర్లు తమ సేవలు అందించారు.

ఉదయం పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో కాసేపు పోలింగ్ నిలిచిపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ 33వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం పనిచేయలేదు, చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని 63వ నంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించింది. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని 117వ బూత్‌లో,హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని బిఎస్ఎన్ఎల్ పోలింగ్ బూత్ 153లో ఓటింగ్ యంత్రాలు పనిచేయలేదు.

అధికారులు తక్షణమే స్పందించి దానిని సరిచేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రెజిమెంటల్ బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బూత్ నెంబర్ 209 ఈవీఎం మొరాయించింది. దీంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలోని 199వ బూత్‌లో ఈవీఎం మొరాయించింది,. దీంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మరోవైపు మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సండోన్‌పల్లి గ్రామంలోని 85వ నంబర్ పోలింగ్ కేంద్రంలో వీవీ ప్యాట్ యంత్రం మొరాయించింది. దీంతో సుమారు గంట సేపు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. వెంటనే అక్కడ చేరుకున్న అధికారులు వీవీ ప్యాట్ యంత్రాన్ని సరిచేశారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
**DrawDate on:30/11/23**

| DAY - SINGAM SERIES Dr No:215 | DAY - KUIL SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.100000/- 526487 | 1st Prize Rs.100000/- 251694 |
| 2nd Prize Rs.7000/- 56456 | 2nd Prize Rs.7000/- 98296 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06779 21837 26496 28895 37683 | 02521 05450 06850 07704 17413 |
| 44106 47373 49147 55245 64818 | 45392 48872 70292 75450 98675 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1158 1970 3059 4180 4734 5022 6327 | 0018 0400 0675 1565 2374 3375 3803 |
| 6483 7674 8163 | 5734 7734 8564 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0826 1921 2317 3094 4048 6392 6709 | 1213 1234 2262 3139 3491 3564 3702 |
| 8538 9178 9512 | 3989 4573 6078 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0152 2111 3404 4572 5882 7333 8907 | 0198 1963 3369 4637 5836 7728 9272 |
| 0212 2138 3447 4592 5948 7369 9072 | 0273 1980 3381 4690 6116 7893 9312 |
| 0260 2207 3487 4637 6047 7487 9133 | 0411 2095 3497 4716 6149 8028 9341 |
| 0268 2466 3516 4736 6075 7714 9294 | 1160 2110 3876 4798 6245 8285 9361 |
| 0479 2511 3617 4794 6085 7746 9420 | 1249 2245 3977 4838 6310 8448 9395 |
| 0486 2585 3874 4956 6124 7861 9441 | 1292 2397 4339 5025 6352 8526 9452 |
| 0497 2726 3953 4972 6287 7868 9573 | 1324 2465 4347 5059 6476 8761 9495 |
| 0633 2790 4026 5040 6314 7871 9671 | 1406 2597 4360 5104 6562 8798 9549 |
| 1017 2890 4152 5076 6351 8206 9826 | 1420 2801 4403 5249 6731 8882 9705 |
| 1213 3058 4284 5103 6613 8210 9917 | 1427 2833 4556 5328 6752 8887 9887 |
| 1331 3179 4378 5362 6736 8300 | 1555 2894 4566 5420 6846 8891 |
| 1506 3271 4389 5597 6835 8546 | 1605 2945 4576 5433 7307 8895 |
| 1647 3369 4514 5603 6838 8556 | 1642 2950 4578 5637 7319 8927 |
| 2036 3378 4525 5811 7155 8712 | 1726 2978 4579 5684 7571 8943 |
| 2051 3397 4554 5855 7162 8777 | 1863 3023 4629 5710 7683 9194 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
**DrawDate on:30/11/23**

| DAY - ROSA SERIES Dr No:215 | DAY - DEAR SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.100000/- 769543 | 1st Prize Rs.100000/- 942268 |
| 2nd Prize Rs.7000/- 76351 | 2nd Prize Rs.7000/- 33907 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01726 28695 30044 32994 41796 | 00518 04421 10734 29438 32958 |
| 42549 43393 58729 65433 85332 | 48361 60248 78373 89853 96909 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0025 1599 3550 4869 5863 6106 6366 | 0467 1630 1822 2215 2257 2447 3409 |
| 7549 8407 9498 | 4736 7298 8358 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0523 0561 2030 2059 2828 6286 6719 | 0017 0393 0631 0715 2017 2614 3385 |
| 8646 9672 9791 | 4623 5095 6388 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0264 1260 2977 4264 5976 7440 8814 | 0373 1390 3566 5130 6178 7416 9395 |
| 0295 1507 2985 4407 6003 7470 8898 | 0747 1411 3616 5162 6293 7437 9400 |
| 0540 1598 3073 4603 6282 7680 9089 | 0767 1584 3735 5302 6347 7450 9504 |
| 0541 1765 3175 4841 6414 7755 9394 | 0812 1740 3933 5326 6634 7754 9542 |
| 0556 1937 3272 4872 6438 7888 9525 | 0841 1987 3988 5485 6674 8080 9738 |
| 0740 2016 3330 4929 6521 7962 9601 | 0997 2316 4107 5493 6763 8100 9750 |
| 0850 2102 3354 5174 6761 8052 9605 | 1042 2485 4264 5525 6773 8155 9784 |
| 0885 2190 3467 5392 6777 8290 9775 | 1074 2510 4394 5544 6850 8466 9794 |
| 0934 2298 3756 5400 6888 8301 9827 | 1079 2629 4491 5608 6884 8643 9814 |
| 0966 2301 3925 5586 7004 8404 9886 | 1111 2834 4743 5624 6949 8934 9876 |
| 1155 2316 3988 5666 7018 8417 | 1224 3002 4857 5760 6978 9016 |
| 1156 2437 4013 5726 7227 8570 | 1225 3092 4910 5994 7102 9189 |
| 1157 2438 4030 5868 7233 8604 | 1227 3183 4928 6002 7164 9216 |
| 1179 2450 4188 5871 7260 8671 | 1360 3256 5103 6011 7221 9230 |
| 1256 2919 4253 5879 7297 8676 | 1361 3400 5125 6022 7224 9232 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
**DrawDate on:30/11/23**

| DAY - THANGAM SERIES Dr No:215 | DAY - VAIRAM SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.100000/- 345701 | 1st Prize Rs.50000/- 449292 |
| 2nd Prize Rs.7000/- 80334 | 2nd Prize Rs.7000/- 10685 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06836 14142 15178 20858 31725 | 10641 45489 48405 61610 62872 |
| 32196 32844 42631 56196 96952 | 66195 70226 81278 83413 84260 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0571 1688 2470 2979 3048 4251 4829 | 0077 2207 2530 2692 3293 4422 6055 |
| 5269 7958 8399 | 6949 8619 9586 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0604 3037 3167 3276 7158 7658 7893 | 0255 0317 0571 0766 4633 5523 6366 |
| 8526 8952 9161 | 8967 9299 9422 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 2092 3435 4604 6383 7369 8834 | 0078 1833 3546 4670 5988 7428 8879 |
| 0111 2102 3481 4623 6419 7445 8993 | 0107 1845 3628 4696 5998 7461 8881 |
| 0188 2136 3523 4750 6465 7459 9002 | 0164 2115 3658 4700 6048 7647 8997 |
| 0273 2224 3768 4885 6579 7619 9061 | 0212 2293 3733 4750 6070 8022 9012 |
| 0353 2327 3799 4997 6615 7775 9228 | 0586 2304 3755 4947 6106 8026 9483 |
| 0557 2479 3810 5231 6699 7907 9501 | 0592 2317 3914 5050 6258 8222 9591 |
| 0802 2527 3978 5306 6706 7926 9589 | 0767 2439 4078 5334 6574 8241 9727 |
| 0817 2731 4199 5464 6730 8116 9626 | 0815 2607 4182 5361 6663 8280 9889 |
| 1030 2853 4282 5490 6909 8282 9641 | 0922 2802 4280 5402 6693 8406 9908 |
| 1052 3025 4304 5516 6943 8289 9705 | 0972 2860 4424 5411 6836 8422 9973 |
| 1059 3039 4326 5553 6966 8400 | 1142 3011 4431 5474 6928 8447 |
| 1238 3101 4418 5608 7063 8452 | 1254 3461 4502 5659 6950 8518 |
| 1348 3173 4434 6221 7067 8558 | 1295 3497 4596 5764 7069 8639 |
| 1871 3340 4474 6262 7092 8571 | 1543 3508 4638 5854 7192 8711 |
| 2036 3351 4494 6327 7156 8648 | 1607 3545 4647 5875 7221 8818 |

**NALLANERAM MANI GAME THURSDAY**
**DrawDate on:30/11/23**

| DAY - NALLANERAM SERIES Dr No:215 | DAY - MANI SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.50000/- 333866 | 1st Prize Rs.50000/- 638110 |
| 2nd Prize Rs.7000/- 59166 | 2nd Prize Rs.7000/- 50181 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 33815 38124 47052 52008 64750 | 10859 21926 28173 72858 76099 |
| 70082 79594 90865 93804 99844 | 77273 85459 91993 93202 96606 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0365 0965 1501 3343 4650 5245 5931 | 5601 5986 6008 6144 6289 6368 7637 |
| 7915 9545 9820 | 9301 9367 9447 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0572 4038 4150 4260 4774 6139 6239 | 1478 2390 3398 3648 3895 5013 5391 |
| 8877 9616 9652 | 5756 6123 6352 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1474 3236 4299 5606 7051 8611 | 0075 1076 3786 5006 6884 7903 9135 |
| 0049 1485 3294 4336 5714 7060 8640 | 0149 1171 3819 5026 6960 7977 9185 |
| 0129 1519 3348 4506 5840 7258 8817 | 0207 1202 3902 5221 6981 7985 9270 |
| 0217 1549 3385 4599 5941 7317 8915 | 0235 1361 3915 5332 7028 8127 9346 |
| 0241 1567 3389 4652 5949 7466 8945 | 0244 1373 4019 5346 7098 8183 9437 |
| 0242 1653 3445 4711 5970 7652 8988 | 0247 1593 4029 5407 7260 8201 9514 |
| 0406 1812 3529 4760 6043 7720 9065 | 0297 1863 4166 5507 7365 8263 9676 |
| 0681 2045 3533 4833 6173 7723 9276 | 0356 1902 4345 5805 7382 8336 9750 |
| 0782 2315 3650 4905 6318 7727 9657 | 0510 2848 4390 6009 7387 8472 9754 |
| 0799 2497 3725 4966 6444 7750 9821 | 0520 2853 4453 6066 7568 8486 9761 |
| 0826 2578 3855 5096 6615 8011 | 0674 3013 4504 6233 7645 8508 |
| 0934 2701 3924 5407 6801 8036 | 0776 3021 4602 6355 7659 8692 |
| 1106 2804 4144 5423 6810 8264 | 0896 3056 4603 6469 7668 8741 |
| 1181 2807 4282 5448 6852 8450 | 1047 3091 4918 6490 7702 8869 |
| 1422 2855 4295 5453 6976 8597 | 1062 3170 4925 6514 7708 9122 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
**DrawDate on:30/11/23**

| DAY - KUMARAN SERIES Dr No:215 | DAY - VISHNU SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.50000/- 822563 | 1st Prize Rs.50000/- 437575 |
| 2nd Prize Rs.7000/- 52440 | 2nd Prize Rs.7000/- 48961 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00833 06489 06780 07322 09314 | 04651 07676 26028 34808 35510 |
| 18960 31707 54659 79008 80864 | 69165 72211 74596 75626 83379 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0180 1673 3707 3986 4131 5212 7113 | 0957 1242 1296 1758 5361 6128 6834 |
| 7180 8046 8124 | 7091 7374 8831 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0979 3114 3602 4155 4367 5871 6402 | 2276 2490 2920 4137 5312 6941 7327 |
| 6533 8765 9533 | 8044 8269 9046 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1181 2466 4365 5819 8006 9370 | 0249 1679 3329 4784 6621 8597 9346 |
| 0368 1279 2497 4415 6011 8047 9429 | 0479 1738 3776 4933 6729 8636 9371 |
| 0381 1285 2538 4441 6022 8191 9576 | 0630 1804 3813 4952 6779 8658 9437 |
| 0425 1465 2701 4468 6055 8310 9640 | 0682 1878 3934 4982 6999 8722 9514 |
| 0432 1584 2892 4520 6223 8323 9698 | 0939 1879 4073 4988 7135 8784 9599 |
| 0464 1616 3055 4532 6260 8490 9789 | 1021 1983 4123 5334 7149 8785 9658 |
| 0739 1779 3151 4588 6291 8526 9840 | 1114 2023 4142 5458 7257 8840 9786 |
| 0880 1848 3461 4796 6873 8605 9891 | 1119 2273 4388 5599 7297 8907 9794 |
| 0886 1931 3558 4852 7052 8892 9894 | 1129 2393 4389 5613 7445 8928 9843 |
| 0929 2002 3605 5382 7186 9033 9965 | 1197 2631 4418 5651 7481 8931 9927 |
| 0964 2172 3661 5386 7251 9059 | 1246 2654 4439 5683 7596 8965 |
| 1016 2187 3693 5613 7489 9071 | 1294 2767 4503 5757 8193 9111 |
| 1057 2199 3747 5657 7591 9074 | 1317 2902 4535 6174 8460 9288 |
| 1079 2222 4095 5684 7670 9240 | 1421 3053 4587 6448 8467 9295 |
| 1163 2385 4174 5794 7909 9355 | 1659 3288 4725 6561 8491 9301 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
**DrawDate on:30/11/23**

| SWARNALAXMI SERIES Dr No:215 | DAY - LION SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.50000/- 139656 | 1st Prize Rs.50000/- 351930 |
| 2nd Prize Rs.7000/- 85127 | 2nd Prize Rs.7000/- 49378 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17924 28208 39216 41256 52151 | 16663 27646 38473 49984 51204 |
| 52933 63574 74225 85604 96768 | 62281 73749 84409 84876 95339 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0193 1052 2709 6391 6653 7144 8644 | 2287 2798 3405 6564 7246 7626 7858 |
| 9067 9238 9431 | 8010 9113 9240 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3159 5271 5357 5420 6561 7622 7854 | 2600 4370 4382 4741 6244 6534 7004 |
| 8848 9403 9775 | 7502 9401 9742 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 0927 2537 4460 6046 7663 8735 | 0212 1457 3124 4576 5541 7310 8852 |
| 0200 0944 2732 4651 6089 7688 8770 | 0238 1597 3136 4590 5683 7397 8964 |
| 0275 1179 2741 5034 6094 7737 8910 | 0492 1777 3151 4613 5768 7437 9211 |
| 0278 1315 2763 5078 6213 7863 8915 | 0549 1821 3220 4623 5896 7472 9246 |
| 0339 1415 2826 5172 6299 7933 9127 | 0551 1932 3323 4648 6091 7683 9328 |
| 0508 1627 2842 5181 6419 7944 9273 | 0561 1968 3459 4751 6295 7748 9476 |
| 0551 1666 2904 5283 6528 7951 9561 | 0562 2188 3520 4997 6454 8037 9769 |
| 0616 1770 3247 5290 6604 7969 9715 | 0599 2235 3542 4999 6641 8168 9797 |
| 0622 1783 3556 5339 6817 7978 9967 | 0613 2273 3636 5096 6708 8458 9816 |
| 0657 1862 3742 5390 6902 8011 9994 | 0682 2364 3941 5132 6723 8469 9997 |
| 0659 1885 3948 5564 7087 8064 | 0847 2457 3958 5160 6731 8495 |
| 0805 2087 4060 5568 7118 8173 | 0991 2584 4079 5252 6754 8519 |
| 0812 2303 4138 5710 7240 8542 | 1020 2590 4290 5408 7138 8647 |
| 0868 2343 4271 5960 7402 8607 | 1161 2716 4329 5480 7179 8716 |
| 0873 2493 4335 6032 7423 8637 | 1408 2851 4485 5535 7285 8828 |

## వారం - వర్జ్యం

తేది : 01-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.చవితి మ.3.31, పునర్వసు సా.4.40,
వ.రా.1.25-3.10, దు.ఉ.8.34-9.19,
2) మ.12.18-1.03, అనురాధ కార్తె
శుభసమయం ఉ.9.35-10.15
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొనుగోలు అమ్మకాల వల్ల లాభపడతారు. ఉద్యోగంలో చికాకులు సమసిపోతాయి.

**వృషభం :** గతంలో పొదుపు చేసిన ధనం ఇప్పుడు ఉపయోగపడుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**మిథునం :** మీ మీద నమ్మకాన్ని గుడ్‌విల్‌ను మరింత బలపరచుకుంటారు. వస్తులాభం.

**కర్కాటకం :** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. స్వల్ప అనారోగ్య సూచన.

**సింహం :** అనేకాంశాలలో అనుభవం మిమ్మలను ముందుకు నడుపుతుంది. వస్తులాభం.

**కన్య :** విదేశీయాన వ్యవహారాలు సానుకూలమవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల :** స్త్రీల సహాయసహకారాలు లభిస్తాయి. సేవాసంస్థలకు హితోధిక సహాయం అందిస్తారు.

**వృశ్చికం :** విదేశీయాన వ్యవహారాలు అనుకూలిస్తాయి. సంతానం కొరకు అధికంగా ఖర్చు చేస్తారు.

**ధనుస్సు :** కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా ఉంటాయి. తనఖా వస్తువులు విడిపిస్తారు. ధనలాభం.

**మకరం :** ప్రతి విషయంలోనూ ఎంతోకొంత స్వంతలాభం పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** క్రీడారంగంలోని వారికి ప్రఖ్యాతి లభిస్తుంది. సంఘంలో పేరు ప్రఖ్యాతలు ఇనుమడిస్తాయి.

**మీనం :** భూములు కొనుగోలు వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యపరంగా నలతగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఫిక్కీ అవార్డు

## - ఉపాధి కల్పనలో ఉత్తమ యూనిర్సిటీగా గుర్తింపు



**మంగళగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మరో ప్రతిష్టాత్మకమైన అవార్డును సొంతం చేసుకుంది.విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించడంలో సమర్థవంతమైన పనితీరు కనబరిచి ఉత్తమ యూనివర్సిటీగా ప్రతిష్టాత్మక ఫిక్కీ పురస్కారాన్ని దక్కించుకుంది.ఢిల్లీలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ఏటా విద్యా సంబంధ అంశాల్లో ఉత్తమ పనితీరు కనబరిచే ఉన్నత విద్యా సంస్థలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులను ప్రధానం చేస్తుంటారు.ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఫిక్కీ 9వ ఉన్నత విద్యా పురస్కారాల ప్రధాన కార్యక్రమం జరిగింది.వర్సిటీ తరుపున యూనివర్సిటీ అకాడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయకర్,క్వాలిటి అష్యూరెన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ కార్తీక్ రాజేంద్రలు నిర్వాహకుల నుంచి అవార్డును అందుకున్నారు. ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ 2017నుంచి ఏటా విద్యార్థులకు నూరుశాతం ప్లేస్‌మెంట్ కల్పిస్తూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది.పరిశ్రమల అంచనాలకు అనుకూలంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపర్చడమే పాఠ్యప్రణాళిక,బోధనల్లో సమగ్రమైన మార్పులు చేపట్టి ఉత్తమ ఫలితాలను సాధిస్తుంది.ఫిక్కీ అవార్డు రావడానికి కారణమైన కార్పొరేట్ రిలేషన్స్ అండ్ కేరీర్ సర్వీసెస్ డైరెక్టరేట్‌కు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**-డాక్టర్ కార్తీక్‌కు యంగ్ సైంటిస్ట్ అవార్డు**

త్రివేంద్రం లోని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ 2022సంవత్సరానికి గాను పరిశోధనా రంగంలో విశేష సేవలు అందిస్తున్న శాస్త్రవేత్తలకు అవార్డులను వెల్లడించింది.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని ఎన్విరాన్‌మెంట్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కార్తీక్ రాజేంద్రను ప్రతిష్టాత్మక యంగ్ సైంటిస్ట్ అవార్డును ప్రకటించింది. త్రివేంద్రంలోని రెసిడెన్సీ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ జిడి యాదవ్ చేతుల మీదుగా కార్తీక్ అవార్డును అందుకున్నారు.శాస్త్ర సాంకేతిక రంగాల్లో డాక్టర్ కార్తిక్ రాజేంద్రన్ జరుపుతున్న పరిశోధనలు, పబ్లికేషన్లను దృష్టిలో పెట్టుకొని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ అవార్డుకు ఎంపిక చేసింది.

ఈ పురస్కారం కింద రూ.25వేల నగదు పారితోషికం, మెమోంటో, ప్రశంసాపత్రాన్ని కార్తీక్ రాజేంద్రన్‌కు అందజేశారు.

# కొత్త యేడాదిలో రాష్ట్రంలో 20 సాధారణ, 17 ఐచ్ఛిక సెలవులు

## - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే ఏడాది సాధారణ శెలవులను ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని అనుసరించి మొత్తం 20 సాధారణ శెలవులు,17 ఐచ్ఛిక శెలవులు వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతాయి. జనవరి15,16ను సాధారణ శెలవుల జాబితాలో ప్రభుత్వం చేర్చింది.బోగి,అంబేద్కర్ జయంతి ఆదివారం, దుర్గాష్టమి రెండ శనివారం వచ్చినట్లు వివరించింది. ఏప్రిల్ 9ని ఉగాది శెలువుగా ప్రకటించింది.జనవరి 15 మకర సంక్రాంతి,16న కనుమ,26న రిపబ్లిక్‌డే, మార్చి8న మహాశివరాత్రి, మార్చి 25న హోలి,మార్చి 29న గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్9 ఉగాది,ఏప్రిల్11న రంజాన్, ఏప్రిల్17న శ్రీరామనవమి,జూన్17న బక్రీద్,జూలై17న మెహరం, ఆగస్టు15న స్వాతంత్ర్యదినోత్సవం, ఆగస్టు26న కృష్ణాష్టమి, సెప్టెంబరు 7న వినాయకచవితి,సెప్టెంబరు 16న మహ్మమద్ ప్రవక్తి జయంతి,అక్టోబరు2న మహాత్మాగాంధీ జయంతి,అక్టోబరు 11న దుర్గాష్టమి, అక్టోబరు 31 దీపావళి,డిసెంబరు 25న క్రిస్మస్ శెలవులుగా ప్రభుత్వం ప్రకటించింది. ఐచ్ఛిక శెలువుగా న్యూ ఈయర్స్‌డేగా జనవరి1ని,జనవరి25న హాజరత్ ఆలీ జయంతి,ఫిబ్రవరి7న షబ్బీమీరాజ్. ఏప్రిల్1న షాహదాత్ హాజరత్ ఆలీ జయంతి,ఏప్రిల్5న జమాతుల్ వేదా,మే 10న బసవజయంతి, మే 23న బుద్ధపుర్ణిమ, జూన్25న ఈద్‌ఈ గదీర్,జూలై7న మోహరం, ఆగస్టు 15న పారీ జయంతి.ఆగస్టు 16 వరలక్ష్మి వ్రతం,. అక్టోబర్2న మహాలయ అమావాస్య, అక్టోబరు15న యాజ్‌దాహుమ్ షరీఫ్,నవంబరు15న కార్తీక పౌర్ణమి/ గురునానక్ జయంతి, నవంబరు16న హాజరత్ సయ్యద్ మహ్మమద్ జయంతి,డిసెంబరు 24న క్రిస్మస్‌ఈవ్,డిసెంబరు216న బాక్సింగ్ డేలను ఐచ్ఛిక శెలవులుగా ప్రభుత్వం స్పష్టీకరించింది.



మాకెన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న గిడుగు రుద్రరాజు

# ఎపి ఎన్నికలపై ఎఐసిసితో చర్చలు

**విజయవాడ, నవంబర్ 30, ప్రభాతువార్త' :** ఏఐసిసి కోశాధికారిగా నియమితులైన అజయ్ మాకెన్ గురువారం ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ను ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికలకు సంబంధించి పలు వివరాలు తెలుసుకున్నారు. గురువారం గిడుగు రుద్రరాజు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందిస్తూ పుష్పగుచ్ఛమందించారు. ఈ సందర్భంగా మాకెన్ ఏపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించాల్సి వ్యూహాలు, పార్టీ అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలను చర్చించారు.

# వేదోక్తంగా గణపయ్యకు పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 30, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో వేంచేసివున్న శ్రీ సిద్ధి, బుద్ధి సమేత గణపతికి గురువారం అర్చకులు వేదోక్తంగా పూజలు నిర్వహించారు. సంకటహర చతుర్ది సందర్భంగా ఆలయ పాత రాజగోపురం వద్ద వున్న శ్రీ స్వామి అమ్మవార్లకు పూజాది క్రతువులు పూర్తి చేసి, ధూప, దీప, నివేదనలు సమర్పించారు.



**- సహస్ర లింగార్చన లో విశేష పూజలు:** దుర్గమ్మ ఆలయంలో అర్చక స్వాములు లోక సంక్షేమార్థం సహస్ర లింగార్చనను గురువారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# ఎన్నికలొస్తున్నాయనే.. జగన్ ఇపుడు బిసిల జపం

## నాలుగేళ్లులో చేసింది శూన్యం - సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించిన సర్కార్

## వైఎస్సార్సీ పాలనలో ఒక్క బిసి నాయకుడికైనా ప్రాధాన్యం ఉందా?

## మీడియా సమావేశంలో టిడిపి నేత బుద్దా వెంకన్న ధ్వజం

**అమరావతి, నవంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల పాలనలో జగన్‌రెడ్డి బిసిలకు చేసింది శూన్యమని, ఇపుడు ఎన్నికలు సమీపిస్తున్నాయనే జగన్ బిసిల జపం మొదలుపెట్టారని టిడిపి మాజీఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆరోపించారు. తన భజన చేసే 50మంది బిసిలకు పదవులిస్తే మొత్తం బిసివర్గాన్ని ఉద్ధరించినట్టు కాదని జగన్‌రెడ్డి గ్రహించాలన్నారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తడిగుడ్డతో బిసిల గొంతు కోసింది ఎవరయ్యా అంటేచిన్నపిల్లలు కూడ జగన్‌రెడ్డి అని చెబుతారన్నారు.



జగన్ సిఎం అయ్యాక 74 మంది బిసిల్ని దారుణంగా హత్యచేయించి దాదాపు 800మందిపై అక్రమ కేసులు పెట్టి వేధించారని వెంకన్న ధ్వజమెత్తారు.. జగన్‌రెడ్డి ముమ్మాటికీ బిసిల ద్రోహి అని అన్నారు. సజ్జల బిసిల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. బిసిల గురించి వైకాపా అధ్యక్షుడిగా, సిఎంగా జగన్ మాట్లాడాలని అన్నారు. బిసిల గురించి మాట్లాడటానికి ప్రభుత్వంలో, వైకాపాలో సరైన బిసి నాయకుడే లేరా? అనిప్రశ్నించారు. బిసిల సంక్షేమానికి వెచ్చించాల్సిన రూ.75 వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధులను ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు.. టిడిపి ప్రభుత్వంలో బిసి ఫెడరేషన్లు, కార్పొరేషన్ల ద్వారా 4 లక్షల మందికి రూ.3,700 కోట్ల స్వయం ఉపాధి రుణాలు అందిస్తే, జగన్‌రెడ్డి 56 ఉత్తుత్తి బిసి కార్పొరేషన్లు పెట్టి రూపాయి కూడ సాయం చేయంది నిజం కాదా? అని అన్నిప్రశ్నించారు. రాష్ట్రాన్ని 5 భాగాలుగా విడగొట్టి, తనవర్గం వారిని సామంతరాజులుగా నియమంచి, వారి ద్వారా జగన్ తనదోపిడీని సాగిస్తుంది నిజం కాదా? అని నిలదీశారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక్క జిల్లాలో అయినా ఒక్క బిసి నాయకుడికి తగిన ప్రాధాన్యత, ప్రాముఖ్యం జగన్ పాలనలో ఉందా? అని ప్రశ్నించారు. బిసి మంత్రులు బస్సుయాత్రం అనే దానికంటే బేవర్స్ మంత్రుల బస్సుయాత్ర అంటే సముచితంగా ఉంటుందన్నారు. పేరుకే బిసి మంత్రులని వారికి ఎలాంటి అధికారం, హక్కులు లేవన్నది ప్రజలకు కూడ బాగా తెలుసు అని అన్నారు. బిసిల్లో ఎక్కువ మంది పేదలే అని, వారిలో చాలా మంది పూటగడవటమే కష్టంగా జీవిస్తుంటారని అన్నారు. అలాంటి బిసిల కడుపుపై కొట్టేలా జగన్‌రెడ్డి ఇసుకదోపిడీకి తెరతీశారన్నారు. కల్తీమద్యాన్ని అధిక ధరకు నగదు చెల్లింపులకు అమ్ముతూ బిసల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. టిడిపికి పడే బిసి ఓట్లు తొలగించటానికే కులగణన అంటున్న జగన్: త్వరలోనే తమ పార్టీ అధినేత చంద్రబాబుతో టిడిపి బిసి నేతలమైన తాము సమావేశమై. ప్రజల్లోకి వెళ్లేలా కార్యచరణ ప్రకటిస్తామన్నారు.. జగన్‌రెడ్డి ఆయనమంత్రులు బస్సుయాత్ర చేసినా బిసిలుఎవరూ వారిని ఆదరించటం లేదన్నారు.. టిడిపి బిసి నేతలమైన తాము ఆటోల్లో వెళితేనే బిసిలు తమను అక్కున చేర్చుకుంటారని అన్నారు. జగన్‌రెడ్డి చేయిస్తానంటున్న కులగణన ముమ్మాటికీ బిసిల మధ్య చిచ్చుపెట్టటానికే అని అన్నారు. తెలుగుదేశానికి పడే బిసిల ఓట్లు తొలగించడానికే జగన్ ఇపుడు కులగణన అంటున్నారన్నారు. బిసిలు ప్రతిరోజు తమ ఓటు ఉందో లేదో సరిచూసుకోవాలని ఆయన కోరారు..ఓటు లేకుంటే అధికారులకు ఫిర్యాదు చేసి పోరాడైనా ఓటుకార్డుపొందాలన్నారు.



# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలి

## ఎపి నీడ్స్ జగన్ సభలో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రం బాగుండాలన్నా, ప్రజలంతా ఆనందంగా జీవించాలన్నా, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాఘాటంగా కొనసాగాలన్నా వైఎస్ జగన్మోహనరెడ్డే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లోని 9వ సచివాలయం పరిధిలో 19, 20 వార్డులకు సంబంధించి ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆదేశాలతో గురువారం ఏపి నీడ్స్ జగన్ సభ నిర్వహించారు. సభలో చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికి లక్షకుపైగా లబ్ధి చేకూరిందన్నారు. నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ ఉదయభాను కృషితో ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని, తిరిగి ఉదయభానును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. కాగా కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ లాలు, గృహ సారథులు పాల్గొన్నారు. విప్ ఉదయభాను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంతో క్షుద్బాధ తీర్చుకున్నారు.

# కోర్టుకు రండి, కొలతలు తీయిస్తాం

## పోలీసు నియామకాల్లో అవకతవకలపై స్పందించిన హైకోర్టు

విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి: సబ్ ఇన్స్‌స్పెక్టరు ఆఫ్ పోలీసు నియామకాల్లో అభ్యర్థుల ఎత్తు కొలతల్లో అవకతవకలు జరిగాయనే అభియోగంపై దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు స్పందించింది.ఈ కేసు విచారణలో భాగంగా ఫిర్యాదుదారులందరిని డిసెంబరు4న హైకోర్టుకు రావాలని ఆదేశించింది.ఇప్పటికే ఏపీ హైకోర్టు గత విచారణ సందర్భంలో ఎత్తు కొలత విషయంలో అక్రమాలు జరిగాయనే అభియోగాలపై వాస్తవాలను నిర్ధారించడానికి పిటిషన్‌దారులను న్యాయస్థానం పరిధిలో మెజర్‌మెంట్లు తీసుకుంటామని స్పష్టం చేసింది.ఈ విషయంలో ఫిర్యాదుదారుల అభియోగం నిరూపణ కాకుంటే ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తామని వెల్లడించింది,.ఈ క్రమంలో ఈ కేసులో పిర్యాదుదారుల తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ అఫ్‌డవిట్ దాఖలు చేసారు.ఈ పత్రంలో గతంలో రిజరుడ్వ సబ్ ఇన్స్‌స్పెక్టర్‌గా పనిచేసిన వ్యక్తిని కుడా ఎత్తు సరిపోలేదంటూ తిరస్కరించారని వివరించారు.అంతే కాకుండా గతంలో హైకోర్టు సమక్షంలో ఎత్తు తీసుకుంటామన్న అంశానికి పిటిషన్‌దారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.2019లో ఎత్తు విషయంలో క్వాలిఫై అయిన అభ్యర్థులను 2023లో అనర్హులుగా ప్రకటించిన అంశంపై పలువురు పోలీసు ఉద్యోగాభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.దీంతో ఎస్ఐ పరీక్షా ఫలితాల వెల్లడిపై హైకోర్టు స్టే ఇచ్చింది.పిటిషన్ దారులందరిని కొలతల కోసం హైకోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది.

**ధవళేశ్వరం బ్యారేజి దగ్గరల్లో ఇసుక తవ్వకాలు జరపొద్దు** ధవళేశ్వరం బ్యారేజీ దగ్గరల్లో గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు జరపొద్దు అని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఇక్కడ తవ్వకాలను ఆపివేయాలని ఆదేశించింది.

ఇసుక తవ్వకాలను నిలువరించడంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేసింది.

# అల్లూరి జిల్లాలో చెట్టుకు వలకు మధ్య వేలాడిన చిరుత

**అడ్డతీగల, నవంబరు 30, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం ఎల్లవరం..పాపంపేట మధ్య ఓరైతు వరిపొలాన్ని కోతులు నుండి రక్షణకు ఏర్పాటు చేసిన వలలో చిక్కుకున్న చిరుత సమీప చెట్టుకు వ్రేలాడి దృశ్యాన్ని ఓరైతు శుక్రవారం ఉదయం చూసి వెంటనే అటవీ, పోలీసు, రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చాడు. రెవిన్యూ అటవీశాఖ అధికారులు, పోలీసులు సుమారు 130 మంది శ్రమించారు. అప్పటికీ చిరుతను రక్షించడానికి మార్గం కన్పించలేదు. వైజాగ్ జూ నుండి డా.పురుషోత్తం, ప్రత్యేక బృందాలను రప్పించి 11 గంటలు శ్రమించారు. కాని చిరుత చనిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. చిరుతను ఓరైతు ఉదయం 6గం.లకు చూసి సమాచారం ఇవ్వడంతో రెవిన్యూ, అటవీ, పోలీసులు కాపాడటానికి శ్రమించారు. డిఎఫ్ఓ నరేంద్రన్ పర్యవేక్షణలో సబ్‌డిఎఫ్ఓ రామారావు, అడ్డతీగల రేంజర్ షేహ్వా కృషి చేసారు. రాజమండ్రి, వైజాగ్ అటవీశాఖ అధికారులకు చిరుత పరిస్థితిపై సమాచారం ఇచ్చారు. వైజాగ్ జూ నుండి వచ్చిన వైద్యులు డా.పురుషోత్తం, నలుగురు రెస్క్యూటీమ్ సభ్యులు ప్రణాళిక పద్ధతిలో చిరుతను దూరం నుండి పరిశీలించారు. గన్ ద్వారా చిరుతకు మత్తు మందును ఇచ్చారు. బోనులో బందించిన చిరుతను అరగంట తరువాత పరిశీలించారు. జూ డా.పురుషోత్తం, రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్‌లు సంయుక్తంగా చిరుతను పరిశీలించి చనిపోయినట్లుగా ధ్రువీకరించారు. అడ్డతీగల మండల తహశీల్దారు తాతరావు, సెక్రటరీ శ్రీనివాస్, విఆర్వో బాలయ్యల సమక్షంలో చిరుత మృతదేహానికి శవపంచనామాను నిర్వహించారు. అనంతరం చిరుత దొరికిన ప్రాంతానికి 40 మీటర్లు దూరంలో చిరుత దేహానికి ధహన సంస్కారాలను నిర్వహించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూపుణ్యక్షేత్రం తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న శైవాలయం తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్షబిల్వార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 3గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అబిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు లక్షబిల్వార్చన సేవ జరిగింది. లక్షబిల్వపత్రాలతో స్వామివారిని అర్చించారు. సాయంత్రం చంద్రశేఖరస్వామి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు.

కార్తీకమాస విశేషపూజల్లో భాగంగా లక్షకుంకుమార్చన జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## పద్మావతి హృదయాలయంకు రూ.1.51కోట్లు వైద్యపరికరాలు విరాళం



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు 1.51కోట్ల రూపాయలు విలువైన వైద్య పరికరాలు కొనుగోలుకు విరాళం అందించారు. బెంగుళూరుకు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ సిఎండి సిబి అనంతకృష్ణన్ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు గురువారం ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆధ్వర్యంలోపద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డితో హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ సిఎండి అనంతకృష్ణన్ మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ అద్భుతమైన సేవలందిస్తోందని, ఎంతోమంది పేదలు మెరుగైన గుండె వైద్యసేవలు పొందుతున్నారని కొనియాడారు. ఈ ఆస్పత్రికి అవసరమైన మూడు ఆపరేషన్ థియేటర్ అనస్థీషియా వర్క్‌స్టేషన్ వెంటిలేటర్స్ విత్ మానిటర్స్ కొనుగోలుకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విరాళం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, సంస్థ హెచ్‌ఆర్ డైరెక్టర్ ఎబి ప్రధాన్, సీనియర్ మేనేజర్ సామెన్‌చౌదరి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, అదనపు ఎఫ్ఎసిఎఒ రవిప్రసాదు పాల్గొన్నారు.

## తిరుమలలో చంద్రబాబుకు సాదర స్వాగతం - నేటి ఉదయం తిరుమలేశుని దర్శనం



**తిరుమల,నవంబర్30ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి తిరుమలలోని రచన అతిథిగృహం వద్దకు విచ్చేసిన చంద్రబాబుకు టిటిడి నుండి సాదర స్వాగతం లభించింది. టిడిపి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి అమరనాథరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. తిరుమల స్థానికులు, అభిమానులు పెద్దసంఖ్యలో అతిథిగృహం వద్దకు చేరుకుని అధినేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేస్తున్న ఆయన శుక్రవారం ఉదయం 7గంటలకు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసమేతంగా ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం ఉదయం 9.30గంటలకు తిరుమలనుండి బయలుదేరి విజయవాడకు వెళతారు. తిరుమలలో ఆయన బసచేసిన ప్రాంతంలో అసాధారణ భద్రత కల్పించారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉన్నారు. అంతకుముందు సాయంత్రం తిరుపతి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న చంద్రబాబుకు పార్టీ నేతలు, అభిమానులు, మాజీ ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. దారిపొడవునా వర్షాన్ని లెక్క చేయకుండా అభిమానులు, కార్యకర్తలు తిరుపతిలో రోడ్లపై నిరీక్షించి తమ నేతకు స్వాగతం పలికారు. కాగా గురువారం రాత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులు తిరుమల క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత వరాహస్వామి ఆలయం చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# గంగమ్మ తల్లి సరిహద్దురాళ్లు పునఃప్రతిష్ఠ

## - 5,6న ఏడుగంగమ్మల జాతర

**శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 6వ తేదీన రాష్ట్రంలో ఎక్కడా నిర్వహించని విధంగా ఏడుగంగమ్మల జాతర నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి పట్టణంలో ఏడుచోట్ల సరిహద్దురాళ్ళకు పూజలు నిర్వహించడం ఆనవాయితీ. గురువారం శ్రీకాళహస్తి పట్టణానికి సకలశుభాలు చేకూరేలా తెట్టుసరిహద్దు రాళ్ళను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరుతాకర శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెండ్లి మండపం పొన్నాలమ్మ, బాబుఅగ్రహారం అంకమ్మ తెట్టురాళ్ళ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి బియ్యపు శ్రీవాణి ముఖ్యఅతిథిగా విచ్చేసి తెట్టురాళ్ళకు భూమిపూజ చేశారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 5,6తేదీల్లో ఏడుగంగమ్మల జాతరను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణ సరిహద్దులు తెలియజేసి గంగమ్మ తెట్టు రాళ్ళు కొన్ని కాల క్రమేనా శిధిలం కాగా వాటిని పునఃప్రతిష్టించే కార్యక్రమాన్ని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏడుగంగమ్మల కమిటీ చేపట్టిందన్నారు. పట్టణంలోని కోర్టు సమీపంలో పెండ్లి మండపం పొన్నాలమ్మ, సరిహద్దురాయి, అలాగే విజ్ఞానగిరి కుమారస్వామి తిప్ప సరిహద్దు, బాబుఅగ్రహారం అంకమ్మ, తెట్టురాయి పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత ఏడుగంగమ్మల ఆలయంలో తెట్టురాళ్ళకు విశేషపూజ కార్యక్రమాలును సంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏడుగంగమ్మలను ఏడుచోట్ల ప్రతిష్టించడం ఆనవాయితీ. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంజూరుబాలసుబ్రమణ్యం, పోలస్వామి స్వర్ణమూర్తి, షణ్ముగం, శేఖర్, గణేష్, జగదీష్, కార్తికేయన్, సత్య, కోళ్ళూరుహరనాధ్‌నాయుడు, జలగం కిషోర్‌కుమార్, గిరిప్రసాద్‌గౌడ్, కిరణ్, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

సైన్యానికంటే చక్కని రక్షణ ఇచ్చేది ఉత్తమ శిక్షణ పొంది, నియంత్రణలో ఉన్న మనస్సు.

-స్వామి చిన్మయానంద

# ఖరీదైన వ్యాపారంగా ప్రజాస్వామ్యం?

రాజ్యం వీరభోజ్యం అన్నరాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో, టక్కుటమార విద్యలు ఎన్ని అయినాప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా అధికశాతం నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయం కాకపోయినా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మార్చడానికి వెనుకాడడం లేదు. ప్రజలు ఏమనుకుంటారో, వారికి ఏమని సమాధానం చెప్పుకోవాలో తదితర విషయాలు ఏమీ పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా, ఎన్ని చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. ఈ ఆరాటపోరాటంలో చట్టం, నిబంధనలను ఖాతరు చేయడంలేదు. అధికారులన్నా, చట్టమన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు జరుగుతున్నఎన్నికల్లో పట్టుబడుతున్న బంగారం, డబ్బు, చీరలు, తదితర వస్తువులను పరిశీలిస్తే ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు అవీఇవీ అనికాదు. ఏవి ఇస్తే వారు తమకు ఓటువేస్తారననే తర్జన భర్జనలు చేసి అందిస్తున్నారు. నువ్వెంత ఇస్తే నేన్నంత ఇస్తా పోటీపడి డబ్బులు పంచుతున్నారు. అందులోనూ దశలవారీగా డబ్బులు అందిస్తున్నారు. ఇలాంటివి ఎన్నో పోలీసులకు పట్టుబడిన వాటిల్లో ఉన్నాయి. ఇవి ఎవరో ఇచ్చిన సమాచారం మేరకో లేక ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడుతున్నవి మాత్రమే. వారి దృష్టికి రాకుండా జరుగుతున్నవి ఇంతకు వందరెట్లు ఎక్కువగాఉండవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల తనిఖీల్లో దాదాపు ఎనిమిదివందల కోట్ల రూపాయల వరకు విలువ చేసే నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఒక్కరోజే మూడువందల కోట్ల రూపాయల విలువైన మద్యం, మాదకద్రవ్యాలు, నగదు పట్టుబడింది. బుధ వారం రాత్రి కూడా భారీగానే డబ్బు పంపిణీ జరిగింది. కొందరు పోలీసు అధికారులు కూడా ఈ అక్రమాల్లో భాగస్వాములు కావడం అత్యంత దురదృష్టకరం. బుధవారం నలుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు కూడా వేశారు. ఇందుకు ప్రధాన కారణం చట్టం పట్ల భయభక్తులు లేకపోవడమే. ప్రధానంగా ఈ కేసుల పరిష్కారంలో జరుగుతున్న తీవ్రజాప్యం ఇలాంటి వారికి ధైర్యాన్ని ఇస్తున్నది. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు దాఖలైన కేసులు యేళ్లతరబడి వివిధ స్థాయిల్లో కోర్టుల్లో పెం డింగులో ఉంటున్నాయి. వాటి తీర్పు వచ్చేసరికి ఐదేళ్ల కాలపరిమితి దాటి మళ్లీ కొత్తగా ఎన్నికలు వస్తున్నాయి. పెరుగుతున్న కేసులకు అనుగుణంగా కోర్టుల సంఖ్యను, సిబ్బందిని పెంచకపోవడం వల్ల ఇతర కేసులతో పాటు ఈ కేసులు కూడా పెండింగులో ఉంటున్నాయి. ఈ కేసులన్నీ పూర్తి కావడానికి ఎన్ని దశాబ్దాలు పడుతాయో చెప్పలేని పరిస్థితి. అందుకే 'సత్వర న్యాయం ముగింట న్యాయం'అనే నినాదంతో 1990లో ప్రారంభమైన న్యాయ సంస్కరణలు నేటికీ వాస్తవ రూపం దాల్చలేకపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం కారణమే ఈ వక్ర మార్గానికి దోహదం చేస్తున్నది. రాజకీయాల పట్ల ఏహ్యాభావం ఏర్పడుతున్నది. విద్యావంతులు, మేధావులు రాజకీయాల్లోకి రావడానికి అంతగా ఇష్టపడడం లేదు. భవిష్యత్తును తీర్చిదిద్ది దేశాన్ని పురోగాభివృద్ధివైపు నడిపించాల్సిన వారిపై ఈ భావం నెలకొనడం సమాజానికి ఏమాత్రం మంచిదికాదు. గతంలో ఎంతో పటిష్టంగా విద్యార్థి సంఘాలు ఉండేవి. వాటికి ఎన్నికలు జరిగేవి. అక్కడి నుంచి నాయకుడు ఉద్భవించేవాడు. విద్యాసమస్య లేకాక సాధారణ పౌరులసమస్యలకు కూడా ఆనాటివిద్యార్థి నాయకులు స్పందించేవారు, ఉద్యమించేవారు. ప్రజా సమస్యలపై విద్యార్థిసంఘాలకు ఒక అవగాహన ఉండేది. విశాఖ ఉక్కు ఉద్యమం విద్యార్థి నాయకులు నిర్వహించిందే. మొత్తంమీద ఎన్నికలు జరుగుతున్న తీరుచూస్తే ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. అంగ, ఆర్థికబలం ఉన్నవారి గుత్తసొత్తుగా రూపు దాల్చుకుంటున్నది. మూటలకొద్దీ నల్లధనం, సంచుల కొద్దీమద్యం, మాదకద్రవ్యాలు సరఫరా చేయగలిగినవారే ఎన్నికలకు అర్హులనే అభిప్రాయం బలపడుతున్నది. దశాబ్దాల తరబడి పార్టీ సేవలో కాలంగడిపిన సామాన్య కార్యకర్తలు ఈ పోటీలకు దూరమైపోతున్నారు. దాదాపు అన్ని పార్టీల్లో ఇదేధోరణి పెరిగిపోతున్నది. కులం, డబ్బుతోపాటు నేరచరిత కలిగినవారి అభ్యర్థిత్వాలే పరిశీలనలోకి వస్తున్నాయి. అలాంటి వారిని రెడ్‌కార్పెట్‌తో పార్టీల్లోకి స్వాగతం పలుకుతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బు తిరిగిరాబట్టుకోకుండా ఉంటాడా? ఇందుకు ఆయన ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఎలా ఉండగలుగుతారు? అందుకే రాజకీయాలకు సామాన్య కార్యకర్తలే కాకుండాఆదర్శవిధానాలు, నీతినిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి. గెలుపుగుర్రాల కోసమే పార్టీలు అన్వేషిస్తున్నాయి. ఏమిచేసైనా, మరెన్ని తప్పులకు పాల్పడి అయినా విజయందక్కించుకోగలడనే నమ్మకంతో టిక్కెట్లు కేటాయించే దుస్సంప్రదాయానికి రాజకీయాలు దిగజారాయి. తాము చేసినతప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయో అనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటగలుపుతున్న కొందరు రాజకీయ నేతల చర్యలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్ప డుతున్నాయి. ఈపరిస్థితి పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. దీనికి పరిష్కారం ప్రజాచైతన్యం ఒక్కటే.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



గాంధీజీ

## ప్రజావాక్కు



### సుఖాంతమైన టన్నెల్ ప్రమాదం

**ఉత్తరాఖండ్‌లో** హైవే నిర్మాణంలో భాగంగా నిర్మితమవుతున్న సిల్‌క్యారా టన్నెల్ కూలి 41 మంది కార్మికులు చిక్కుకున్న ఉదంతం సుఖాంతం కావడం ఆనందదాయకం. 17 రోజుల పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా బిక్కుబిక్కుమంటూ గడిపిన వారంతా క్షేమంగా, ఆరోగ్యంగా తిరిగి రావడంలో కీలక పాత్ర వహించినరెస్క్యూ టీమ్స్‌కు అభినందనలు. ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన జాతీయ విపత్తు నిర్వహణ శాఖ, రాష్ట్రశాఖ, ఇతరసంబంధిత శాఖలు చక్కటి సమన్వయంతో పనిచేశాయి. అయితే అడుగడుగునా ఊహించని అవాంతరాలు, యంత్రపరికరాల వైఫల్యాలు ఎదురయ్యాయి. ఆపరేషన్ మొదట్లోనే కార్మికులతో కమ్యూనికేషన్ ఏర్పాటు చేయగలిగి, వారికి నిరంతరాయంగా ఆహారం, నీరు సరఫరా చేయగలగడంతో సహాయ చర్యల విజయంపై ఆశలు నిలిచాయి. పలు మార్లుఆశనిరాశల మధ్య ఊగిసలాట, అవసరానికి అనుగుణంగా మార్చుతూపోయే ప్రణాళికలు, వాటి విజయాలు, వైఫల్యాలు ఉత్కంఠభరితంగా మారాయి. ఏమైనా భద్రతా ప్రమాణాల ఉల్లంఘన జరిగి ఉంటే సరిదిద్దాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వృత్తిపరంగా ఆదుకోవాలి

**ప్రభుత్వాలు** ఇచ్చే ప్యాకేజీలవల్ల ప్రయోజనంలేదు. ఇచ్చిన రోజే డబ్బుని ఖర్చుచేసేస్తారు. ప్రతిఇంటికి కనీసం ఏదైనా ప్రభుత్వ ఉద్యోగమిస్తే ఆర్థిక భద్రతఉంటుంది. ఆ కుటుంబానికి ఆసరా ఉంటుంది. జాగ్రత్తగాఖర్చు చేస్తూ పొదుపు చేసినట్లయితే ఆ కుటుంబం భవిష్యత్తు బాగుంటుంది. రైతు భరోసా, ఆటో భరోసా వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. చేతివృత్తుల వారికి డబ్బులు ఇవ్వకుండా కిట్‌లు ప్రభుత్వం ఇవ్వాలి. గంగపుత్రులకు వలలు, రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇలా వృత్తిపరంగా అందించాలి.

-కిశోర్‌కుమార్, విశాఖజిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

**ఆంధ్రప్రదేశ్** ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్యస్కీమ్ వర్తింపచేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డుల జారీపై ప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింప చేసే ఇతర స్కీముల్లాగే ఆదర్శ పాఠశాలల సిబ్బందికి కూడా వర్తింప చేయాలి. ఆదర్శపాఠశాలల సిబ్బంది కూడా ఒక రకంగా ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తింపబడతారు.

- పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

### పర్యావరణంపై దృష్టి సారించాలి

**తెలంగాణలోని** అన్ని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలు పర్యావరణ రహితంగా ఉన్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యను పరిష్కరించే విధాన పత్రాలుగా కాక, వివిధ సామాజిక అస్తిత్వాల కోరికల చిట్టాకు సంబంధించిన వాగ్ధాన ప్రకటనలుగా ఉన్నాయి. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని పర్యావరణ సంక్షోభం చుట్టుముట్టిన నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో అమలు చేయవలసిన పర్యావరణహిత వ్యవసాయ, పారిశ్రామికవిధానాలపై ఏఒక్క రాజకీయ పార్టీఎన్నికల ప్రణాళికలో దృష్టి కేంద్రీకరించ లేదు. ఓట్లకోసం తక్షణం లబ్ధి చేకూర్చే పింఛన్‌లు ఇస్తామంటూ వాటిని పెంచుతామంటూ అన్ని పార్టీలు పోటాపోటీగా వాగ్దానాలు చేశాయి. మొక్కలు నాటి అడవులను 50 శాతానికి పెంచుతామని ఏఒక్కనాయకుడు చెప్పడంలేదు. వాతావరణ మార్పులకారణంగా తీవ్రదుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఎన్నికల సమయంలో ఏఒక్క రాజకీయ పార్టీ కూడా పర్యావరణాన్ని కాపాడుతాం అంటూ వాగ్దానం చేయలేదు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### వంతెనలు నిర్మించాలి

**చాలా** కల్వర్టులపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. చాలా గ్రామాలకు వేళ్లే రహదారులపై ఉన్న కల్వర్టులపై రక్షణ గోడలు లేవు. కల్వర్టులపై రక్షణ గోడలు లేని కారణంగా ప్రమాదాలు తరచు సంభవిస్తున్నాయి. ప్రజాసంక్షేమం కొరకుఎన్నో పథకాలు పెడుతున్న ప్రభుత్వం ప్రమాదాల భారీనపడుతున్న కల్వర్డ్‌లపై వంతెనలు నిర్మించాలి. ఎక్కడెక్కడ కల్వర్టులపై రక్షణ గోడలు అవసరమో అక్కడ సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తీసుకొని అవి నిర్మితం కావడానికి నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్న దురలవాట్లు!

**అతిచిన్న** వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయి చెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీజనకులకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం.

-బి.మధుసూదన్, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రేపటి ఉజ్వల భవితవైపు దిశానిర్దేశం

*జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్ధగోళ దేశాల గళాన్ని మరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది. అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది. ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం.*



ప్రధాని నరేంద్రమోడీ

భారతదేశం జి20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టి నేటితో 365 రోజులు పూర్తయ్యాయి. వసుదైక కుటుంబం అంటే ' ఒకే భూమి- ఒకే కుటుంబం- ఒకే భవిష్యత్తు' స్ఫూర్తిని చాటేలా పునరంకితమవుతూ పునరుజ్జీవనానికి బీజం వేసిన క్షణమది. మనం నిరుడు ఈ బాధ్యత స్వీకరించే నాటికి యావత్ ప్రపంచ బహుముఖ సవాళ్లతో సతమతం అవుతోంది. ఆ మేరకు క్షీణిస్తున్న బహుపాక్షికత నడుం కొవిడ్-19 మహమ్మారి దుష్ప్రభావం నుంచి కోలుకోవడం, నానాటికీ పెరుగుతున్న వాతావరణ మార్పుసమస్యలు, ఆర్థిక, అస్థిరత, వర్ధమాన దేశాల్లో రుణభారం తదితరాలన్నీ చోటు చేసుకున్నాయి. అలాగే ఘర్షణలు, వివాదాలు, స్వర్థాత్మకతల మధ్య ప్రగతి సంబంధిత సహకార భావన దెబ్బతిని, పురోగమనం కుంటుపడింది. ఈ నేపథ్యంలో జి20 నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన భారతదేశం ఆనాటి దుస్థితి నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించి ప్రత్యామ్నాయం చూపాలని నిశ్చయించుకుంది. ఇందులో భాగంగా జిడిపి కేంద్రక ప్రగతి నుంచి మానవ కేంద్రక పురోగమనం వైపు మళ్లాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది. మన మధ్య విభజన తెస్తున్న కారణాన్ని కాకుండా మనల్ని ఏదిఏకం చేయగలదో దానిగురించి గుర్తు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. దీంతో అంతిమంగా అంతర్జాతీయ చర్చలు పరిణామశీలమై కొందరి స్వార్థానికి కాకుండా అందరి ఆకాంక్షలు, ప్రయోజనాలకు పెద్దపీట వేయక తప్పలేదు. అయితే ఇందుకోసం ముఖ్యంగా చేయాల్సిందల్లా బహుపాక్షికతలో మూలాల నుంచి సంస్కరణలు తేవడం. 'సార్వజనీనత ఆకాంక్షాత్మకత, కార్యాచరణాత్మకత, నిర్ణయాత్మకత' అనే నాలుగు పదాలు జి20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో మన విధానమేమిటో సుస్పష్టంగా నిర్వచించాయి. అటుపైన జి20 సభ్యదేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించిన 'న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం (ఎన్డీఎల్డీ)ఈ సూత్రాల అమలులో మన నిబద్ధతను ప్రస్ఫుటం చేసింది. సార్వజనీనత అన్నది మన అధ్యక్ష పదవికి ఆత్మవంటిది. దీనికి అనుగుణంగా ఆఫ్రికా సమాఖ్య (ఎయు)కు జి20లో శాశ్వతసభ్యత్వం కల్పించడం ద్వారా 55 ఆఫ్రికా దేశాలను ఈ వేదికమీదకు చేర్చాం. దీంతో ప్రపంచ జనాభాలో 80 శాతానికి ప్రాతినిధ్యం వహించే విధంగా జి20 విస్తరించింది. తద్వారా అంతర్జాతీయ సవాళ్లు, అవకాశాలపై మరింత సమగ్ర చర్చలను ఈ క్రియాశీలవైఖరి ప్రోత్సహించింది. ఇక దక్షిణార్ధగోళం దేశాల గళం పేరిట భారతదేశం తొలిసారిరెండు దఫాలుగా నిర్వహించిన శిఖరాగ్ర సదస్సు బహుపాక్షికత నవోదయానికి శుభారంభం పలికింది. ఈ విధంగా దక్షిణార్ధగోళ దేశాల సమస్యలను భారతదేశం అంతర్జాతీయ చర్చల ప్రధాన స్రవంతి లోకి తెచ్చింది. తద్వారా ప్రపంచ ప్రగతికి మార్గ ప్రణాళికలో వర్ధమాన దేశాలు తమవంతు ప్రాతినిధ్యం వహించే కొత్త శకానికి నాంది పలికింది. సార్వజనీనత అన్నది భారతదేశీయ విధాన ఉత్తేజాన్ని జి20కి వ్యాపింపచేసింది. ఆ మేరకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి తగినట్లుగా జి20కి భారత నాయకత్వం ప్రజాధ్యక్షతగా రూపొందింది. ఈ మేరకు ప్రజాభాగస్వామ్యం కింద నిర్వహించిన అనేక కార్యక్రమాల ద్వారా 140కోట్ల మంది పౌరులకు జి20 చేరువైంది. ఇందులో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకూ భాగస్వామ్యం ఇవ్వబడింది. అలాగే జి20 నిర్దేశాలకు అనువుగా వాస్తవిక అంశాలపై అంతర్జాతీయ దృష్టిని విస్తృతప్రగతి లక్ష్యాలవైపు మళ్లించేలా భారత్ బాధ్యత వహించింది. ప్రపంచం సాధించాల్సిన లక్ష్యాలపై 2030 నాటి గడువుకు నేడు మనం అత్యంత కీలకమైన మధ్యకాలంలో ఉన్నాం. అందువల్ల 2023కు సంబంధించి జి20 కార్యాచరణ ప్రణాళికను భారత్ రూపొందించింది. ఇది సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలను వేగవంతం చేయడంతోపాటు ఆరోగ్యం, విద్య, లింగ, సమానత్వం, పర్యావరణ సమతౌల్యం, పరస్పర అనుసంధానిత సమస్యల పరిష్కారం కోసం విస్తృత కార్యాచరణ ఆధారిత విధానం వగైరాలను సూచించింది.




ఈ ప్రగతి ప్రణాళిక పురోగమనానికి జనహిత మౌలిక సదుపాయాలు (డిపిఐ) అత్యంత కీలకం. ఆ మేరకు 'ఆధార్, యుపిఐ, డిజిలాకర్' వంటి డిజిటల్ ఆవిష్కరణల విప్లవాత్మక ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూసిన భారత్ తనవంతుగా నిర్ణయాత్మక సిఫారసులు చేసింది. జి20 ద్వారా మనం జనహిత మౌలిక సదుపాయాల భాండాగారం ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేశాం. దీన్ని ప్రపంచ సాంకేతిక సహకారంలో గణనీయ పురోగమనంగా పేర్కొనవచ్చు. ఈ భాండాగారంలో 16దేశాల నుంచి 50కిపైగా దేశాలు 'డిపిఐ'లున్నాయి. సమగ్రాభివృద్ధి శక్తిని సద్వినియోగం చేసుకునే దిశగా దక్షిణార్ధగోళ దేశాలు వీటిని అనుసరించడమేకాక తమదైన 'డిపిఐ'ల నిర్మాణం, వినియోగం కోసం ఈ భాండాగారాన్ని చక్కగా వాడుకోవాలి. మన ఏకైక భూగోళం కోసం తక్షణ, శాశ్వత, సమాన మార్పు సృష్టి లక్ష్యంగా మనం ప్రతిష్టాత్మక, సమగ్రమైన లక్ష్యాలను అనుసరిస్తున్నాం. భూగోళ పరిరక్షణ, పేదరిక నిర్మూలన నడుమ మన ఎంపికకు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం ఎలాగో 'ఎన్డీఎల్డీ' నిర్దేశిత 'హరిత ప్రగతి ఒప్పందం' వివరిస్తుంది. పరస్పర పూరకాలైన ఉపాధి-పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ స్పృహతో వినియోగం, భూగోళహిత ఉత్పాదనకు తగిన ప్రణాళికను సూచిస్తుంది. ఇక 2030 నాటికి ప్రపంచ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ప్రతిష్టాత్మక రీతిలో మూడురెట్లు పెంచాలని కూడా జి20 తీర్మానం పిలుపునిచ్చింది. మరోవైపు ప్రపంచ జీవ ఇంధన కూటమి ఏర్పాటు, హరిత ఉదజని కోసం సమిష్టి కృషి, పరిశుభ్ర, హరిత ప్రపంచ నిర్మాణంపై జి20 ఆదర్శాలు కాదనలేని నిజాలు. భారత్ అనాదిగా అనుసరిస్తున్న విలువలు ఇవే. అలాగే సుస్థిర జీవనం కోసం జీవనశైలి (లైఫ్) వంటివాటి ద్వారా ప్రపంచం మన ప్రాచీన అనుసరణీయ సంప్రదాయాల ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఉత్తరార్థగోళ దేశాల నుంచి గణనీయ ఆర్థిక సహాయంతోపాటుసాంకేతిక చేయూతను కోరడంద్వారా వాతావరణ న్యాయం-సమానత్వం విషయంలో మన నిబద్ధతను కూడా ఎన్డీఎల్డీ నొక్కిచెప్పింది. కాగా అభివృద్ధికి ఆర్థికచేయూత పరిమాణంలో తొలిసారిగా ఆశించిన మేర రెట్టింపు పెరుగుదల నమోదైంది. ఆ మేరకు ఈ సాయం బిలియన్ల స్థాయి నుంచి ట్రిలియన్ల స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో వర్ధమాన దేశాలు 2030 నాటికి తమ దేశీయ ప్రగతి లక్ష్యాల (ఎన్డీసీ)ను సాధించడానికి 5.9ట్రిలియన్ డాలర్లు అవసరమని జి20 అంగీకరించింది. భారీస్థాయిలో నిధులసమీకరణ అవసరం దృష్ట్యా మెరుగైన, విస్తృత, ప్రభావశీల బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల ప్రాముఖ్యాన్ని కూడా జి20సుస్పష్టం చేసింది. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేపట్టాలన్న డిమాండ్ విషయంలోనూ భారత్ ప్రముఖపాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఐరాస భద్రతామండలి వంటిప్రధానాంగాల పునర్నిర్మాణం మరింత సమాన ప్రపంచక్రమాన్ని నిర్ధారిస్తుంది. న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం లింగసమానత్వానికి పెద్దపీట వేసింది. ఆ మేరకు ఇది వచ్చే యేడాదికల్లా మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యాచరణ బృందం ఏర్పాటు అవసరాన్ని నొక్కిచెప్పింది. భారత మహిళా రిజర్వేషన్ బిల్లు-2023 ద్వారా పార్లమెంటు రాష్ట్ర శాసనసభలలో మూడింట ఒకవంతు స్థానాలను మహిళలకు కేటాయించడంద్వారా మహిళాచోదక ప్రగతిపై భారత్‌నిబద్ధతను జి20 ప్రతిబింబించింది. విధానపరమైన సమన్వయం, విశ్వసనీయ వాణిజ్యం, ప్రతిష్టాత్మక వాతావరణ కార్యాచరణపై దృష్టిసారిస్తూ ఈ కీలక ప్రాధాన్యాలన్నిటా పరస్పర సహకార స్ఫూర్తిని ఎన్డీఎల్డీ చాటిచెప్పింది. మన అధ్యక్షత సమయంలో జి20 ద్వారా 87నిర్ణయాలుతీసుకోవడంతోపాటు 118పత్రాలకు ఆమోదం సాధించడం గర్వించదగిన అంశం. మునుపటితో పోలిస్తే ఇదెంతో గణనీయమైన పెరుగుదల. మన జి20 అధ్యక్షత సమయంలో భౌగోళిక-రాజకీయాంశాలు, ఆర్థికవృద్ధి-ప్రగతిపైవాటి ప్రభావం వగైరాలపైనా చర్చలకుభారత్ నాయకత్వం వహించింది. ఉగ్రవాదం, విచక్షణరహితంగా పౌరుల ప్రాణాలు తీయడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేసింది. అంతేకాకుండా ఉగ్రవాదాన్ని తుదముట్టించడమనే విధానంతోనే ఈ బెడదను నిర్మూలించడం సాధ్యమని స్పష్టంచేసింది. మనం శత్రుత్వం స్థానంలో మానవత్వాన్ని స్వీకరించాలి. ఆమేరకు ఇది యుద్ధయుగం కాదనే వాస్తవాన్ని పునరుద్ఘాటించాలి. జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడంనాకెంతో సంతోషం కలిగిస్తోంది. ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్ధగోళ దేశాల గళాన్నిమరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది. అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది. ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం. ●

# ఎయిడ్స్ గురించి అవగాహన అవసరం


రామ కిష్టయ్య సంగన భట్ల

మానవాళి మనుగడకు పెనుసవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవి ఇప్పటికీ చాలా దేశాలను వణికిస్తోంది. దీనిబారిన కోట్లాది మంది పడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవి సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబరు 1 ప్రపంచ ఎయిడ్స్ దినం. సంభోగాలవల్ల, రక్త మార్పిడి వల్ల, తల్లినుండి బిడ్డకు, కలుషిత సిరంజిలవల్ల ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుంది. ముందు ఈ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారు. కాని శక్తివంతమైన మందులు, ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలిక, నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి అను వైరస్ వలన వస్తుంది. ఎయిడ్స్ ఏది ఎక్వైర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సిండ్రోంకు పొట్టిపేరు. శరీరంలో రోగనిరోధక శక్తి, బాహ్యకారణాల వల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్ఐవి వైరస్ మనుషులకు మాత్రమే సోకుతుంది. హెచ్ఐవి వైరస్ మనుషులలో చేరిన వెంటనే రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధిగ్రస్తులు జలుబు తదితర అంటు రోగాలబారిన త్వరగా పడతారు. అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గినకొద్దీ ఎయిడ్స్ ఆహ్వానిత వ్యాధులు రావడం మొదలు పెడతాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధకశక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరంలోకి చేరుకుంటాయి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా, ఆరోగ్యవంతులెవరికీ రావు. జ్వరం, నోటిపూత, చర్మవ్యాధులు, నీరసం, నీళ్లవిరేచనాలు, ఆకలి తగ్గిపోవడం, అలసట, పది శాతం బరువుని కోల్పోవడం, గ్రంథులవాపు, మొదలైనవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు. కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ఐవి బాధితులపై వివక్ష చూపారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ 2016లో యూకేలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరుతాకడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది. కానీ తాకడంవల్లో, కన్నీళ్లు, చెమట, లాలాజలం, మూత్రం ద్వారానో హెచ్ఐవి సోకదు. హెచ్ఐవి రక్తం ద్వారా వ్యాపించినప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు. హెచ్ఐవి వైరస్ కొద్దిసేపు మాత్రమే వాటి లోపల జీవించగలుగుతుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం హెచ్ఐవి ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి తమకు హెచ్ఐవి సోకినట్లు తెలీదు. దాంతో ఇతరులకు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ. ఎలాంటి హెచ్ఐవి లక్షణాలు బయటపడకుండా ఓ మనిషి 10-15 యేళ్ల జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలివారంలోకనిపించొచ్చు. ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తినితగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయటపడతాయి. హెచ్ఐవి సోకిన 47 శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువస్థాయిలో ఉంటుందని, రక్తపరీక్షల్లో కూడా అది బయటపడదని 'యూఎన్ఎయిడ్స్' చెబుతోంది. ప్రతిసారీ వైరస్ తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ 'సప్రెస్డ్' దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింప చేయకుండా కూడా పిల్లలకు జన్మనివ్వొచ్చు. ●

# ప్రాణాలను హరిస్తున్న రోడ్డు ప్రమాదాలు

డి.జె.మోహన్

ఒకదేశం సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థకీలకభాగాన్ని పోషిస్తుంది. సువిశాలమైన భారతదేశంలో రవాణా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారులగుండా జరుగుతుంది. మనదేశంలో అన్నిరహదారులు కలిపి 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్డు వ్యవస్థగా ఉన్నది. మొత్తం రవాణా వ్యవస్థలో సరుకు రవాణాలో 71 శాతం, ప్రయాణీకుల రవాణాలో 85 శాతం రోడ్డు మార్గం ద్వారానే జరుగుతున్నాయి. ఈ తరుణంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనలు కలిగిస్తున్నాయి. ఇటీవల జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ న్యూఢిల్లీ వారు 2022 సంవత్సరానికి గాను రోడ్డు ప్రమాదాలపై నివేదికను విడుదల చేశారు. దీనిప్రకారం జాతీయ రహదారులు 1.32 లక్షల కి.మీ (2.1శాతం) రాష్ట్ర రహదారులు 1.80 లక్షల కి.మీ (2.8 శాతం) ఇతర రహదారులు 60.58 లక్షల కి.మీ (95.1శాతం) పొడవు కలిగి ఉన్నాయి. ఈ నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 4,61,312 రోడ్లు ప్రమాదాలలో (జాతీయ రహదారులలో 1,51,990 రాష్ట్ర రహదారులలో 1,06,682, ఇతర రహదారులలో 2,05,633) 1,68,491 మంది ప్రాణాలు కోల్పోగా (జాతీయ రహదారులపై 61,038, రాష్ట్ర రహదారులలో 41,012 ఇతర రహదారులలో 66,441) 4,43,366 మంది గాయాలపాలయ్యారు. (జాతీయ రహదారులపై 44,352, రాష్ట్ర రహదారులలో1,06,485 ఇతర రహదారులలో 1,92,529) అదే 2021 సంవత్సరంలో మొత్తం 4,12,432 రోడ్డుప్రమాదాలలో 1,53,972మంది మృత్యువాతపడగా 3,84,448 మంది క్షతగాత్రులయ్యారు. 2021 కంటే 2022లో పెరిగిన శాతం వరుసగా 11.9 శాతం, 9.4 శాతం, 15.3 శాతంగాఉంది. సగటున ప్రతి గంటకు 53 ప్రమాదాలలో 10 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మొత్తం ప్రమాదాలలో 33.80శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు వదులుతున్నారు. ఇందులో గుర్తుతెలియని వాహనాల వలనే అత్యధికంగా 30,486 (18.10శాతం) మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక లక్ష జనాభాకు పెరుగుతున్న ప్రమాదాల సంఖ్య 2021 సంవత్సరంలో 30.3 ఉండగా 2022 సంవత్సరం వచ్చేసరికి ఇది33.5కి పెరిగింది. 100ప్రమాదాల్లో ఎంత మంది చనిపోయారో తెలియచేసే సంఖ్యని రోడ్డు ప్రమాద తీవ్రత అంటారు. ఇది 2021 సంవత్సరంలో 37.3గా ఉంటే 2022 సంవత్సరం వచ్చేసరికి 36.5కి తగ్గింది. ఈ సంఖ్య అత్యధికంగా మిజోరాం (85), బీహార్ (82.4), పంజాబ్ (77.50)గా ఉంది. మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఈ తీవ్రత జాతీయ సగటు 36.5కంటే తక్కువగానే ఉంది. దేశ సగటు కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. దేశం మొత్తంమీద ఉన్న పదివేల వాహనాలకు 1970 సంవత్సరంలో 103.5 మంది, 1980సం॥లో 53.10 మంది, 1990సం॥లో 28.20 మంది, 2000 సం॥లో



16.2మంది, 2010 సం॥లో 10.50 మంది చనిపోగా 2020 సం॥లో వచ్చేసరికి 4.2 మంది మాత్రమే చనిపోయారు. చూడడానికి ఇవి తగ్గుతున్నట్లు అనిపిస్తున్నా రానురాను వాహనాల సంఖ్య పెరిగిపోతుండడంతో ప్రమాదాలు, మరణాలు ఎక్కువగుతున్నాయి. 31 మార్చి 2020నాటికి రిజిష్టర్ కాబడిన 32.6కోట్ల వాహనాల్లో ద్విచక్ర వాహనాలు 74.7 శాతం కార్లు, జీపులు, టాక్సీలు 13.4 శాతం ఇతర వాహనాలు 6.9 శాతం సరుకు రవాణా వాహనాలు 4.4 శాతం, బస్సులు 0.7శాతం వాటాలు కలిగిఉన్నాయి. మొత్తం రహదారుల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల వాటా కేవలం ఐదు శాతమే అయినప్పటికీ, మొత్తం ప్రమాదాలలో 56.1 శాతం ఈ రెండు రహదారుల్లో జరగడం గమనార్హం. దేశంలో 2022లో జరిగిన ప్రమాదాలలో తమిళనాడు 18,972 (12.5 శాతం) మొదటి స్థానంలో ఉండగా, కేరళ 17,627 (11.6 శాతం), ఉత్తరప్రదేశ్ 14990 (9.9శాతం) మధ్యప్రదేశ్ 13,860 (9.1శాతం) కర్ణాటక 13,384 (8.8శాతం) తరువాత నాలుగు స్థానాల్లో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లోఆంధ్రప్రదేశ్ 8650(5.7శాతం) తెలంగాణా 7505 (4.9శాతం)తో వరుసగా ఏడు, ఎనిమిది స్థానాల్లోఉన్నాయి. ప్రమాదాలకు కారణాలలో మొదటిది అతివేగం. దీనవలన 2022 సం॥లో 72.3శాతం ప్రమాదాలు జరిగాయి. 71.2 శాతం మంది ప్రాణాలు కోల్పోయారు. 72.8 శాతం మంది గాయాలపాలయ్యారు. తరువాత కారణాలతో మద్యం లేదా డ్రగ్స్ సేవించి డ్రైవింగ్ చేయడం, ఇంకా రాంగ్‌రూట్లలో వెళ్లడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, మొబైల్ ఫోన్లతో డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కారులలో సీటు బెల్టు పెట్టుకోకపోవడం, లైసెన్స్ లేకుండా మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి కారణాలతోపాటుగా గతుకులతో కూడిన రహదారులు కూడా మరో ప్రధానమైన కారణం. ఇంకా పాదాచారుల నిర్లక్ష్యం. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో ప్రయాణం చేయడం, అర్ధరాత్రి తరువాత కూడా వాహనాలు నడపడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయస్సు మళ్లిన వారు డ్రైవింగ్ చేయడం, నోపార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడంతోపాటుగా స్పీడ్‌బ్రేకర్స్ మీద తెలుపుచారలు గుర్తించకపోవడం, మలుపుల దగ్గర సైన్‌బోర్డు ఏర్పాటు చేయకపోవడం వంటివి కూడా ఇతర కారణాలు. ప్రమాదాలలో కుటుంబ యజమాని మృత్యువాత పడితే ఆ కుటుంబాలు వీధిన పడతారు. నైపుణ్యంగల వారు చనిపోతే వారి సేవలు లభించక దేశ జిడిపిపై ప్రభావం పడుతుంది. సరుకులతో వెళ్తున్న వాహనాలు ప్రమాదానికి గురైతే యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు పనికి రాకుండాపోతాయి. బీమా సంస్థలకు కూడా ఎంతోనష్టం వాటిల్లుతుంది. అతివేగంగా వాహనాలు నడుపరాదు. బ్లూటూత్స్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, కార్లలో ప్రయాణం చేయువారు సీటుబెల్టులు ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు రంగు, రేడియం ఎరుపురంగు చారలు ఉండేటట్లు చూడాలి. అవసరం లేని వారికి స్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై జరి మానాతోపాలుగా ఐదు సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా ఆ బండి యజమానులపైనా జరిమానాతోపాటుగా వారి లైసెన్సులు కూడా రద్దు చేయాలి. ●

# భారత్ నౌకాదళం చేతికి మూడు అత్యాధునిక నౌకలు!



**న్యూఢిల్లీ,నవంబరు 30 :** శత్రు జలాంతర్గములను ఎదుర్కొనేందుకు నౌకదళానికి అదనపు శక్తి లభించింది. మూడు సరికొత్త యుద్ధ నౌకలు నేడు నౌకదళానికి అందుబాటులోకి వచ్చాయి. భారత నౌకదళంచేతికి యాంటి సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో ఉప యోగించే అత్యాధునిక యుద్ధ నౌకలు అందాయి. కొచ్చి షిప్ యార్డులో నిర్మిస్తున్న మొత్తం ఎనిమిది నౌకల్లో భాగంగా తయారైన మూడు షిప్‌లను నేడు ప్రారంభించారు. ఈ నౌకలకు ఐఎన్ఎస్ మహె, ఐఎన్ఎస్ మల్వాన్, ఐఎన్ఎస్ మాంగ్రోల్ అని పేర్లు పెట్టారు. వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్, స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్ అధిపతి సురాజ్ బెర్రీ, ఇండియన్ నేవల్ అకాడమీ కమాండంట్ పునీత్ భల్ సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్ మాట్లాడుతూ.. భారత్‌కు అద్భుతమైన నౌక నిర్మాణ సంస్థ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది మహె ఏఎస్‌డబ్ల్యూ నౌకలను నిర్మించేందుకు 2019లో కొచ్చిన్ షిప్‌యార్డ్ భారత ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొంది. ఈ నౌకలు ఇప్పటికే నేవీలో ఉన్న అభయ్ శ్రేణి ఎఎస్‌డబ్ల్యూ కార్వెట్టీల స్థానాన్ని భర్తీ చేయనున్నాయి. ఈ కొత్త నౌకలు తీర ప్రాంతాల్లో యాంటీ సబ్‌మెరైన్ ఆపరేషన్లు, సముద్రంలో సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో వినియోగించే రాకెట్లు, మైన్స్, 30 ఎంఎం గన్స్, 12.7 ఎంఎం స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్ ఉన్నాయి. ప్రతినౌక 78 మీటర్ల పొడవు, 11.36 మీటర్ల వెడల్పుతో 896 టన్నుల బరువు ఉన్నాయి. ఇవి సముద్ర జలాల్లో అత్యధికంగా గంటలకు 25 నాట్స్ (45 కిలో మీటర్లు) వేగంగా ప్రయాణించగలవు. ఒక్కసారి ప్రయాణం ప్రారంభిస్తే.. 1800 నాటికల్ మైళ్లు వెళ్లగలవు. ఈనౌకలో 57మందిసిబ్బంది ఉంటారు. దేశ నౌకాశక్తి ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. ఇక షిప్‌యార్డ్ సీఎండీ మధు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వంటి సమస్యలను ఎదుర్కొన్నా, విదేశీ మారకద్రవ్య, ఉక్రెయిన్ యుద్ధ సమస్య లున్నా.. ఈనౌకలను తాము నిర్ణీత ధరకే అంద జేశామని పేర్కొన్నారు.

**భారత్‌కు మరిన్ని యుద్ధ విమానాలు..**

మరిన్ని యుద్ధ విమానాలను భారత్ సమకూర్చు కోనున్నది. దీనికి సంబంధించిన భారీ డీల్‌కు డిఫెన్స్ ప్యానెల్ ఒకే చెప్పింది. భారత వైమానిక దళం (ఐఎఎఫ్)కోసం 97 తేజస్ లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణమంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. భారత్ వైమానిక దళం (ఐఎఎఫ్)కోసం 97తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. అలాగే మరిన్ని యుద్ధ విమానాలు పొందేందుకు లైన్ క్లియర్ చేసింది.

156 ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా అనుమతించింది. వీటిలో 90 హెలికాప్టర్లు ఆర్మీకి, 66 హెలికాప్టర్లు ఐఎఎఫ్‌కు కేటాయించ నున్నారు. కాగా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)కు చెందిన ఎస్‌యూ-30ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ అప్‌గ్రేడ్ ప్రోగ్రామ్‌కు కూడా డిఫెన్స్ ఆక్విజిషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. దేశీ యంగా తయారు చేస్తున్న తేజస్ విమానాలు, ప్రచండ్ హెలికాప్టర్ల డీల్ విలువ రూ.1.1 లక్షల కోట్లు అని రక్షణ మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ 65 శాతానికి పైగా స్వదేశీ భాగాలతో దేశీయంగా రూపొందించి అభి వృద్ధి చేసిన యుద్ధ విమానమని పేర్కొన్నారు.



## బందీలు విడుదలవుతున్న వేళ.. హామాస్ చెరలో

# 10 నెలల చిన్నారి మృతి!

**కివ్, నవంబరు 30:** రెండువైపులా బందీల విడుదల కోసం ఇజ్రాయెల్-హామాస్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరో మారు పొడిగించారు. ఈ మేరకు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. 'బందీలను విడుదల కోసం మధ్యవర్తుల ప్రయత్నాల నేపథ్యంలో కాల్పుల విరమణ కొనసా గుతోంది' అని పేర్కొంది. గడువు పూర్తి కావడానికి కొద్ది నిమిషాల ముందు ఈ ప్రకటన వెలువడింది. అయితే ఆ ఒప్పందం గురించి మాత్రం ఏ వివరాలు వెల్లడించలేదు. శుక్రవారం వరకు ఈ సంధి కొన సాగుతుందని ఖతార్ తెలిపింది. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపి దాదాపు 240 మందిని హామాస్ కిడ్నాప్ చేసింది. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఆ పిల్లల్లో 10 నెలల చిన్నారి మృతి చెందినట్లు హామాస్ తాజాగా ప్రక టించింది. ఆ పిల్లాడితో పాటు అతడి తల్లి, నాలు గేళ్ల సోదరుడు కూడా చనిపోయినట్లు తెలిపింది. ప్రస్తుత కాల్పుల విరమణకు కొద్దిరోజుల ముందు గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో వీరు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పింది. హామాస్ ప్రకటనలో వాస్తవాలను అంచనా వేస్తున్నట్లు ఇజ్రా యెల్ వెల్లడించింది. 'గాజాలోని బందీల భద్రతకు హామాస్‌దే పూర్తి బాధ్యత. హామాస్ చర్యలు తొమ్మిది మంది చిన్నారులతో సహా బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాయి' అని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ చిన్నారి తొమ్మిది నెలల వయసులో బందీగా మారాడు.

## అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ కన్నుమూత

**వాషింగ్టన్, నవంబరు 30:** అమెరికా విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ దౌత్యవేత్త హెన్రీ కిసింజర్ (100) కన్ను మూశారు. నోబెల్ శాంతిబహుమతి గ్రహీత అయిన ఆయన అమెరికాకు రెండు పర్యాయాలు విదేశాంగ మంత్రి పనిచేశారు. అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, జెరాల్డ్‌ఫోర్డ్ హయాంలో ఆయన ఈ శాఖ బాధ్య తను నిర్వర్తించారు. కనెక్టికట్‌లోని నివాసంలో బుధవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు 'కిసింజర్ అసోసియేట్స్' ప్రకటించింది. 1923 మే 7న జర్మ నీలో కిసింజర్ జన్మించారు. 1938లో ఆయన కుటుంబం అమెరికాకు వలస వెళ్లింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సైన్యంలో సేవలు అందించారు. హార్వర్డ్ నుంచి పట్టా పొందిన ఆయన అదే యూనివర్శిటీలో 17 యేళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ ఏజెన్సీలకు కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించారు. వియత్నాంలో విదేశాంగ శాఖకు మధ్యవర్తిగా సేవలు అందించారు. నాటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సత్సంబంధా లను ఉపయోగించుకొని అక్కడి సమాచారాన్ని నిక్సన్ వర్గాలకు చేరవేసేవారు. వియత్నాం యుద్ధా నికి ముగింపు పలుకుతానని ప్రకటించి అధికారం లోకి వచ్చిన నిక్సన్, ఆయన్ను జాతీయ భద్రతా సలహాదారు హోదాలో శ్వేతసౌధానికి ఆహ్వానిం చారు. 1973లో విదేశాంగ బాధ్యతలూ స్వీకరించి అమెరికా దౌత్యవిధానాలపై చెరగని ముద్ర వేశారు. అరబ్-ఇజ్రాయెల్ వివాదాన్ని పరిష్కరించడంలో కిసింజర్ కీలక పాత్ర పోషించారు. దాదాపు 32 రోజుల పాటు జెరూసలెం, డమస్కస్ మధ్య నిరంతర పర్యటనలు చేస్తూ, సిరియా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికారు.


# పట్టపగలు మహిళా టీచర్ కిడ్నాప్

**హాసన్(కర్ణాటక), నవంబరు 30:** రాష్ట్రంలోని హాసన్ జిల్లాలో పట్టపగలు 23 ఏళ్ల మహిళా టీచర్‌ను దుండగులు ఎస్‌యువిలోకి బలవంతంగా ఎక్కించి కిడ్నాప్‌చేసిన వైనం కలకలం సృష్టించింది. సిసిటివి విజువల్స్ చూస్తుంటే ఈ కిడ్నాప్ ఎంతో గగుర్పాటుకు గురిచేసింది. హాసన్ జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు స్పందించి గాలింపు చేపట్టారు. మహిళా టీచర్ సమీపంలోనే ఎస్‌యు విని నిలిపిఉంచిన దుండగులు అటుగా ఎదురు వస్తున్న ఒక దుండగుడు మరోఇద్దరు కలిసి మహిళా టీచర్‌ను కిడ్నాప్‌చేసారు. మహిళాటీచర్‌పేరు అర్పిత అని తేలింది. ఆమె తల్లి ఈ కిడ్నాప్‌పై స్పందించి సమీప బంధువు రాము అనే యువకుడు ఈ దురాగ తానికి పాల్పడినట్లు తెలిపింది. నాలుగేళ్ల పాటు ఇద్దరూ కలిసిమెలిసి ఉన్నారని కొంతకాలం నుంచి దూరంగా ఉంటుండటంతో సహించలేక రాము ఈ దురాగతానికి ఒడిగట్టాటని తెలిపింది. కిడ్నాప్‌పై స్పందించిన పోలీసులు మూడు గాలింపు బృందాలను రంగంలోనికి దించారు. మహిళ ఒక స్కూలులో పనిచేస్తోంది. స్కూలు మూసివేసిన తర్వాత తిరిగి వస్తున్న తరుణంలోనే ఈ కిడ్నాప్ జరిగింది.

కనకదాస జయంతం సందర్భంగా కర్నాటకలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఈక్ర మంలో అటుగా వస్తున్న అర్పితను వెంబడిస్తూ ఒక దుండగుడు కనిపించాడు. మరొక వ్యక్తి పక్కనే నిలుచుని ఉండటం, ఎస్‌యువి నెమ్మదిగా వచ్చి అక్కడ ఆగి ఉండటం ఆ తర్వాత డోర్ తెరిచి ఆమెను అందులోకి బలవంతంగా తోసివేయడం సిసిటివిలో రికార్డు అయింది. పోలీసులు క్రైమ్ సీన్‌ను సందర్శించి స్థానికులను కొంత సమాచారం కోసం వాకబుచేసారు.

## నూతన రామాలయ ప్రారంభోత్సవంలో

# పాక్ కళాకారుల ప్రదర్శనలు



**లక్నో, నవంబరు 30 :** అయోధ్యలో నిర్మిత మవుతున్న నూతన రామాయలం వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా రామలీల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీని సినిమా ఆర్టిస్టులు ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. అలాగే పాకిస్తాన్‌తో సహా 14 దేశాలకుచెందిన కళాకారులు కూడా దీనిలో భాగస్వాములు కానున్నారు.

రాముని కథను సజీవంగా ప్రదర్శించేందుకు వీరంతా ఇప్పటి నుంచే సాధన చేస్తున్నారు. రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈసారి జనవరిలో అత్యంత వైభవంగా రామలీలను ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా రామలీల కార్యక్రమం ప్రతి సంవ త్సరం దసరా రోజు జరుగుతుంది. అయితే ఇప్పుడు 2024 జనవరి 17 నుంచి 22 వరకు సరయూ తీరంలో ఉన్న రామకథా పార్క్‌లో రామలీలను ప్రదర్శించనున్నారు.

రాబోయే జనవరిలో జరిగే రామలీలలో తొలిసారిగా సినీ కళాకారులతో పాటు విదేశా కళాకారులు కూడా కనిపించనున్నారని రామలీల కమిటీ ఛైర్మన్ సుభాష్ మాలిక్ తెలిపారు.

రష్యా, మలేషియా, అమెరికా, లండన్, దుబాయ్, ఇజ్రాయెల్, ఆఫ్ఘనిస్తాన్, జపాన్, చైనా, జర్మనీ, అమెరికా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లకు చెందిన కళాకారులు అయోధ్యలో జరిగే రామలీలలో కనిపించనున్నారని పేర్కొ న్నారు.

అనేక దేశాల కళాకారులు, సినీ కళాకారులతో సంయుక్తంగా రామలీలను ప్రదర్శించడం ఇదే తొలిసారి. అది కూడా శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో నిర్వహించడం ఇదే మొదటి సారి అవుతుంది. రామ్‌లీల కార్యక్రమాన్ని పర్యాటక శాఖ మంత్రి జైవీర్ సింగ్ ప్రారంభిస్తారి కమిటీ ప్రధాన కార్యదర్శి శుభమ్ మాలిక్ తెలిపారు. కాగా ఈ ఏడాది దసరా సందర్భంగా జరిగిన రామలీల కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ఫ్లాట్ ఫారమ్‌లలో 32 కోట్ల మంది వీక్షించారు.

# రేపు అఖిలపక్ష సమావేశం

### 32 పెండింగ్ బిల్లులపైనే ఎన్డీయేపక్షం ఫోకస్

**న్యూఢిల్లీ,నవంబరు 30:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు వచ్చేనెల నాల్గవ తేదీనుంచి ప్రారంభిం చనున్నదున డిసెంబరు 2వ తేదీ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయిం చింది. ఈ శీతాకాల సమావేశాల్లోనే కీలక బిల్లుల ముసాయిదాలపై చర్చించి ఆమోదింపచేసుకు నేందుకు అధికార ఎన్డీయే యోచనచేస్తుంటే ప్రతిపక్షాలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సార్లు సభల సమావేశాలుంటాయి. డిసెంబరు 22వ తేదీవరకూ కొనసాగుతాయని ఇప్పటికే అధికారికంగా ప్రకటిం చారు. ఈలోపు అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్ని పార్టీను సంప్రదించి సమన్వయంతో చర్చలు జరిపి కీలక బిల్లులు ఆమోదింపచేసుకోవాలని అధి కార బిజెపి యోచిస్తోంది. వీటిలో కొన్ని బ్రిటిష్ కాలంనాటి చట్టాలస్థానంలో వచ్చే కొత్త బిల్లులు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ ఆమోదింప చేసుకు నేందుకు శీతాకాల సమావేశాలు ఇపుడు వేదిక అవు తున్నాయి.పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్ జోషి ఇందుకు సంబంధించి శనివారం సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. వివిధ పార్టీల సీని యర్ నాయకులతోపాటు రాజ్‌నాథ్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయాల్ తదితరులు హాజర వుతారు.

# కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు

### ఏడుగురు కార్మికులు మృతి

**గాంధీనగర్, నవంబరు 30 :** కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. మంటల్లో కాలి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో 27 మంది కార్మికులు కాలిన గాయాలయ్యాయి. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. ఏథర్ ఇండస్ట్రీస్‌లో కెమికల్ స్టోరేజీ ఈ ట్యాంకులో మంటలు చెలరే గాయి. దీంతో భారీగా పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మి కులు పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు అదృశ్యమయ్యారు. కాగా, ఫైర్ సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తర్వాత అదృశ్యమైన కార్మికుల కోసం గురువారం వెతికారు. ఈ నేపథ్యంలో ఏడుగురు కార్మికులు కాలి బూడి దగా మారినట్లు గుర్తించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపారు.



# తమిళనాడులో కుండపోత వర్షాలు

**చెన్నై, నవంబరు 30:** తమిళనాడులో చెన్నైతో సహా పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తు న్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతున్నాయి. వరదనీటితో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎక్కడ చూసిన వర్షపు నీరే దర్శనమిస్తున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చెన్నైలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. భారీ వర్షాల నేపథ్యంలో చెన్నై, చెంగల్ పట్టు, రాణిపేట్, కంచిపురం జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు సెలవులు ప్రకటించారు. అదే విధంగా తిరువళ్లూర్ లోని స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. చెన్నైతో పాటు పలు జిల్లాల్లో బుధవారం రాత్రి కూడా భారీ వర్షం నమోదైంది. చెన్నై, కాంచీపురం, తిరువళ్లూర్‌లోని అనేక వీధులు దాదాపు మోకాళ్ల లోతు నీటితో నిండిపోయాయి. వర్షానికి సంబంధిం చిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డిసెంబర్ 2, 3 తేదీల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆ తమిళనాడులోని 25 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.

## పన్నూ హత్య కుట్ర కేసు..

# భారత్ వ్యక్తిపై అమెరికా అభియోగాలు



**వాషింగ్టన్, నవంబరు 30:** ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికాలో కుట్ర జరిగిందంటూ కొద్దిరోజుల క్రితమే తెలిసింది. ఈ హత్య కుట్రలో భారత్‌కు చెందిన నిఖిల్ గుప్తా అనే వ్యక్తి ప్రమేయం ఉందంటూ తాజాగా అమెరికా అటార్నీ కార్యాలయం ఆరోపించింది. 'సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని బహిరంగంగా ప్రచారం చేసే భారత సంతతికి చెందిన అమెరికా పౌరుడిపై న్యూయార్క్‌లో హత్యకు కుట్ర జరిగింది. ఈ నిమిత్తం నిందితుడికి భారత్‌నుంచి ఆదేశాలు అందాయి' అని యుఎస్ జస్టిస్ విభాగం అభియో గాలు మోపించింది.

అయితే ఈ అభియోగ పత్రాల్లో పన్నూ పేరును ప్రస్తావించలేదు. నిఖిల్‌గుప్తాను ఈ యేడాది జూన్‌లో చెక్ రిపబ్లిక్ అధికారులు అదుపులోకి తీసు కున్నారు. అతడికి తమకు అప్పగించాలని ఆదేశంపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ కేసును తాము పరిశీలిస్తున్నామని, ఈ హత్యకోసం నిఖిల్‌కు భారత్ నుంచి ఆదేశాలు అందాయని ఆరోపించడం సరికాదని భారత వర్గాలు పేర్కొన్నాయి. ఈ హత్య కుట్రలో అతడి ప్రమేయం లేకపోవడంతో అమెరికా వద్ద ఎలాంటి ఆధారాలు లేవని వ్యాఖ్యానించాయి. ఈ కేసుల కారణంగా అమెరికా-భారత్ మధ్య సంబంధాలు దెబ్బతినకుండా సంప్రదింపులు జరు గుతున్నాయని తెలిపారు. అలాగే అవసరమైతే, గుప్తాకు న్యాయ సాయం అందిస్తామన్నాయి. ఇక ఈ కేసులో నిఖిల్ గుప్తా దోషిగా తేలితే గరిష్ఠంగా 20యేళ్ల జైలుశిక్షపడనుంది. పన్నూ హత్య కుట్రను అగ్రరాజ్యం భగ్నం చేసిందని, ఈ విషయాన్ని అమెరికా అధికా రులు భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లు గతంలో కథనాలు వెలువడిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ ఘటనపై అమె రికా ఎఫ్‌బిఐ దర్యాప్తు చేస్తున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడిం చాయి. దీనిపై అప్పుడు భారత విదేశాంగ స్పందించింది. 'భారత్-అమెరికా భద్రతా సహకారంపై ఇరు దేశాల మధ్య ఇటీవల కొన్ని చర్చలు జరిగాఇ. వీటిలో భాగంగా వ్యవస్థీకృత నేరగాళ్ళు, ఉగ్రవా దులు, వారి మధ్య సంబంధాలు తదితర అంశాల గురించి అమెరికా అధికారులు కొంత సమాచార మిచ్చారు. 'ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేశాం. దర్యాప్తులో గుర్తించిన అంశాల ఆధారంగా భారత్ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుంది' అని తాజాగా భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు.

# పోలీస్ స్టేషన్ నుండి విడియోకాల్


## రూ.3.7 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



**బెంగళూరు, నవంబరు 30:** మన దగ్గర సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయి. వేలు, లక్షలే కాదు కోట్లు కొట్టేసే రేంజ్‌కి సైబర్ మోసగాళ్లు ఎదిగిపో యారు. ఎదుటోడి వీక్ పాయింట్ మీద దెబ్బ కొడుతూ వారికి ఏ మాత్రం అనుమానం రాకుండా కోట్లు గుంజేస్తున్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ఇన్ఫోసిస్ ఉన్నతోద్యోగి దగ్గర్నుంచి అక్ష రాలా మూడు కోట్ల డెబ్బై లక్షలు గుంజేశారు. ట్రాయ్ అధికారులు, సిబిఐ అధికారులు, ముంబై పోలీసుల పేరిట బెదిరించి భారీ మొత్తం కొట్టేశారు. మేం టెలికాం రెగ్యులేటరీ అధికారులం, మీ పేరుతో ఉన్న సిమ్ కార్డ్‌ను దుర్వినియోగం చేశారంటూ బాధితుడికి ఫోన్‌కాల్ వెళ్లింది. చట్టవిరుద్ధమైన ప్రకటనలను ప్రచారం చేశారంటూ ఆయన్ను భయ పెట్టారు. ఆ తర్వాత ముంబై పోలీస్ విభాగానికి చెందిన సీనియర్ ఆఫీసర్ మీతో మాట్లాడతారంటూ ఫోన్‌కాల్‌ను మరొకరికి షిఫ్ట్ చేశారు. మీరు విచారణ కోసం ముంబై, ఢిల్లీ రావాల్సి ఉంటుంది. మిమ్మల్ని అరెస్ట్ చేసే అవకాశమూ ఉందని హడలగొట్టారు. మేము చెబుతుంటే మీకు ఆషామాషీగా ఉందను కుంటాకదా, లైట్ తీసుకుంటే మీరే ఇబ్బంది పడ తారు. మేం చెప్పేది మీరు నమ్మడం లేదనుకుంటా. అయితే ఇదిగో చూడండి అంటూ ఓ పోలీస్‌స్టేషన్ నుంచి ఆయనకు వీడియో కాల్ చేశారు. ఆ వీడియో కాల్‌లో ఇన్ఫోసిస్ ఉద్యోగికి ఖాకీ దుస్తుల్లో ఉన్న పోలీసులు కనిపించారు. వారంతా తమ ఐడి కార్డులు, కంప్లైయింట్ కాపీని చూపించారు. మీరు అరెస్ట్ కావద్దంటే మేం చెప్పినంత నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్ద సంఖ్యలో బ్యాంక్ ఖాతాల వివరాలు పంపించారు. దీంతో బాధితుడు నవం బర్ 21 నుంచి 23 తేదీల మధ్య ఆ ఖాతాలకు డబ్బును పంపించాడు. ఆ తర్వాత గానీ తాను మోసపోయానని ఆ పోలీస్‌స్టేషన్ అంతా సెట్టింగ్ అని, ఐడి కార్డులు, కంప్లెయింట్ కాపీ ఫేక్ అని ఇన్ఫోసిస్ ఉద్యోగికి తెలియలేదు. దీంతో నవంబర్ 25. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఐటి యాక్ట్, ఐపిసి సెక్షన్లు 419, 420 కింద సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.3 కోట్లకు పైగా మొత్తం కావడంతో కేసును సిఐడికి ట్రాన్స్ ఫర్ చేయాలని నిర్ణయించారు. బాధితుడు ఏయే ఖాతాలకయితే నగదు పంపించాడో ఆ ఖాతాలను ఫ్రీజ్ చేసేందుకు బ్యాంకు అధికారుల సాయం కోరు తున్నారు. మీకుకూడా ఇలాంటి కాల్స్ వస్తే స్పందిం చవద్దని అధికారులు ప్రజలను కోరుతున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచి స్తున్నారు. ఇన్ఫోసిస్‌లో పెద్ద స్థాయిలో ఉన్న ఉద్యో గినే బురిడీ కొట్టించారంటే ఈ కేటుగాళ్లు మామూలోళ్లు కాదు మరి.

# చిరంజీవి ఆరోగ్యబీమాను దేశవ్యాప్తంగా అమలుచేస్తాం

## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



**వాయనాడు, నవంబరు 30:** రాజస్థాన్‌లోని తమ పార్టీప్రభుత్వం ప్రవేశపెట్టిన చిరంజీవి ఆరోగ్య పథకానికి మంచి గుర్తింపు లభించిందని, నిరుపేద లకు అత్యంత విలువైన వైద్యసౌకర్యాలు అందా యని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా చిరంజీవి ఆరోగ్యపథకం అమలు చేస్తామని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇదేవిధమైన అనేక పథకాలనుకూడా అధికారంలోనికి వచ్చినవెంటనే అమలుకు తెసానతమన్నారు. సుల్తాన్ బాథేరిలోని ఒకప్రైవేటు ఆసుపత్రిని కొత్తబ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడిన రాహుల్ గాంధీ ఈసందర్భంగా మాట్లాడుతూ చిరంజీవి ఆరోగ్యపథకంవల్ల నిరుపేదలు విలువైన సేవలు పొందుతున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్యవ్యవస్థను ప్రక్షాళన చేయా ల్సిన అవసరం ఉందన్నారు. కారుచౌక ధరలకే ఖరీదైన వైద్యం నిరుపేదలకు అందేటట్లు జాతీయ స్థాయిలో ఒక పథకం అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

రాజస్థాన్‌లో తాము ఇదే తరహా కృషి చేసామని, మంచి ఫలితాలు వచ్చాయన్నారు. 2024లో మేం అధికారంలోకి వస్తే ఇలాంటి అన్ని పథకాలను దేశవ్యాప్తంగా అమలుచేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాజస్థాన్‌లో అమలుచేసిన చిరంజీవి హెల్త్ ఇన్సూరెన్స్ స్కీంను ప్రశంసించింది. దేశం మొత్తానికి ఈ పథకం ఒక మోడల్‌గా పని చేస్తుందని వెల్లడించింది.

మెడికల్ కవరేజిని 50 లక్షలవరకూ పెంచడంతో పాటు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు విలువైన వైద్యం లభించేందుకు తోడ్పడిందని అన్నారు.రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ రాజస్థాన్ ప్రజలు ఈసమగ్ర కవరేజిపట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. వివిద వైద్యవిధానాల్లో ఉచిత చికిత్సలను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వీటిలో కిడ్నీ, కాలేయమార్పిడి వంటివి కూడా ఉన్నాయని, కేన్సర్; గుండసంబంధిత వ్యాధుఏలకు కూడా చికిత్సలు, శస్త్రచికిత్స, డయాలసిస్, డెంటల్ ఇంప్లాంట్స్ వంటి వాటిని కూడా రకల్పిస్తున్నారని అందువల్లనే ఈ చిరంజీవి ఆరోగ్యపథకం ఎంతో మేలుచేస్తోందని అన్నారు.

దేశ ఆరోగ్యరంగంలో చిరంజీవి ఆరోగ్యబీమా దేశవ్యాప్త అమలుకు ఏకైక ఉతనంతమ పథకం అని రాజస్థాన్‌లో తాముమళ్లీ అధికారంలోకి వస్తే ఈ బీమా కవరేజిని 50 లక్షలకు పెంచుతా మని, అదేమొత్తం దేశవ్యాప్తంగా అమలుకు తెస్తా మన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# మోటార్ బైక్లు దొంగిలించిన ముగ్గురు అరెస్ట్




అత్తిలి – నవంబర్ 30( ప్రభాత వార్త ): ఇరగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిళ్లు దొంగిలించిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తాడేపల్లిగూడెం డిఎస్పీ సి . శరత్ రాజ్ కుమార్ తెలిపారు. ఇరగవరం మండలం లో మోటార్ బైక్ల దొంగతనంపై నిఘా ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా ఏలేటిపాడు వద్ద ముగ్గురు నిందితులు పట్టుబడినట్లు చెప్పారు. దువ్వ కు చెందిన ఆశెట్టి నరేష్ , మినవిల్లూరు కు చెందిన ముదరబోయిన దుర్గారావు , కోళ్ళపర్రు కు చెందిన తాడిపర్తి దుర్గారావు ను ఇరగవరం ఎస్ ఐ. డి. ఆదినారాయణః అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులనుండి 9 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసుకు సహకరించిన కానిస్టేబుళ్లను డిఎస్పీ శరత్ రాజ్ కుమార్ , తణుకు రూరల్ సి ఐ. సీహెచ్ ఆంజనేయులు అభినందించారు.

## మంచిలి లో 20 రెట్లు అధికంగా వృద్ధి : మంత్రి కారుమూరి



అత్తిలి – నవంబర్ 30( ప్రభాత వార్త ) : మంచిలి గ్రామంలో వైస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాలలో గత టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్నా 20 రెట్లు అధికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గ్రామంలో జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక 40 కోట్ల 71 లక్షల మేర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే టీడీపీ ప్రభుత్వం 5 సంవత్సరాలలో కేవలం 2 కోట్ల 67 లక్షల మేర అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. దీనిని బట్టి గత



ప్రభుత్వం దాచుకో దోచుకో అనేవిధానాన్ని అనుసరించిందనేది తేటతెల్లం అవుతోందన్నారు. ఒకప్పుడు 2 ఎకరాల చంద్రబాబు ఇప్పుడు తనకు లక్షల కోట్లు ఉన్నాయని చెప్పటం చూస్తుంటే వారి అవినీతి తెలుస్తుందన్నారు. జన సేనతో కలిసి మరోసారి అధికారంలోకి రావాల. చూస్తున్న చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని మంత్రి కోరారు. తాడేపల్లి గూడెం ఆర్డీఓ కె . చిన్నయ్య , ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ , వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , జెడ్పిటిసి అడ్డాల జానకి , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , సర్పంచ్ చింతా రామయ్య , మండల ఉపాధ్యక్షురాలు దారం శిరీష తాసిల్దార్ ఏ .వి. రామాంజనేయులు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా తణుకు నియోజకవర్గంలో ఎస్సైన్డ్ భూమిగల వారు 15 మందికి పట్టాలను మంత్రి కారుమూరి అందచేశారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన 9 గ్రామాలలో పోరంబోకు భూమిని స్మశానం గా వినియోగించుకునేలా పట్టాలు ఇచ్చారు. ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న 16 మందికి 90 రోజులలో పట్టాలు మంత్రి నాగేశ్వరరావు అందచేశారు. తణుకు తాసిల్దార్ పి .ఎన్ .డి. ప్రసాద్ , ఎంపిడిఓ అమీలు జమా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగ సురేష్



తాడేపల్లిగూడెం , నవంబర్ 30: ప్రభాతవార్త : జర్నలిస్టుల సంక్షేమం కోసం , హక్కుల కోసం తమ కార్యవర్గం కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగ సురేష్ తెలిపారు. తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ , ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సిపాయిపేట భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన తమ్మిశెట్టి రంగ సురేష్ మాట్లాడుతూ తమ కార్యవర్గం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని , పాత్రికేయుల , పట్టణ ప్రముఖుల తోడ్పాటుతో పాత్రికేయ కుటుంబాల ఆరోగ్యానికి ప్రత్యేక శిబిరం నిర్వహిస్తామని , మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఐజేయూ జాతీయ కార్యదర్శి డి సోమసుందర్ మాట్లాడుతూ పాత్రికేయుల కుటుంబాల మధ్య చక్కని వాతావరణం నెలకొల్పడం ద్వారా తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందిందని అన్నారు. నూతన కార్యవర్గం మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి క్లబ్ కు మంచి పేరు తేవాలని సూచించారు. ఐక్య పోరాటాల ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఏ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా కన్వీనర్ గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి , హక్కుల కోసం నూతన కార్యవర్గం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర యూనియన్ ఇచ్చే కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల అధికారి ఏ.వి. రామరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యడ్లపల్లి మురళీకృష్ణ, ప్రెస్ క్లబ్ పూర్వాధ్యక్షుడు చిక్కాల రామకృష్ణ, పూర్వ కార్యదర్శి మైలవరపు రవికిరణ్ , ప్రెస్ క్లబ్ కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు , సీనియర్ పాత్రికేయులు షేక్ ఖాదర్ మొహియుద్దీన్, తేతలి గంగాధర్ రెడ్డి ,ఆలమండ వెంకట నరసింహారావు , ఎన్. వెంకటరావు , ఎస్. రవికుమార్ రాజు, ఎస్. వి.లక్ష్మయ్య , బూర్గుల భాను శ్రీనివాస్ , పాలడుగు సతీష్ , వానపల్లి పుండరి తదితరులు మాట్లాడారు. నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇటీవల అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఆరుగురు పాత్రికేయులకు ఆర్థిక సహాయం అందచేసి , వారిని సత్కరించారు. ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత వానపల్లి సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని డిసెంబర్ 1 వ తేదీన నిర్వహించాలని , అలాగే అదే నెలలో రావూరి చెన్నకేశవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించుకోవాలని. డిసెంబర్ 10 వ తేదీన పాత్రికేయ కుటుంబాల కార్తీక వన సమారాధన నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పై కలెక్టర్, ఎస్. పి, ప్రజాప్రతినిధులు చర్చలు

### - లూధరన్ గ్రౌండ్లో హెలిపాడ్ నిర్ణయం
### - గ్రంధివేంకటేశ్వరరావు కాలేజీ దగ్గర సభావేదిక

భీమవరం నవంబర్ 30 ప్రభాతవార్త : భీమవరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పగడ్బందీగానిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. డిసెంబర్ 8వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి భీమవరం బహిరంగ సభలో పాల్గొని విద్యార్థులకు విద్యా దీవెన నిధులను విడుదల చేయనున్నారు. గురువారం ఈ సందర్భంగా హెలిపాడ్, సభా వేదిక ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ సంయుక్తంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. హెలిప్యాడ్ ఏర్పాటుకు తొలుత బుధవారం విష్ణు కాలేజీ మారుతి షోరూం దగ్గరలోని లేఅవుట్ ను పరిశీలించడం జరిగింది. ఈరోజు మరోమారు పరిశీలిన అనంతరం హేలీప్యాడ్ ను మున్సిపల్ కార్యాలయం ఆనుకుని ఉన్న లూధరన్ హై స్కూల్ నందు ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం జరిగింది. అలాగే సభా వేదికను బైపాస్ రోడ్ లోని గ్రంధి వెంకటేశ్వరరావు జూనియర్ కాలేజీ వెనుక లేఔట్ నందు ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో



ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ జిల్లా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై విపులంగా సమీక్షించారు. హెలిపాడ్ నిర్మాణం, పటిష్టమైన బార్కేడింగ్ ఏర్పాటు ఆర్ అండ్ బి అధికారులు చేపట్టాలన్నారు. అలాగే హెలిపాడ్, సభా వేదిక వద్ద అంతర్గత రోడ్ల నిర్మాణాలను చెప్పట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన మార్గంలో ఏ విధమైన మొక్కల తొలగింపుగాని, షాపులు మూసి ఉంచడం గాని చేయరాదని ముఖ్యమంత్రి కోఆర్డినేటర్ తలశిల రఘురాం తెలిపారు.సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ సంయుక్తంగా ముఖ్యమంత్రి పర్యటనకు లూదరన్ హై స్కూల్ హెలిపాడ్ నుండి బైపాస్ రోడ్ లోని గంధి వెంకటేశ్వరరావు జూనియర్ కళాశాల వెనుక భాగంలో ఏర్పాటు చేయనున్న సభా వేదిక చేరుకునే మార్గంలో ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు తో చేసిన ట్రైల్ రన్ ను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

పీతాని ఇమ్మానుయేలు S/O వెంకటరత్నం, రామన్నపేట,అత్తిలి గ్రామం,అత్తిలి మండలం నేను ఇంటి వద్ద నుండి పాస్‌పోర్ట్ (P0256784) స్కానింగ్ పంపుటకు అత్తిలి మీ సేవకి వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికితే ఈ నెంబర్‌కి తెలుపగలరు

**7569578857**

# అవినీతికి తావులేని సంక్షేమాన్ని జగన్ అందించారు

## - రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం ప్రభాతవార్త :కులమత పార్టీలు తారతమ్యం లేకుండా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు పట్టణంలోని వలవల వారి వీధి సచివాలయం వద్ద పురపాలక సంఘం పరిధిలో 9,13,14, వార్డులకు సంబంధించి గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీలు ద్వారా ఎంపిక చేసిన వారికి మాత్రమే ఇచ్చేవార న్నారు. నేడు ఆ పరిస్థితి లేదని తెల్ల రేషన్ కార్డు కలిగి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కోవిడ్ సమయంలో దేశంలో ఉన్న రాష్ట్రాలన్నీ ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఆపకుండా అమలు చేయటం జరిగిందన్నారు. అర్హతనే కొలమానంగా తీసుకుని అవినీతి లేని పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పుట్టిన బిడ్డ నుండి పండు ముసలి వరకు విద్య, ఆరోగ్యపరంగా అన్ని బాధ్యతలు ప్రభుత్వమే పూర్తిగా తీసుకుందన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మల కు చెందిన బ్యాంకు రుణాలు వడ్డీ భారం ప్రభుత్వమే భరించి చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం అమలుపరిస్తున్న సంక్షేమ పథకాలు వలన మహిళలు చేతులలో ఒకరి నుండి ఒకరికి డబ్బులు మారడం వలన రాష్ట్రం వృద్ధిరేటు 17వ స్థానం నుండి ఒకటో స్థానముకు చేరిందన్నారు. నేడు ఎలక్షన్లు జరుగుతున్న పక్క రాష్ట్రాల్లో జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పరిపాలన విధానమును ఆదర్శంగా తీసుకొని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో ఒక్క ప్రభుత్వ జూనియర్ కాలేజీ కూడా నియోజకవర్గంలో ఉండేవి కాదు అన్నారు. నేడు ఐదు ప్రభుత్వ జూనియర్ కాలేజీలను, ఆక్వా యూనివర్సిటీ తీసుకురావడం జరిగిందన్నారు. , నియోజక వర్గంను ఎడ్యుకేషన్ అబ్బుగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన అన్నారు. పట్నంలోని బస్టాండ్, ప్రభుత్వ హాస్పటల్, రైల్వే స్టేషన్, గతంలో కన్నా మెరుగుపరచుకోవడం జరిగిందని ఆయన అన్నారు. పైపులైన్లు డ్రైనేజీ నిర్మాణము చేపట్టి చాలా కాలము అయినందున పాడవటం జరిగిందన్నారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు పూర్తిగా కొత్త పైపులైన్లు నిర్మించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణమును పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నడు జరగని విధంగా 150 ఎకరములు స్థలము కొని అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ఇల్లు లేని పేదవారికి స్థల ఇచ్చి ఇల్లు నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి పనులు చేస్తున్నప్పటికీ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి కి ఏ రాజకీయ పార్టీతో పొత్తు లేదని ప్రజలతో ఆయన పొత్తు అన్నారు. రాబోయే కాలంలో జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడి ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. ముందుగా గత నాలుగున్నర సంవత్సరాల నుండి 9,13,14,వార్డుల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి డిస్ప్లే బోర్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, భూసారపు జయప్రకాష్,వై కె ఎస్, బర్రె జయరాజు, ఆబోతు హార్పణ కుమార్, కస్తూరి ఇందిరా దేవి, గోరు సత్తిబాబు, అడిదల శరత్ , సీరం దుర్గారావు,కావలి నాని, తోట తాతాజీ, అద్దంకి యేసు, షేక్ భాషా ఖాన్, సిరిగినీడి వెంకన్న ,ఎండి భాష, కొప్పినీడి శివాజీ, మార్కండేయులు,చిన్నమిల్లి చందు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇసుక అక్రమరవాణా..! పట్టించుకోని అధికారులు.



కుక్కునూరు–ప్రభాతవార్త : మండలంలో ఇసుక అక్రమరవాణా జోరుగా సాగుతోంది. అక్రమ రవాణాను అరికటల్సిన అధికారులు పట్టించుకపోవటంతో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతుంది. మండలంలోని ఇబ్రహీం పేట, బూరుగు వాయి, వేలేరు గ్రామాల సమీపంలోని గోదావరి నది, పాములేరువాగు నుంచీ రాత్రి పూట జెసిబి యంత్రాలతో ట్రాక్టర్ లతో నింపి వేలేరు, వెంకటాపురం, రాయిగూడెం, అల్లిగుడెం బొనగిరి, ఇబ్రహీంపేట, గణపవరం గ్రామాల్లోని జామయిల్ నర్సరీలకు ఇసుక రవాణా కొనసాగుతుందని మండల ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రజలు బాత్రూంలు, రేకుల షెడ్లు నిర్మాణానికి ఇసుక తరలింపు లో నిబంధనలు అడ్డు వస్తున్నాయి. కానీ తెలంగాణ ప్రాంతం నుండి జమాల్ నర్సరీలు వ్యాపారము చేసుకుంటున్న తెలంగాణ బడాబాబులకు, వారు నిర్మిస్తున్న జామాయిల్ షెడ్ల నిర్మాణానికి కావలసినంత ఇసుక తరలించడంలో పోలీస్, రెవిన్యూ అధికారులు సహకరిస్తున్నారని మండలప్రజలువాపోతున్నారు. గతరాత్రి వేలేరు సమీపంలోని పాములేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాలతో కుక్కునూరు పోలీసులు పట్టుకొని వదిలేశారు మండలంలోని గోదావరీ నది పాములేరు వాగు సమీపంలో ప్రతి రోజు రాత్రిపూట ఒక్కో ట్రాక్టర్లుకు4వేల నుంచి 5వేల రూపాయలు వసూలు చేస్తున్నారు జిల్లా ఉన్నత అదికారులు ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టలని మండలప్రజలు కోరుచున్నాను

## అపరాల సాగు పై రైతులకు సలహాలు సూచనలు



ముదినేపల్లి నవంబర్ 30( ప్రభాతవార్త). మండలంలోని సంఘర్షణ పురం నందు జరిగిన వరి పంట కోత ప్రయోగాలను మండవల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి జి వెంకట మణి మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీ బలగాని వేణుమాధవ్ పర్యవేక్షించినారు. 5%శ%5 మీటర్ల విస్తీర్ణంలో 20.650 కేజీల దిగుబడి గమనించడం జరిగింది. ఇది సుమారుగా ఎకరానికి 44 బస్తాల తో సమానం. అనంతరం జరిగిన రైతుల సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ రబీ మాగాణిలో వేసుకునుటకు అనువైన ఎల్బీజీ 752, ఎల్బీజీ 645, టీబీజీ 104, పియు 31, వీబిఎన్-8 రకాలు ఈ ప్రాంతానికి అనువైనవిగా తెలియజేసినారు. ఎకరానికి 16 నుంచి 18 కిలోల వరకు విత్తనాన్ని వేసుకోవాల్సిందిగా సూచించారు. వరి కోయటానికి రెండు మూడు రోజుల ముందుగా విత్తనాన్ని వెదజల్లవలసినదిగా రైతాంగానికి తెలియజేసినారు. పైరు ఎదుగున్నప్పుడు పల్లాకు తెగులు, తలమాడు మొదలకు వైరస్ సంక్రమిత తెగుళ్ల నివారణకు విధిగా విత్తన శుద్ధి చేసుకోవాల్సిందిగా సూచించినారు. కిలో విత్తనానికి 30 గ్రాముల కార్బోసల్ఫోన్ లేదా ఐదు మిల్లీలీటర్ల ఇమిడాక్లోప్రేడ్ లేదా ఐదు గ్రాముల తిమితీక్ష కలిపి విత్తన శుద్ధి చేసి, తొలి దశలో 15 నుంచి 20 రోజుల వరకు పంటను రసం పీల్చు పురుగుల బారి నుండి కాపాడవచ్చు అని తెలియపరిచినారు.అదే విధంగా తెగులను తట్టుకొనుటకు డైతేన్ ఎం 45 అనే మందును కేజీ విత్తనానికి రెండున్నర గ్రాములు చొప్పున పట్టించి విత్తుకోవాల్సిందిగా సూచించినారు. క్షేత్ర సందర్శన మరియు సమావేశంలో మండల వ్యవసాయ అధికారి గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## దత్తత స్వీకరణ నిబంధన ప్రకారం చట్టబద్ధంగా స్వీకరించాలి : ఇన్చార్జి కలెక్టర్ లావణ్య

### -అనాధికార దత్తత స్వీకరణ నిషేదం

ప్రభాతవార్త–ఏలూరు : అనాధ బాలలను పిల్లలు లేని తల్లిదండ్రులకు దత్తతఇచ్చే ప్రక్రియలో నియమనిబంధనలకు అనుగుణంగా చట్టబద్ధంగా దత్తత స్వీకరణ జరుగుతుందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ బి.లావణ్య వేణి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్ర దత్తత వనరుల సంస్థ మరియు జిల్లా మహిళా అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ నిర్వహించిన దత్తత ప్రక్రియపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెఎల్.పద్మావతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లావణ్య వేణి ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో అనాధ బాలలను శిశు గృహాల ద్వారా సంరక్షించబడి పిల్లలులేని తల్లిదండ్రులకు దత్తత నియమ నిబంధనలకు అనుగుణంగా వారికి దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దత్తత చేసుకున్న పిల్లల భవిష్యత్, సంరక్షణ తల్లిదండ్రులపై ఉందని వారికి విద్యావకాశాలు కల్పించి వారిని తీర్చిదిద్దవలసిన బాధ్యత దత్తత తీసుకున్న తల్లిదండ్రులపై ఉందన్నారు. దత్తత తీసుకొనే తల్లిదండ్రులు ఆన్ లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని ఆ ధరఖాస్తును పోలీసు శాఖ వారి ద్వారా పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ సమక్షంలో పిల్లలను దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా దత్తత ప్రక్రియపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా దత్తత వనరుల సంస్థ మరియు మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, రిసోర్స్ పర్సన్స్ గ్రామాలు, జిల్లా, రాష్ట్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనాధికార దత్తత తీసుకున్న వారి సమాచారాన్ని వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి పోలీస్ 100 లేదా సంబంధిత అధికారులకు తెలియపరిచిన వెంటనే ఆ బాలలను రక్షించి బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టి వారి ఆదేశాల మేరకు శిశుగృహ మరియు బాలల రక్షిత గృహాలలో సంరక్షణ కల్పించి తరువాత ప్రత్యేక దత్తత సంస్థ ద్వారా కారా న్యూఢిల్లీ వారి దత్తత నిబంధనల ప్రకారం దత్తత ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. కారా సంస్థ న్యూఢిల్లీ చీఫ్ కన్సాల్టెంట్ అనూష శర్మ మాట్లాడుతూ పిల్లలను దత్తత పొందుటకు కావల్సిన అర్హతలను, పిల్లల కొరకు దత్తత చేసుకొనే విధానం మరియు పాటించాల్సిన నియమ నిబంధనలు, చైల్డ్ మ్యాచింగ్ ప్రక్రియ, అనాధికార దత్తత స్వీకరణ నిషేదం, కేసులు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కర్నూలు జిల్లాకు చెందిన దత్తత తీసుకున్న ఒక తల్లి దేవకుమారి మాట్లాడుతూ తన కుమారుడు 19 సంవత్సరాల వయస్సులో యాక్సిడెంట్ లో మృతి చెందాడని దాంతో తాను తన భర్త చాలా కృంగిపోయామన్నారు. ఒక సమయంలో అయితే చాలా డిప్రెషన్ కు లోనయ్యామన్నారు. ఆ సమయంలో తమ స్నేహితులు, బంధువులు ఎవరినైనా దత్తత తీసుకోమని చెప్పియున్నారని ఆ మేరకు వెంటనే ఒక పాపను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఆ పాపే తమకు కుమారుడు, కుమార్తెగా ఉంటూ కొడుకులేని లోటు తీరుస్తుందన్నారు. అశ్విని మాట్లాడుతూ తన తల్లిదండ్రులు లేనప్పుడు ఎంతో బాధకు గురైనానని అయితే ఇప్పుడు తనకు ఆ బాధలేదని ఎందుకంటే తనకు ఏది అవసరమైన అది అడగకుండా నన్ను దత్తత తీసుకున్న తల్లిదండ్రులు తీరుస్తున్నారు. ఇందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆశ్విని చెప్పారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ బి.వసంతబాల, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ కె.ఉమారాణి, ఏడి శ్రీలక్ష్మి,



ఎపిఎస్ సిపిసిఆర్ సభ్యులు జె.రాజేంద్రప్రసాద్, జిల్లా అడిషనల్ ఎస్పీ జె.భాస్కర్ తదితరులు పిల్లల దత్తత ప్రక్రియ, దత్తత పిల్లలకోసం అప్ లోడ్ చేయవలసిన పత్రాలు, దత్తత తీసుకున్న తల్లిదండ్రులు దత్తత కొరకు చెల్లించవలసిన రుసుము, దత్తత అంటే ఏమిటి పిల్లలను దత్తత పొందుటకు కావాల్సిన అర్హతలు, దత్తత తీసుకుంటున్న తల్లిదండ్రుల వయస్సు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ స్కీమ్ అధికారి గిరిజ, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ఆర్.రాణి, డిసిపిఓ సిహెచ్ సూర్యచక్రవేణి, ప్రోగ్రాం మేనేజరు స్వాతి, స్టేట్ ఆఫీసరు సిబ్బంది సురేఖ, విజయలక్ష్మి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల డిసిపివోలు, పోటెక్షన్ అధికారులు, శిశుగృహ మేనేజర్లు, సోషల్ వర్కర్లు, దత్తత తీసుకున్న తల్లిదండ్రులు, దత్తతకు ధరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులు, ఏలూరు జోన్ పిడిలు, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్ వాడీ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం

గణపవరం ప్రభాతవార్త నవంబర్ 30: గణపవరం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో జి ఏ కే ఎన్ వి జ్యోతిర్మయి అధ్యక్షతన గ్రామపంచాయతీల రాబడి మరియు గ్రామ పంచాయతీల పరిపాలన సంబంధించిన అంశములపై ఒకరోజు శిక్షణా తరగతి గౌరవ సర్పంచులకు మరియు కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం అయినది ఈ దిగువ ఉదాహరించిన అంశములపై శిక్షణ ఇవ్వడం అయినది గ్రామపంచాయతీ నిర్వచనం స్వరూప స్వభావం.గ్రామపంచాయతీ సమావేశములు మరియు గ్రామసభలు. గ్రామపంచాయతీ ఆదాయ మార్గమములు.పంచాయతీ పనులు మరియు చెల్లింపులు. గ్రామపంచాయతీల రికార్డులు సమాచారం.. గ్రామపంచాయతీలు సందర్శనలు మరియు తనిఖీలు పై అంశములపై అందరికీ



పంచాయతీ విస్తరణ అధికారి పి వి సత్యనారాయణ వారికి శిక్షణ ఇవ్వడమైనది శిక్షణకు మండలంలోని అందరు సర్పంచులు మరియు కార్యదర్శులు కార్యదర్శులు హాజరైనారు.

## ఘనంగా ముగిసిన 4వ హిందు ధర్మ పరి రక్షణ సమితి పాదయాత్ర


పెనుమంట్ర, నవంబర్–30, ప్రభాతవార్త: పెనుమంట్ర కనక దుర్గమ్మ గుడి దగ్గర 4వ పాదయాత్ర తేతలి సుధీర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ యాత్ర హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెనుమంట్ర నుండి నత్తరామేశ్వరం, జుత్తిగ, మల్లిపూడి, మీదగా సోమరాజు ఇలింద్రపర్రు వరకు పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్ర లో 5 శివాలయాలు, సందర్శించడం జరిగింది. ఈ పాదయాత్రకు రామేశ్వరం గ్రామంలో అయ్యప్ప రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి భక్తులకు కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. జుత్తిగ గ్రామంలో తమనంపూడి వీర్రెడ్డి, కొవ్వూరి చిన్నారెడ్డి, మురళి రెడ్డి, విజయ రెడ్డి, స్వాగతం పలికి భక్తులకు ప్రసాదం అందించడం జరిగింది. మల్లిపూడి గ్రామంలో గుడిమెట్ల గంగాధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికి అల్పాహారం అందించడం జరిగింది. ఎస్ ఇలింద్రపర్రు గ్రామంలో ఎంపీపీ కర్రి వాసు రెడ్డి దంపతులు భక్తులకు స్వాగతం పలికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పాదయాత్రలో మూడు వందలు మంది భక్తులు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర కు సంబంధించి ఏర్పాట్లన్నీ తేతలి సుధీర్ రెడ్డి



చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామిరెడ్డి, గణపతి రెడ్డి, నర్సిరెడ్డి, జంపన శ్రీనివాసరాజు, తేతలి గోపిరెడ్డి, తాత రాజు, గోపిరెడ్డి, ద్వారంపూడి రామకృష్ణారెడ్డి, కోణాల గణేష్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. ఈ యాత్రలో పాల్గొని, యాత్రను దిగ్విజయం చేసినందుకు ప్రతి ఒక్క భక్తునికి, సుధీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉమామలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 30: మండలంలోని రాయకుదురులో వేంచేసి ఉన్న శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి దేవస్థానము నందు ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామి వారికి గురువారం లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానం పాలకమండలి చైర్మన్ కాయల నానిబాబు దంపతులు ఆలయంలో ముందుగా గణపతికి గరిక పూజ, అఖండ దీపారాధన , మూలేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, వివిధ రకముల పళ్ళ రసములు, సప్త నది జలాలతో విశేషంగా అభిషేకములు నిర్వహించారు. అనంతరం పార్వతీదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన, మూలేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన, జ్యోతిర్లింగార్చన జరిగినది. ఆలయ అర్చకులు శంకరమంచి రఘురామ శర్మ, నుదురుపాటి భానుమూర్తి, నుదుటిపాటి రామశర్మ, గణపతి శర్మ, సతీష్ కుమార్



శర్మ , వీరభొట్ల రాముడు, నియోగి శేఖర్, శంకరమంచి కృష్ణ మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన వేద పండితులు సారధ్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగినవి. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : ఎంపీడీఓ సుహాసిని.

పోడూరు, నవంబర్ 30, ప్రభాత వార్త : బాల్యవివాహాలు చట్టారీత్యా నేరమని ఎంపీడీవో డి సుహాసిని అన్నారు. మండలంలోని పోడూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 'బేటి బచావో.. బేటి పడావో..' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఆడపిల్లలను ఎదగనిద్దాం, ఆడపిల్లలను చదివిద్దాం, నినాదంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ నాగరత్నం మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల తల్లి పుట్టబోయే బిడ్డలు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆడపిల్లలు బాల్య వివాహాల వల్ల చదువుకు దూరం అవుతారన్నారు. స్థానిక తహసీల్దార్ ఆర్ వీ కృష్ణారావు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా మహిళా పోలీసులు, అంగన్వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కె రాంబాబు, రైటర్ రమేష్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కే మోహన్రాణి, పద్మావతి, తులసి ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధ్యానం ద్వారా జ్ఞాపకశక్తి

వీరవాసరం, ప్రభాతవార్త , నవంబర్ 30: మండలంలోని రాయకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యార్థులకు ధ్యానశిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కో–ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరికి శక్తిని ఎలా పొందుతున్నాము, ఎలా ఖర్చు చేస్తున్నామో తెలియజేసి, విద్యార్థులు చదువులో విజయం సాధించాలంటే ప్రతి ఒక్కరూ సంసిద్ధత, చదవడం, గుర్తుంచుకోవడం, పునశ్చరణ చేయడం, పేపరుపై చూడకుండా వ్రాయగలగడం చేయాలని ఫైవ్ ఫింగర్స్ కాన్సెప్ట్ తెలియజేసారు. విద్యార్థులు ఒకరిపై ఒకరు పోటీ పడకుండా మీ మీద మీరు పోటీగా చదవాలని తెలియజేసి విద్యార్థులందరితో సామూహిక ధ్యానం చేయించారు. ప్రతిరోజూ రెండుసార్లుగా ధ్యానం ఇంటి వద్ద అభ్యాసం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కాయల వీరాస్వామి, ఆర్.తులసీప్రదీప్, యు.సుబ్బరాజు, గజేంద్రగట్కర్, జి.వి.సుబ్బారావు, లక్ష్మీదుర్గ, కుమారి, యోగా అధ్యాపకుడు పి.హనోకు తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి బస్సు యాత్ర ఒక తుస్సు యాత్ర

కైకలూరు నవంబర్ 30 (ప్రభాతవార్త)ఇటీవల కైకలూరు లో జరిగిన వైఎస్సార్సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర ఒక తుస్సు యాత్ర అని కైకలూరు నియోజకవర్గ జనసేన,టిడిపి సమన్వయ కర్త సి ఎ బివి రావు విమర్శించారు.గురువారం కైకలూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీవి రావు మాట్లాడుతూ వైసీపీ పార్టీ సామాజిక సాధికార యాత్ర పేరుతో చేస్తున్న బస్సు యాత్ర ఒక బూటకం అన్నారు. కైకలూరు లో సంత మార్కెట్ వద్ద ఈ సభ నిర్వహించి ఆరోజు వ్యాపార కార్య కలాపాలను బలవంతంగా మూసి వేయించి వారి జీవనోపాధిని దెబ్బతీశారన్నారు.సామాజిక సాధికార బస్సు యాత్రకి కైకలూరులో డ్వాక్రా మహిళలు రాకపోతే వారికి వచ్చే పథకాలను రద్దు చేస్తామని బ్లాక్మెయిల్ చేసి మరీ వారిని మీటింగ్ కి బలవంతంగా తీసుకురావడం దారుణమన్నారు.రాష్ట్రంలో ఉన్నటువంటి కొందరు బిసి మంత్రులను తీసుకొచ్చి సామాజిక సాధికారత అనే బూటకపు కబుర్లు చెబుతున్నారని,నిజంగా కైకలూరులో సామాజిక సాధికారతపై అధికార వైసీపీకి నిబద్ధత ఉంటే కైకలూరు నియోజకవర్గం లో నాలుగు మండలాల పరిషత్ అధ్యక్షులుగా ఒక్క బీసీ నాయకుడైన ఉన్నాడా, కైకలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బీసీకి ఇచ్చారా అని ప్రశ్నించారు. వారాహి యాత్రలో భాగంగా పవన్ కళ్యాణ్ కైకలూరు నియోజకవర్గం విచ్చేసినప్పుడు జనసేన నాయకులు జనసేనలోని అనేకమంది బీసీ నాయకులు ఎస్సీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు సైతం తీసివేసి ఆ ఫ్రేమ్ లని కూడా వైసిపి వారు వాడుకోవడం దారుణమైన దిగజారుడు చర్య పేర్కొన్నారు. జనసేన పార్టీకి సామాజిక సాధికారతపై నిబద్ధత కలిగి ఉంది కాబట్టి 2019 లో ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన పార్టీ తరపున బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన తకుకు బీఫామ్ ఇవ్వడం జరిగిందని,అదేవిధంగా తెలుగుదేశం పార్టీ బీసీ వడ్డీ సామాజిక వర్గానికి చెందిన జయ మంగళ వెంకటరమణకి ఎమ్మెల్యే బీఫామ్ ఇవ్వడం జరిగిందని,నిజంగా వైసిపి పార్టీకి సామాజిక సాధికారతపై నిబద్ధత ఉంటే 2024 లో జరిగే ఎన్నికలకు వైసిపి పార్టీ తరపున కైకలూరులో బీసీ నాయకుడిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టాలని ఛాలెంజ్ విసిరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కోట విప్లవ వరప్రసాద్, ముదినేపల్లి మండలం గౌరవ అధ్యక్షులు పోకల కృష్ణ, జనసేన పార్టీ నాయకులు వడ్లాని ఆంజనేయులు, రాష్ట్ర బీసీ సాధికారత కమిటీ తెలుగుదేశం కార్యదర్శి తలారి రాజేష్, కైకలూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు పి.త్రి నాధరాజు, కైకలూరు నియోజకవర్గం సభ్యులు మరియు విజయకృష్ణ ఎంటర్ప్రైజెస్ అధినేత ఎన్. విజయకుమార్, జనసేన మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# భూ పంపిణీ ద్వారా పేదలకు భూమి పంచాలి

చాట్రాయి, నవంబర్30,ప్రభాతవార్త సువిశాల వ్యవసాయ క్షేత్రం కలిగిన ఏలూరు జిల్లాలో వ్యవసాయ రంగానికి సహకారం అందిస్తాం అన్న ముఖ్యమంత్రి హామీ నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా సంఘం మండల నాయకులు హోలిమేరి, కె ఆనంద్ మాట్లాడుతూ మండలం లో అసైన్మెంట్ భూములు నిరుపేదలకు వారి భూములపై శాశ్వత హక్కు కల్పించడం వారి ఆత్మగౌరవాన్ని పెంచడానికి భూ పంపిణీ చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మండల కేంద్రం లో మీటింగ్ పెట్టి కొంతమంది హక్కు పత్రలు ఇవ్వడం మంచిదే అన్నారు కానీ ఈ భూములు పేదల భూములు పేదలకు పంచడం తో పాటు భూస్వాముల చేతులలో ఉన్న భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పంచాలన్నారు. మండలాల్లో వేలాది ఎకరాల అసైన్మెంట్, సీలింగ్ భూములు భూస్వాముల కబంద హస్తాల్లో ఉన్నాయన్నారు. ఈ భూములు మండల రెవెన్యూ శాఖ అధికారుల కనుసన్నలో నే భూస్వాములు సాగు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నో దశాబ్దాలుగా పరిష్కారం కానీ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తున్నది ఎమ్మెల్యే చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఈ మండలం లో వేలాది ఎకరాల భూములను భూస్వాములు కట్టబెట్టే విధంగా ప్రభుత్వం నిర్ణయం ఉందని తెలిపారు. దీనివలన దళితులకు నిరుపేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. మండల రెవెన్యూ శాఖ అధికారులు ప్రభుత్వ పరిధిలో ఉన్న వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని పట్టించు కోవడం లేదన్నారు.కాబట్టి ఈ మండలం లో ఉన్న ప్రభుత్వ భూములు భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అసలైన అసైన్డ్ దారులను గుర్తించి వారికి భూమి పంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి ఉద్యమానికి ప్రజలందరిని ఐక్యం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## నేడు డి.కుముదవల్లిలో ఎమ్మెల్యే పర్యటన

నిడమర్రు, నవంబరు 30, ప్రభాతవార్త : గణపవరం మండలం డి.కుముదవల్లీ గ్రామంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## ఇచ్చిన హామీలు 99 శాతం పూర్తి చేసిన జగనన్న ప్రభుత్వం. ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం ప్రభాతవార్త నవంబర్ 30: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగున్నర సంవత్సరాలు కాలంలో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ అభివృద్ధి పథకాలు 99 శాతం హామీలు అమలు చేయడం జరిగిందని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. గురువారం గణపవరం మండలం వెంకట్రాజపురం,ముప్పర్తిపాడు గ్రామలాలో "ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే" అనే కార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముప్పర్తిపాడు గ్రామ సచివాలయం పరిధిలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను స్థానిక నాయకులు, ప్రజాప్రతినితో కలిసి జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు కర్రీ రాధాలక్ష్మి, మల్లంపల్లి సురేష్, ఎంపీపీ దండు వెంకటరామరాజు (అర్థవరం రాము), జడ్పిటిసి సభ్యులు దేవరపు సోమలక్ష్మి, మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ దండు రాము,వైయస్సార్ టిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కాకర శ్యాంసుందర్ (సన్), కర్రీ శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దాతల సహకారంతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ బహుకరణ



గణపవరం ప్రభాతవార్త నవంబర్ 30: గణపవరం శ్రీ చింతలపాటి బాపిరాజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)కు గణపవరం మండలం వెలగపల్లి గ్రామానికి చెందిన జూపల్లి వీరభద్రరావు ఇందిరాదేవి దంపతులు, జూపల్లి అనిల్ కుమార్ రాధా శ్రావణి దంపతులు, కలసి 2 లక్షల రూపాయలతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు త్రాగునీటి కొరత లేకుండా ఆర్ ఓ వాటర్ ప్లాంట్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించిన దాతలను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు. జూపల్లి వీరభద్రరావు దంపతులను పాఠశాల సిబ్బంది హైస్కూల్లో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలగపల్లి గ్రామ పెద్దలు, వెల్లంకి నరేష్ కుమార్, పాఠశాల పి ఎం సి చైర్మన్ వి కృష్ణంరాజు,ప్రధానోపాధ్యాయులు ఎం వి ఎస్ ఎన్ మూర్తి, ప్రకాష్ మాస్టారు, దేవదాస్ మాస్టారు,ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గురజాడ రచనలు చెరగని ముద్రలు .. జొన్నలగడ్డ



భీమవరం నవంబర్ 30 ప్రభాతవార్త : గురజాడ రచనలు చెరగని ముద్రలని, వాటిలో కన్యాశుల్కం నాటకం రచన యుగాంతం వరకు నిలిచిపోతాయని గురజాడ సాహితీ సంస్థ సభ్యులు, పూర్వ విద్యార్థి ( నెల్లూరు) జొన్నలగడ్డ మస్తాన్ రావు అన్నారు. లుథరన్ హైస్కూల్లో జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మస్తాన్ రావు మాట్లాడుతూ దేశమును ప్రేమించుమన్నా అనే గేయ రచన భారతీయుల దేశభక్తిగా నిలుస్తుందన్నారు. తెలుగు పండితులు కలిగొట్ల గోపాలశర్మ మాట్లాడుతూ పుత్తడి బొమ్మ, ముత్యాల తారలు, పూర్ణమ్మ లాంటి రచనలు రసజ్ఞులను అలరించాయని, పండిత పామరులకు అర్థమయ్యే రీతిలో గురజాడ రచనలు సాగాయని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గురజాడ రచనలపై విద్యార్థులకు పోటీలను నిర్వహించామని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మణిరాజ్, క్రిస్టియని, చవ్వా హరి, కొంద్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ సమావేశంలో 35 అంశాలు ఆమోదం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలోని పలు సమస్యలపై గురువారం జరిగిన సాదారణ సమావేశంలో సభ్యులు చర్చించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ కౌన్సిలర్లు ప్రస్తావించిన పలు అంశాలకు వివరణ ఇచ్చారు. సమావేశంలో వివిధ వార్డులకు చెందిన డ్రెయిన్లు, సీసీ రోడ్లు తదితర నిర్మాణాలకు చెందిన 35 అంశాలను ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవీరత్నం, కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య, పిపిఎన్.చంద్రరావు, అయినాల వెంకటరమణమూర్తి, ఎల్‌వీఆర్,



నంబూరి రామచంద్రరాజు, కరుటూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యాన అర్బన్ మార్కెట్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయంగా ఉత్పత్తులు తయారు చేసి, విక్రయించాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే అర్బన్ మార్కెట్ నిర్వహించారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు సుమారు 35 యూనిట్లు వరకు తీసుకొని రావడం జరిగింది. ఉత్పత్తులను అమ్ముకోవడం జరిగింది. తొలుత మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి ప్రారంభించారు. మెప్మా టీఎంసీ నాగలక్ష్మి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ప్రతీ నెల నెలకు ఒకసారి జంగారెడ్డిగూడెం పట్టణంలో అర్బన్ మార్కెట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, వైస్‌చైర్మన్లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవీరత్నం, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, కౌన్సిలర్లు



పిపిఎన్.చంద్రరావు, ఎల్‌వీఆర్, కంచర్ల గీతాకుమారి, తాతకుంట్ల వెంకట నాగలక్ష్మి, టీఎల్‌ఎఫ్ మెంబర్లు, సీవోలు, ఆర్పీలు, స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాల అంతరాయం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని మెట్ట మీద 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో బైపాస్ రోడ్డు, సుబ్బారెడ్డి కాలనీ, రాజుల కాలనీ, జేపీ సెంటర్, అశ్వారావుపేట రోడ్డు, సాలిపేట, శేషాద్రినగర్, శ్రీనివాసపురం పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నేడు తాడువాయిలో వై ఏపీ నీడ్స్ జగన్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి సచివాలయం–1 పరిధిలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైసీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## నేడు ద్వారకాతిరుమల మండలంలో జగనన్నకు చెబుదాం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ద్వారకాతిరుమల శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్టు సమాచార శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమసమస్యలను ఈ కార్యక్రమంలో తెలియజేయవచ్చన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# సీఎస్‌టీఎస్‌లో సదస్సు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వృక్ష, జంతు, ఉద్యాన శాస్త్రాల్లో కొత్త పోకడలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు, రిసోర్స్‌పర్సన్ డాక్టర్ డి.శ్రీధర్, రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సుజాత తదితరులు ఆయా అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి.ఝాన్సీరాణి, ఆర్ విజయదీపిక, సీహెచ్.వెంకటలోఇ్మ, వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు, పీఎస్.రావు, యు.వెంకటాచార్యులు, బదిరీనారాయణ, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుంది

పెనుమంట్ర–ప్రభాతవార్త :అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని మార్కెట్ యార్డ్ చైర్మన్ చిల్లే లావణ్య పేర్కొన్నారు. గురువారం ఆచంట మండలంలోని వల్లూరు గ్రామం పంచాయతీ–01సచివాలయ పరిధిలో ఆంధ్ర రాష్ట్రానికి సీఎం జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. మధ్య వర్తుల ప్రమేయం లేకుండా అర్హులకు నేరుగా లాభాన్ని చేకూర్చే సచివాలయ వ్యవస్థను వాలంటరీ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా అవలంబిస్తున్నాయన్నారు. నవరత్నాలు వల్ల ప్రతి ఇంటికి మేలు చేకూరిందని, తిరిగి జగన్మోహన్ రెడ్డిని 2024 లో ముఖ్యమంత్రిని చేయాలని



ప్రజలను కోరారు. వల్లూరు సచివాలయ పరిధిలో లబ్ధి చేకూరిన నిధులు జాబితాను ఏర్పాటు చేసి పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జననేతకు ఆళ్ల నానికి అడుగడుగునా అపూర్వ స్వాగతం పలికిన జనం

ప్రభాతవార్త–ఏలూరు : ప్రజా సంక్షేమ పథకాల అమలులో వైసిపి ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని స్పష్టం చేశారు. 130వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అశేష అభిమానుల హర్షద్వానాల మధ్య స్థానిక 15,13వ డివిజన్ ల పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. తమ డివిజన్ కు విచ్చేసిన జననేత ఆళ్ల నానిపై ప్రజలు పూల వర్షం కురిపిస్తూ గడపగడపనా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. స్థానికులు ప్రస్తావించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తొలుత దివంగత మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ లు తంగెళ్ల రాము, నిడికొండ అన్నపూర్ణ, రంగ ముత్యాలు, నిడికొండ నరేంద్ర, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు గుడిదేసి శ్రీనివాసరావు, వైసిపి నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, జిల్లా



కోశాధికారి మంచెం మైబాబు, నగర్ కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖరరావు, పలువురు కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అష్టోత్తర కలశాభిషేకం



కైకలూరు నవంబర్ 30 (ప్రభాతవార్త) : కైకలూరు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి క్షేత్రం నందు గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం భక్తులచే అష్టోత్తర కలశాభిషేకం నిర్వహించారు. శ్రీమన్నారాయణ గోష్టి సిహెచ్ హేమలత బృందం చే మరియు ఆలయ చైర్మన్ బూరు బోయిన మోహన్ రావు, శ్రీ శ్యామలాంబ అమ్మవారి క్షేత్రం చైర్మన్ గుర్రం రాంబాబు మరియు ధర్మకర్తల మండల సభ్యులు,ఉప్పులూరు రాజశేఖర్ దంపతులు మరియు ఉప్పులూరి ముత్తం రాజు శర్మ 108 కలశములను భవనమ్మ చెరువు వద్ద నుండి నీరు తోడుకొని వచ్చి శ్రీ స్వామివారి దేవస్థానంలో యాగ్నిక బ్రహ్మ శ్రీ లంక ఫణి శర్మ చే అభిషేక కార్యక్రమం నిర్వహించినట్లు కార్యనిర్వహణ అధికారి వి ఎన్ కె శేఖర్ తెలిపారు.

# నిరవధిక సమ్మెను విజయవంతం చేయండి

వేలేరుపాడు, నవంబర్30ప్రభాత వార్త : డిసెంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని అంగన్వాడి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కౌలూరి సైదా కోరారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్నటువంటి కోయిదా, కట్కూరు,నాల్లవరం, తిరుమలాపురం, గ్రామ సచివాలయాలలో సమ్మె నోటీసులు అందించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ కంటే ఎక్కువ ఇస్తానని ఆనాడు ఎన్నికల ముందు చెప్పినటువంటి వైసీపీ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని అంగన్వాడీలకు కనీస వేతనం 26,000/రూ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల కార్యదర్శి కమ్మ చిచ్చు




రమాదేవి. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సువ్వేటి లత సుశీల పట్రా లీలావతి కె వెంకటలక్ష్మి కౌలూరి నాగమణి పిట్టా రమాదేవి కుంజా నాగమణి తదితరులు పాల్గొన్నారు

# జోరుగా ఇసుక అక్రమరవాణా..! పట్టించుకోని అధికారులు

కుక్కునూరు–ప్రభాతవార్త :మండలంలో ఇసుక అక్రమరవాణా జోరుగా సాగు తోంది. అక్రమ రవాణాను అరికట్టల్సిన అధికారులు పట్టించుకపోవటంతో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతుంది. మండలంలోని ఇబ్రహీం పేట, బూరుగు వాయి, వేలేరు గ్రామాల సమీపంలోని గోదావరి నది, పాములేరువాగు నుంచీ రాత్రి పూట జెసిబి యంత్రాలతో ట్రాక్టర్ లతో నింపి వేలేరు, వెంకటాపురం, రాయిగూడెం, అల్లిగుడెం బొనగిరి, ఇబ్రహీంపేట, గణపవరం గ్రామాల్లోని జామయిల్ నర్సరీలకు ఇసుక రవాణా కొనసాగుతుందని మండల ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రజలు బాత్రూంలు, రేకుల షెడ్లు నిర్మాణానికి ఇసుక తరలింపు లో నిబంధనలు అడ్డు వస్తున్నాయి. కానీ తెలంగాణ ప్రాంతం నుండి జమాల్ నర్సరీలు వ్యాపారము చేసుకుంటున్న తెలంగాణ బడాబాబులకు, వారు నిర్మిస్తున్న జామాయిల్ షెడ్ల నిర్మాణానికి కావలసినంత ఇసుక తరలించడంలో పోలీస్, రెవిన్యూ అధికారులు సహకరిస్తున్నారని మండల ప్రజలువాపోతున్నారు.



గతరాత్రి వేలేరు సమీపంలోని పాములేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాలతో కుక్కునూరు పోలీసులు పట్టుకొని వదిలేశారు మండలంలోని గోదావరీ నది పాములేరు వాగు సమీపంలో ప్రతి రోజు రాత్రిపూట ఒక్కో ట్రాక్టర్లుకు రూ. 4.00 వేల నుంచి రూ.5.00వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. జిల్లా ఉన్నత అదికారులు ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టలని మందల ప్రజలు కోరుచున్నాను

# అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే సంకల్ప్ యాత్ర లక్ష్యం : డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

ప్రభాతవార్త–ఏలూరు : భారదేశాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లక్ష్యమని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. భీమడోలు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ఘనంగా ప్రారంభం అయ్యింది. కార్యక్రమానికి వచ్చిన స్థానికులు గ్రామ పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేసిన మెగా స్క్రీన్ మీద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని తిలకించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమం కార్యక్రమాలుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ పీఎం ఉజ్వల పథకాన్ని, అటల్ పెన్షన్ పథకాన్ని, జల్ జీవన్ మిషన్ పథకాన్ని, మిషన్ ఇంద్రదనుస్సు, పీఎం ఆవాస్ యోజన, జనని సురక్ష యోజన, పీఎం పోషణ యోజన తదితర పథకాలను ప్రజలు ఉపయోగించు కోవాలని డీపీఓ అన్నారు. కార్యక్రమానికి ముందు స్వయం



అభివృద్ధి దేశంగా భారతీదేశాన్ని తీర్చిదిద్దానికి అందరు సహకరించాలని డీపీఓ శ్రీనివాస అందరితో ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషక ప్రదర్శన, వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన డ్రోన్ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మావతి దేవి, విస్తరణ అధికారి ఏ.సుందరి, వైద్య అధికారి శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి వచ్చే అర్జీలు సత్వరమే పరిష్కరించాలి : ఆళ్ళ నాని

ప్రభాతవార్త–ఏలూరు : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక శ్రీరామ్ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో 21 మరియు 22 డివిజన్లలో ఇటీవల నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. అర్హులై ఉండి ఆయా కారణాల చేత పథకాలు అందని వారికి సంబంధిత సమస్యలు సరిచేసి పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 50 లక్షల విలువైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ సమీక్షలో డిప్యూటీ మేయర్ లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, శ్రీ భారతి అన్నపనేని రవికుమార్,



కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖరరావు, పలువురు కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిడమర్రు ఉన్నత పాఠశాలలో లోక్‌సభ నిర్వహణ

నిడమర్రు, నవంబరు 30, ప్రభాతవార్త : నిడమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సబ్జెక్టు కాంప్లెక్స్‌లో భాగంగా లోక్‌సభను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని అంబళ్ళ లావణ్య ప్రస్తుతం సమాజంలో ఉన్న సమకాలీన అంశాలను ప్రశ్నలుగా జోడిస్తూ సోషల్ మీడియా, రైల్వే ప్రమాదాలు, పోలవరం ప్రాజెక్టు, మహిళా రిజర్వేషన్ బిల్లు, కవ్వింపు చర్యలు వంటి అంశాలకు పరిష్కార మార్గంగా ఈ సభ జరిగింది. నిడమర్రు ఎంఈవో రాంబాబు, హెచ్‌ఎంలతో పాటు నిడమర్రు, గణపవరం మండలాలకు చెందిన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినిని అభినందించారు. కాగా, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు శానం శ్రీనివాస్ నిర్వహించారు.



# అడవికొలనులో వై ఏపీ నీడ్స్ జగన్

నిడమర్రు, నవంబరు 30, ప్రభాతవార్త : నిడమర్రు మండలం అడవికొలను–2 సచివాలయం పరిధి ఎనికేపల్లి, సూరయ్యగూడెం గ్రామాల్లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ మండల అధ్యక్షుడు సంకు సత్యకుమార్, అడవికొలను మాజీ సర్పంచ్ నిమ్మల కృష్ణ ఇంటింటికి వెళ్ళి సీఎం జగన్ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. సర్పంచ్ పుప్పాల మెహెర్‌కుమార&, నవుడు అచ్చారావు, వైసీపీ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## 6న జరిగే క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ను ఆహ్వానించిన పాస్టర్స్ అసోసియేషన్

పోడూరు, నవంబర్ 30, ప్రభాత వార్త : మండలంలోని పోడూరులో ఈనెల 6వ తేదీన మండల స్థాయిలో నిర్వహించనున్న ఐక్య క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానం పలుకుతూ పోడూరు మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ పాస్టర్స్ గురువారం తూర్పు పాలెం లోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు , మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ను కలిసి ఆహ్వానం పత్రం అందజేశారు. పోడూరులో జీవముగల దేవుని మందిరంలో 6వ తేదీన సాయంత్రం మండల స్థాయిలో ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు వారు ఎమ్మెల్యే శ్రీరంగనాథ రాజుకు తెలిపారు. పోడూరు మండల యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు జి ఎస్ కుమార్, ఉపాధ్యక్షులు బీడీవి



ప్రసాద్, కార్యదర్శి ఎస్ ఏ సేపు రాజు, జాయింట్ సెక్రెటరీ బి ప్రకాష్ రాజ్, ట్రెజరర్ వై కిషన్ కుమార్, జాయింట్ ట్రెజరర్ ఎన్ రాజబాబు, ఈసీ మెంబర్ సిహెచ్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడే విద్యుత్ సరఫరా లో అంతరాయం

పెనుమంట్ర–ప్రభాతవార్త : మండలంలోని ఆలమూరు 33/11 కేవి సబ్ స్టేషన్ పరిధిలోగల ఆలమూరు లోకల్, ఆలమూరు ఇండస్ట్రియల్ మరియు నెలమూరు ఫీడర్ పరిధిలో గల ఆలమూరు, నెలమూరు, ఓడూరు గ్రామములలో చెట్టు కొమ్మలు తొలగించడం కొరకు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సురేష్ కుమార్ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

# అపరిచిత వ్యక్తులు వద్ద సెల్ ఫోన్లు కొని ఇబ్బందులకు గురికావద్దు : ఎస్పి ప్రశాంతి సూచన

## -28 లక్షల విలువ గల ఫోన్లు బాధితులకు అందజేసిన ఎస్పీ

ప్రభాతవార్త–ఏలూరు : అపరిచిత వ్యక్తుల వద్ద తక్కువ ధరకు సెల్ఫోన్ దొరికుతుందనే కారణంతో వాటిని కొనుగోలు చేసి ఇబ్బందులకు గురి కావద్దని ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ప్రజలకు సూచించారు. అపరిచిత వ్యక్తుల వద్ద సెల్ ఫోన్లు కొనుగోలు చేయడం వల్ల అవి నేరంలో వినియోగించినవి అయితే తప్పనిసరిగా కొనుగోలుదారులు పలు ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందన్న విషయాన్ని గమనించాలని చెప్పారు. గురువారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ చోరీకి గురైన సెల్ఫోన్లను నిందితులు వివిధ నేరాల్లో కూడా వినియోగిస్తుంటారని వివరించారు. తదనంతరం ఆ సెల్ఫోన్లను తక్కువ ధరకు విక్రయిస్తారని అయితే ఆ విషయం తెలియని కొనుగోలుదారులు ఆ సెల్ఫోన్లను కొనుగోలు చేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఈ విధంగా సెల్ఫోన్లను విక్రయిస్తున్న విషయాన్ని మీ దృష్టికి వస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్కు గాని డయల్ 100కు గానీ సమాచారం అందించాలని కోరారు. ఏలూరు జిల్లాలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న వారి కోసం 9550351100 నెంబరు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఫోన్ పోగొట్టు వ్యక్తులు పైన తెలిపిన నెంబర్కు పూర్తి ఆధారాలతో వాట్సాప్ చేస్తే వారి ఫిర్యాదును స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు పది విడతలుగా జిల్లాలో మొత్తం 2,522 సెల్ఫోన్ లు చోరీకి గురైనట్లు ఫిర్యాదుల అందగా వాటిలో రూ.2,71,19,684 కోట్లు విలువ కలిగిన 1,325 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేయడం జరిగిందని వివరించారు. ఈ ఏడాది సెప్టెంబర్, అక్టోబర్ నెలలో సెల్ఫోన్ పోగొట్టుకున్న వారికోసం ఏలూరు సిసిఎస్ పోలీస్ స్టేషన్ సిహెచ్ వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ మధు రాజా, సిబ్బంది సంయుక్తంగా 10వ సారి రూ.28,66,500/ లక్షలు విలువ కలిగిన 147 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. విధంగా ఇప్పటివరకు పది విడతలుగా సెల్ఫోన్ పోగొట్టుకున్న వారి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి రికవరీ చేసి అందజేయడం జరుగుతుందని ఎస్పీ ప్రశాంతి వివరించారు. మొదటి దఫా రూ.16 లక్షలు విలువ కలిగిన 80 సెల్ఫోన్లు రికవరీ చేయగా, రెండోసారి రూ. 20.50 లక్షలు విలువ కలిగిన 94 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మూడోసారి రూ.22 లక్షల విలువ కలిగిన 108 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోగా, నాలుగోసారి రూ.21 లక్షల 21,800 వేలు విలువ కలిగిన 103 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఐదోసారి రూ.25 లక్షల 66,384 వేలు విలువ కలిగిన 116 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోగా, ఆరోసారి రూ.41




లక్షల 40 వేలు విలువ కలిగిన 207 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఏడోసారి రూ.22 లక్షల 60 వేలు విలువ కలిగిన 113 సెల్ఫోన్లోని స్వాధీనం చేసుకోగా, ఎనిమిదో సారి రూ.36 లక్షల 40 వేలు విలువ కలిగిన 182 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తొమ్మిదో సారి రూ.36 లక్షల 75 వేలు విలువ కలిగిన 175 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకోగా పదవ దఫాగా రూ.28 లక్షల 66,500 వేలు విలువ కలిగిన 147 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేశామన్నారు. ఈ సందర్భంగా సెల్ఫోన్ రికవరీలో ప్రతిభ కనబరిచిన సిసియస్ సెల్ ట్రాఫ్ఫిక్కింగ్ హెచ్‌సి సత్యనారాయణ, సైబర్ సెల్ లో పనిచేస్తున్న సిబ్బంది సివలకు ప్రశంసాపత్రాలు ఎస్పీ ప్రశాంతి అందజేసే అభినందించారు.

# ప్రజా సమస్యలు కొరకే రచ్చబండ: పితాని

పోడూరు, నవంబర్ 30,ప్రభాత వార్త : రాష్ట్రంలో సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న జగన్మోహన్రెడ్డి అరాచక పాలనపై ప్రజావాణిని ప్రభుత్వానికి వినిపించేందుకే రచ్చబండ చర్చా వేదిక నిర్వహిస్తున్నామని పొలిట్బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. తెదేపా ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు నామాల శ్రీనివాస్ అధ్యక్షత రచ్చబండ విధానాలను తెలపగా గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు నేతలు ఇసుక, మద్యం, భూ మాఫియా, తో రాష్ట్రాన్ని యధేచ్ఛగా ధరలతో ప్రజలను పన్నుల భారం మోపిందన్నారు. తేమశాతం, నూక పేరుతో నిరుద్యోగులకు అన్యాయం చేసిందన్నారు. ఉప ప్రణాళిక నిధులు విమర్శించారు. దాడులు, హత్యలు, అరెస్టులతో ప్రజలను, ప్రతిపక్షాలను



పండితవిల్లూరులో గురువారం భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా జనసేన, కార్యక్రమం నిర్వహించారు. పలువురు నాయకులు ప్రభుత్వ ప్రజావ్యతిరేక పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం, దోచుకుంటున్నారన్నారు. కరెంట్ బిల్లులు, బస్సు ఛార్జీలు, నిత్యవసర రైతులను దోచుకుందన్నారు. ఉపాధి లేక ఉద్యోగాల భర్తీ చేయకుండా వెచ్చించకుండా మళ్లించి ఎస్సీ, బీసీ, మైనార్టీలకు దగా చేసిందని భయాందోళనకు గురిచేయడం అప్రస్వామికమనా రు. కార్యక్రమంలో నాయకులు గణపతినీడి రాంబాబు, మాజీసర్పంచి కె.రామచంద్రరావు, ఎన్.సుబ్బారాయుడు, జనసేన నాయకులు హరీష్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు శాశ్వత హక్కు పట్టాల పంపిణీ


ముదినేపల్లి. నవంబర్ 30( ప్రభాతవార్త). అసైన్డ్ భూములకు సర్వహక్కులు కల్పించి, భూ యాజమాన్య హక్కు ద్వారా పేదలకు ఆర్థిక శక్తి అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీ తరుపున, నా తరుపున, వైయస్ఆర్ కుటుంబ సభ్యులు తరుపున ధన్యవాదములు మరియు కృతజ్ఞతలని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ రోజు సాయంత్రం ముదినేపల్లి లోని మండల కార్యాలయం వద్ద అసైన్డ్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొని... 2003 సంవత్సరమునకు ముందుకు కేటాయించిన అసైన్డ్ భూములను చేయూత జాబితా నుంచి తొలగించిన భూమి లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసి జగన్ శాశ్వత భూహక్కు భూ రక్షణ ద్వారా సర్వ హక్కులు కలగచేశారు. 39 మందికి



శాశ్వత పట్టాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, రాష్ట్ర బిసి నాయకులు కోమటి విష్ణువర్ధన్, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, మండల పార్టీ అధ్యక్షులు మొట్రూ ఏసుబాబు, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు శీలం రామ కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అల్లా బక్షు, రావిగుంట సర్పంచ్ అర్జా కిషోర్, ఎంపీటీసీ మరీదు నాగయ్య, పిఏసియస్ అధ్యక్షులు యర్రా శ్రీరాములు, ముత్యాల రాంబాబు, దాసరి చిరంజీవి, తాడంకి రాజేష్, బత్తిన కిషోర్, దూసనపూడి ప్రవయ్య దాసు, రంగిశెట్టి నరడింహారావు, రాచూరి కుమార్, పెయ్యేరు ఉపసర్పంచ్ దివి సతీష్, జాస్తి చంటి, గోరుముచ్చు సామియేలు, గణేషుల సురేష్, మరీదు వసంతరావు, కోనాల మరియాదాసు, బండి ప్రసాద్, పగడాల సాయిరాం, ఎమ్మార్వో కే శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిట కిట లాడిన సోమేశ్వరుడి దేవాలయం

ముదినేపల్లి .నవంబర్ 30( ప్రభాతవార్త). కార్తీక మాసం పురస్కరించుకొని మండలంలోని ఈ శివాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణ కటాక్షాలు పొందుతున్నారు. అదే క్రమంలో అల్లూరు గ్రామంలో



పెంచేస్తున్న పురాతన చరిత్ర కలిగిన పార్వతి సమేత సోమేశ్వరం దేవస్థానంలో ఆరుద్ర నక్షత్రం పూర్వక రుద్రాభిషేకం బిల్వార్చన మరియు సహస్రదీపార్చన విశేషాలు అలంకరణలు స్వామివారి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పండితులు ఐలూరి సుబ్బరాయ శర్మ, ఐలూరు చంద్రశేఖర్ చేతుల మీదగా అత్యంత వైభవంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సింగనపల్లి శ్రీనివాసరావు చైర్మన్ గులిపల్లి సుధారాణి దంపతులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్త బృందం పాల్గొన్నారు.

# నేటి నుండి పంచాయతీలలో నగదు కార్యకలాపాలు బంద్ : డిపిఒ శ్రీనివాస్ వెల్లడి

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో నగదు కార్యకలాపాలు బంద్ చేసినట్టు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసారు. డిసెంబర్ 1 నుంచి గ్రామ పంచాయతీ పరిధిలో నగదు రహిత కార్యకలాపాలు జరుగునని పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే ఈ విషయంలో ఆదేశాలు జరిచేసినట్టు తెలిపారు. ఒకవేళ క్యూఆర్ కోడ్ పనిచేయక పోయినా, పాయింట్ ఆఫ్ సేల్ పరికరం లేకపోయినా పంచాయతీ ఆర్థిక లావాదేవీలను తర్వాత నిర్వహించాలే గాని నగదు లావాదేవీలు జరుపకూడదని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంగించి నగదు లావాదేవీలు జరిపిన విషయం తన దృష్టికి వస్తే శాఖ పరంగా క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆదేశాలు కమీషనర్ పంచాయతీ రాజ్ & గ్రామీణ




అభివృద్ధి రాష్ట్ర అధికారులు జారీ చేసారని, డివిజనల్ పంచాయతీ అధికారులు, విస్తరణ అధికారులు తమ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలలో నగదు లావాదేవీలు జరగకుండా బిల్ కలెక్టర్లకు, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించాలని డీపీఓ ఆదేశాలు జారిచేసారు.

# పోస్ట్ ఆఫీస్ ఉన్నా ప్రయోజనం సున్నా



చాట్రాయి, నవంబర్ 29,ప్రభాకువార్త : మండల కేంద్రమైన చాట్రాయి లో పోస్ట్ ఆఫీస్ ఉన్నప్పటికీ ప్రయోజనం శూన్యంగా మారింది. మండల కేంద్రం కావడంతో ప్రభుత్వ కార్యాలయంలు అన్ని ఇక్కడే ఉండటం వల్ల నిత్యం పోస్ట్ ఆఫీస్ తో పని ఉ ంటుంది. కానీ చాట్రాయి పోస్ట్ ఆఫీస్ లో గత మూడు మాసాల నుండి రిజిస్టర్ పోస్టులు తీసుకోకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నిత్యం మండల పరిషత్, తాసిల్దార్, విద్యాశాఖ, బ్యాంకులు, వెలుగు, వ్యవసాయం ఈ విధంగా అన్ని కార్యాలయాలనుండి రిజిస్టర్ పోస్టులు వెళ్తూ ఉంటాయి. కానీ ఇక్కడ పోస్ట్ ఆఫీస్ లో రిజిస్టర్ పోస్టులు తీసుకోనని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చెప్పడంతో ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది చనుబండ వెళ్లి రిజిస్టర్ పోస్ట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో తీసుకునే రిజిస్టర్ పోస్టులు ఇప్పుడు ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నిస్తే సిస్టం పనిచేయటం లేదని కుంటి సాకులు చెబుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక కాలంలో ప్రతిదీ ప్రజల ముందుకు వస్తుండగా చాట్రాయి పోస్ట్ ఆఫీస్ లో మాత్రం రోజురోజుకు వెనుకబడిపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. నిత్యం సుమారు 20 నుండి 50 వరకు రిజిస్టర్ పోస్టులు వస్తుండగా అందరూ చనుబండ విసన్నపేట వెళ్లి రావలసి వస్తుందని పలువురు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా ఆర్పిఎల్ఐ పేరుతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా గ్రామీణ తపాలా బీమా పాలసీలను ప్రభుత్వం ప్రవేశ పెట్టగా ఈ ప్రాంతంలో చాలా మంది రైతులు ఈ పాలసీపై ఆసక్తి చూపి పాలసీ తీసుకున్నారు. ఇది కూడా గత కొంతకాలం నుండి పోస్ట్ ఆఫీస్ లో కట్టించుకోకపోవడంతో నెలలు తరబడి పెండింగ్ లో ఉ ంటున్నాయని పలువురు అంటున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడని పోస్ట్ ఆఫీస్ ల వల్ల ప్రయోజనం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పోస్టల్ ఉ న్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రజలకు పోస్టల్ సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఎస్ పి ఎం వివరణ**

ఈ విషయమై చనుబండ సబ్ పోస్ట్ మాస్టర్ ను వివరణ కోరగా సంకేతకలోపం వల్ల ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవమేనని ప్రస్తుతం రిజిస్టర్ పోస్టులు తీసుకోమని ఆదేశాలు జారీ చేశామని తీసుకుంటామని తీసుకోనని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎవరితోనైనా అంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

## వైభవంగా లక్ష బిల్వార్చన. కన్నుల పండుగగా గ్రామోత్సవం.



ఆగిరిపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త. : స్థానిక మెట్లకు నేరు వద్ద గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వరి స్వామి వారి ఆలయంలో గురువారం లక్ష బిల్వార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన అనంతరం పల్లకిపై గ్రామఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఉమాశంకర్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దేవులపల్లి సాయి, దేవులపల్లి రఘు గ్రామ ప్రముఖులు సూరి వాసుదేవ్ కుమార్ పలువురు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆట సామాగ్రిలు పంపిణీ



ఆగిరిపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త.: బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ తపన చౌదరి చే నిర్వహించబడుతున్న తపన ఫౌండేషన్ వారి క్రికెట్ వాలీబాల్ ఆట సామాగ్రిని నూజివీడు ఆగిరిపల్లి మండలాల్లోని పాఠశాలల్లో నియోజకవర్గ సమన్వయకర్త జి ఆర్ కె రంగారావు గురువారం పంపిణీ చేయడం జరిగింది. నూజివీడు రూరల్ మండలం పల్లెలగుడి పంచాయతీకి చెందిన శోభనాపురం పోలసానిపల్లి భోగిరాల తండా హరిచంద్రపురం తండా వెంకటాయపాలెం గ్రామాలలోనూ ఆగిరిపల్లి మండలంలో ఎప్పై పేట నూగొండపల్లి మల్లీ బోయినపల్లి సద్గురు కృష్ణవరం వడ్లమాను నూజివీడు పట్టణంలో ఎస్ ఆర్ ఆర్ హై స్కూల్ ఎంప్లాయిస్ కాలనీలలో కంపెనీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తితో శారీరక మానసిక దృఢత్వంతో ఐక్యమత్యం పెంపొందించుకోవాలని ఆయన ఉద్బోధించారు. తపన చౌదరి ఫౌండేషన్ ద్వారా చేపట్టిన అనేక కార్యక్రమాలను ఆయన వివరించారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండల బిజెపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొవ్వలి బాబురావు సత్యనారాయణ ఫౌండేషన్ ప్రతినిధి ఫణి వాలంటీర్లు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



# చలికాలంలో సహజ సీరమ్..

శీతలగాలులకు చర్మంలో తేమ తగ్గి నిర్జీవంగా మారుతుంది. దానికి తగిన పోషకాలందిస్తూ.. మెరిసేలా చేయాలా? ఈ సహజ సీరమ్‌లను ప్రయత్నించండి.

**కమలాపండుతో..** ఒక కమలాపండు తొక్కను చిన్న ముక్కలుగా కోసి, ఎండబెట్టాలి. ఆ ముక్కలను ఒక గిన్నెలో వేసి రెండు టేబుల్ స్పూన్ల గులాబీ నీరు, అర టేబుల్ స్పూన్ గ్లిజరిన్, మూడు విటమిన్ ఈ క్యాప్సుల్స్ నూనెను కలపాలి. వీటన్నింటనీ మిక్సీలో మెత్తగా చేసి, రసాన్ని వడకట్టాలి. ఈ మిశ్రమానికి మూడు టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జు కలిపి బాగా గిలకొట్టి పొడి గాజు సీసాలోకి తీసుకుంటే సరి. ఫ్రిజ్‌లో ఉంచితే, నాలుగు నుంచి ఏడు వారాలపాటు నిల్వ ఉంటుంది. క్రీము రాయడానికి ముందు ఈ సీరమ్ నాలుగైదు చుక్కలు ముఖానికి రాస్తే సరిపోతుంది. ఇది చర్మాన్ని తాజాగా, మృదువుగా మారుస్తుంది. తర్వా మేకప్ వేసుకున్నా సహజ లుక్ రావడం ఖాయం.

**బియ్యం కడుగుతో....** రెండు చెంచాల చొప్పున కలబంద గుజ్జు, బియ్యం కడుగు తీసుకోవాలి. ఈ మిశ్రమానికి పావుచెంచా బాదం నూనె, రెండు చెంచాల గులాబీ నీరు చేర్చి బాగా కలిపితే చాలు సహజ సిద్ధమైన సీరం రెడీ అయినట్లే. రోజూ రాత్రి నిద్రపోయే ముందు శుభ్రపరిచిన ముఖానికి రెండు చుక్కలు రాసి, ఆరాక మాయిశ్చరైజర్ పట్టిస్తే చాలు. తెల్లారేసరికి ముఖచర్మం తాజాగా మారుతుంది.

**ప్రయోజనాలు ....** ఈ సీరమ్‌ల్లోని సి విటమిన్ చర్మంలో కొలాజెన్ ఉత్పత్తికి దోహదపడుతుంది. ఇది చర్మానికి తేమతోపాటు సాగే గుణాన్ని, మెరుపును అందిస్తుంది. వృద్ధాప్యం ఛాయలను ధరిచేరనివ్వదు. చర్మరంధ్రాలను మూసుకొనేలా చేసి మురికి చేరకుండా సంరక్షిస్తుంది. దీంతో మొటిమలు, మచ్చలు వంటి సమస్యలూ దరిచేరవు. ❑



# అనాథల జీవితాల్లో వెలుగులు..

**అమ్మానాన్నలు లేరు.. బంధువులు దూరం పెట్టారు. అనాథాశ్రమంలో చదువుకుని, ఐటి ఉద్యోగం కొట్టిందా అమ్మాయి. అతటితో లక్ష్యం నెరవేరిందని.. తన అడుగుల్ని ఆపేయలేదు. ఒంటరి పోరాటం చేస్తున్న అనాథల జీవితాల్లో వెలుగులు నింపాలనుకుంటోంది. తననాలుగు నెలల జీతాన్ని ముఖ్యమంత్రి రిలీఫ్‌ఫండ్‌కి అందించి యువతలో స్ఫూర్తిని నింపుతోంది జగిత్యాల అమ్మాయి రుద్ర రచన.**

నాన్న ఎలా ఉంటారో నాకు తెలియదు. ఎందుకంటే నేను పుట్టిన మూడు వారాలకే ఆయన కామెర్లతో చనిపోయారు. మా సొంతూరు జగిత్యాల జిల్లాలోని రైకల్. నాన్న చనిపోయాక అమ్మ నన్నూ, అక్క రమ్యనీ తీసుకుని అమ్మమ్మ వాళ్ల ఊరు తాండ్రియాలకు వచ్చింది. బీడిలు చుట్టి మమ్మల్ని పోషించేది. ఆ పని తప్ప మాకే ఆధారం లేదు. దాంతో అమ్మ తన అనారోగ్యాన్ని కూడా లెక్క చేయకుండ రెక్కలుముక్కలు చేసుకొనేది. డబ్బుల్లేక ఆసుపత్రికీ వెళ్లలేదు. నేను ఐదో తరగతిలో ఉండగా జ్వరంతో చనిపోయింది. అప్పుడే అక్క ఇంటర్ కాలేజీలో చేరింది. బంధువులు ఎవరూ మమ్మల్ని ఆదరించలేదు. ఒంటరివాళ్లమైపోయాం. ఇంటి ఎదురుగూ ఉండే అమ్మ స్నేహితురాలే అద్దె తీసుకోకుండా వాళ్ల ఇంట్లో ఉండనిచ్చారు. అక్కడ నుంచి అక్క, అమ్మలా మారింది. తను బీడిలు చుట్టి, కూలికి వెళ్లి ఇంటి అవసరాలు తీర్చేది. తీరిక సమయంలో తనకి సాయం చేసేదాన్ని. ఆ డబ్బుతోనే ఇద్దరం చదువుకొనేవాళ్లం కానీ ఎంత కష్టపడ్డా.. ఒక్కోసారి తిండికి్కూడా ఇబ్బందయ్యేది. దాంతో అక్క డిగ్రీ రెండో సంవత్సరంలో చదువాపేసింది. ఆ తర్వాత విద్యావాలంటీరుగా మారింది. ఆదివారాలు కూలీకి వెళ్లేది. మా పరిస్థితి చూసి అక్కని కులాంతర వివాహం చేసుకున్నారు. మా బావ శేఖర్. ఆ తర్వాత నేను వాళ్లకి భారం కాకూడదని జగిత్యాలలోని బాలసదన్‌లో చేరాను. పదోతరగతి వరకూ అక్కడే చదువుకున్నా. ఆ తర్వాత యూసఫ్‌గూడ స్టేట్ హోంలో ఉంటూ పాలిటెక్నిక్ పూర్తి చేశా. 2019లో ఈసెట్ రాసి హైదరాబాద్‌లోని సిబిఐటి కాలేజీలో కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించా. అతవరకూ నా అవసరాలన్నీ అక్కా బావా చూసేవాళ్లు. ఇంజినీరింగ్ కాలేజీలో చేరాక ఫీజులు కట్టడానికి వాళ్లకీ ఇబ్బంది అయింది.

**సమాజానికి తిరిగి ఇవ్వాలిన...** మొదటి సంవత్సరం కొంతమంది అధికారులు, మేము సైతం, 'సహాయ' సహ ఇతర ఎన్జీవోలు నాకు సాయం చేశాయి. రెండో ఏడాదీ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న సమయంలో మంత్రి కెటిఆర్ నాకు అండగా నిలబడ్డారు. నా గురించి తెలిసి చదివిస్తానని మాట ఇచ్చారు. అలా మంచి మనుషుల సహకారంతో నా ఇంజినీరింగ్ పూర్తయ్యింది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా కాగ్నిజెంట్, విప్రో, ఎల్‌అండ్‌టి సహ మరో సంస్థ నుంచి పిలుపొచ్చింది. తొలి అవకాశం అందుకొని కాగ్నిజెంట్‌లో చేరిపోయా. ఈ విషయం తెలిసి.. కెటిఆర్ పిలిచి అభినందిం చారు. అంతవరకూ మా ఇంట్లో ఏ పండగలూ లేవు. అందుకే ఆయనకి రాఖీ కట్టి సంతోషపడ్డాను. కాలేజీలో చదివినంత సేపూ కనీసం పాకెట్‌మనీ కూడా లేక చాలా ఇబ్బందులు పడ్డా. అయినా సరే నా తొలి నాలుగు నెలల జీతంలో పైసా కూడా తీయకుండా లక్ష రూపాయలు దాచిపెట్టాను. ఆ డబ్బులు నాలాంటి అనాథలకి ఉపయోగపడాలని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించాను. నాకంటే కనీసం అక్కాబావ అయినా ఉన్నారు. నాతో పాటు స్టేట్‌హోంలో చదువుకన్న చాలామందికి వాళ్లూ లేరు. కనీస అవసారాలు తీరేందుకు వస్త్ర దుకాణాల్లో పనిచేసేవారు. నేనూ అంతకంటే ఎక్కువే ఇబ్బందిపడ్డా. ఫీజు కట్టడానికి నా ఆర్థిక ఇబ్బందులు గురించి చెబితే చాలామంది మంచి మనసుతో స్పందించేవారు. కొందరు అసలు వినేవారు కాదు. అనాథలు ఎవరిపైనో ఆధారపడాల్సిన అవసరం లేకుండా. వాళ్లకు ఉద్యోగాల్లో చదువులో రిజర్వేషన్ కల్పిస్తే బాగుంటుంది కదా! భవిష్యత్‌లో సివిల్స్ రాసి ఓ అనాథ అమ్మాయిని దత్తత తీసుకోవాలని ఉంది.కాస్త స్థిరపడ్డాక అనాథ శరణాలయం ఏర్పాటు చేయాలన్నది నా కల. ❑








# సమయాన్ని మిగిల్చే సౌకర్యాలు..

**ఇల్లు, వంట, పిల్లల స్కూలు, ఆఫీసు అంటూ ఉదయం నుంచి పరుగులు పెడుతుంటాం. ఇటువంటప్పుడు చిన్న సౌకర్యం కూడా ఎక్కువ సమయాన్ని మిగిల్చినట్లు అనిపిస్తుంది. అటువంటివాటి గురించి తెలుసుకుందాం.**

**హ్యాంగర్స్....** పిల్లలకు లేదా మనకు ప్రతి రోజూ దుస్తులను ఎంపిక చేయడం కష్టతరం. కొన్నిసార్లు సమయం సరిపోకపోవచ్చు. అదే వారానికి సరిపడా దుస్తులను సర్దుకొనే ఏర్పాటు ఇప్పుడొచ్చింది. అవే 'డే టు డే హ్యాంగర్స్' వారంలో సోమ, మంగళ అంటూ.. ఒక్కొక్క రోజు పేరుతో ఒక్కో హ్యాంగర్ ఉంటుంది. ఆయా రోజుల్లో మనం ధరించే దుస్తులను ఎంపిక చేసి ఐరన్ చేసి వాటికి గిలించి వార్డ్ రోబ్‌లో ఉంచితే చాలు. ఏ రోజుకారోజు దుస్తుల ఎంపిక పని తగ్గినట్లే. అలాగే రెడీమేడ్ కప్‌బోర్డులొస్తున్నాయి వీటికున్న అలమరలో ఆయా రోజులకు తగ్గట్లు ముందుగానే దుస్తులను సర్దుకుంటే చాలు. సమయం మిగిలినట్లే. అలాగే రెడీమేడ్ కప్‌బోర్డులొస్తున్నాయి. వీటికున్న అలమరలో ఆయా రోజులకు తగ్గట్లు అలాగే రెడీమేడ్ కప్‌బోర్డులొస్తున్నాయి. వీటికున్న అలమరలో ఆయా రోజులకు తగ్గట్లు ముందుగానే దుస్తులను సర్దుకుంటే చాలు. సమయం మిగిలినట్లే.



**ఇస్త్రీ..** మైక్రో స్టీమ్ ఐరన్ పరికరం అప్పటికప్పుడు ఇస్త్రీ చేయడానికి సౌకర్యంగా ఉంటుంది. సమయం ఉన్నప్పుడు ఛార్జింగ్ పెట్టి ఉంచితే, అత్యవసరానికి పిల్లలు లేదా మన దుస్తులను క్షణాల్లో దీంతో ఇస్త్రీ చేసుకోవచ్చు.

**వృథా కాకుండా....** టూత్‌పేస్ట్, లేదా క్రీం చివరికొచ్చింది. కొత్తది కొనే సమయం లేదు. అలాంటప్పుడు అడుగున ఉన్నదాన్ని బయటకు తీసే ప్రయత్నంలో సమయం వృథ చేస్తుంటాం. ఇలాంటప్పుడు 'ప్లాస్టిక్ ట్యూబ్ స్క్వీజర్‌ని వాడండి. క్షణాలో క్రీం బయటక వచ్చేస్తుంది.

**అప్పటికప్పుడు..** సీల్.. వంట చేసే హడావుడిలో పిండి, పప్పుల కవర్లు ఓపెన్ చేసి తిరిగి మర్చిపోతుంటాం. ఇవి నేలపాలై వృథా అవుతుంటాయి. అలాకాకుండా కవర్లను తెరిచిన వెంటనే ఈ మాన్యువల్ సీలింగ్ మిషన్‌తో సీల్ చేయొచ్చు. చేతిలో ఇమిడేలా ఉండే ఈ మిషన్ సౌకర్యాన్నిస్తుంది. అలాగే ఫ్రిజ్ నుంచి తీసిన కాయగూరలు, పండ్ల కవర్లనూ అప్పటికప్పుడూ సీల్ చేసి తిరిగి ఫ్రిజ్‌లో ఉంచొచ్చు.



# ముఖం మెరవాలా..



**కొంతమంది మహిళాలు పని ఒత్తిడిలో అంతగా తమపై శ్రద్ధ పెట్టకుండా ఉంటారు. ఒక వేడుక వెళ్లాల్సి వచ్చింది. అప్పటికప్పుడు ముఖంపై మెరుపునెలా తెచ్చుకోవాలో తెలియలేదు. నాలుగు దశల్లో ముఖాన్ని మృదువుగా, మెరిసేలా చేయొచ్చు అంటున్నారు సౌందర్యనిపుణులు.**

- పేరుకొన్న మురికిని పోగొట్టడానికి ముందుగా క్లెన్సింగ్ చేయాలి. చెంచా శనగపిండికి నాలుగు చెంచాల టొమాటో రసం కలిపిన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేస్తూ రెండు నిమిషాలు మృదువుగా రుద్దాలి. తర్వాత గోరువెచ్చని నీటిలో ముంచిన మృదువైన వస్త్రంతో ముఖాన్ని తుడవాలి.
- ముఖానికి ఇన్‌స్టెంట్ స్క్రబ్బింగ్ చేయాలి. దీనికి ఒక గిన్నెలో చెంచా కాఫీపొడి. రెండు చెంచాల తేనె, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకు రాయాలి. తడిగా ఉన్నప్పుడే మృదువుగా నాలుగైదు నిమిషాలు మునివేళ్లతో స్క్రబ్బింగ్ చేసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే, చర్మరంధ్రాల్లో పేరుకొన్న మురికి, చర్మంపై చేరిన మృతకణాలు దూరమవుతాయి.
- ఒక గిన్నెలో నాలుగైదు గ్లాసుల మరిగిన నీటిని నింపి రెండు మూడు చుక్కల రోజ్ ఎస్సెన్షియల్ నూనె వేసి ఆ నీటితో ముఖానికి ఆవిరిపట్టాలి. దీంతో చర్మంలో రక్తప్రసరణ సవ్యంగా జరగడంతోపాటు పూర్తిగా శుభ్రపడుతుంది.
- ముఖాన్ని మెరిసేలా చేయడానికి ఫేస్‌ప్యాక్ వేసుకోవాలి. దీనికోసం ఓ గిన్నెలో నాలుగుచెంచాల ముల్తానీమట్టి, చెంచా ఆర్గానిక్ పసుపు, అయిదు చెంచాల టొమాటో రసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు మృదువుగా అప్లై చేసి ఓ ఆరగంట ఆరనివ్వాలి. గోరువెచ్చని నీటిలో ముంచిన మెత్తని వస్త్రంతో ముందుగా ప్యాక్‌ను తుడిచిన తర్వాత ముఖాన్ని కడిగేయాలి. మేకప్ వేయడానికి ముందుగా ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని మృదువుగా రుద్ది తుడిచిన తర్వాత ప్రైమర్ వేస్తే చాలు. మేకప్‌కు మీ ముఖారవిందం సిద్ధమైనట్లే. లైట్ మేకప్ కూడా మీకు ఇట్టే సరిపోతుంది. ❑

**చెలిచిట్కా**



మెంతి కూరతో వంటలు చేసేటప్పుడు చేదు తెలియకుండా ఉండాలంటే కాసేపు వేడినీటిలో ఉంచి దానికి కొద్దిగా ఉప్పు, పసుపు కలిపితే సరి.

# ఉప్పుతో మిలమిల !




**వంట రుచిని పెంచడానికే కాదు ఇంటిని శుభ్రం చేయడానికీ ఉప్పు కీలకమేనండోయ్ !**

- ఫ్రిజ్‌ని ఎంత శుభ్రం చేసినా లోపల ఎంతోకొంత బ్యాక్టీరియా దాగి ఉంటుంది. అందువల్లే నిల్వ చేసిన ఆహారం త్వరగా పాడై పోయి ఫ్రిజ్ దుర్వాసన వస్తుంటుంది. ఒక లీటరు నీటిలో టీస్పూన్ ఉప్పు.. అందులోనే రెండు స్పూన్ల డిటర్జెట్ కలపాలి. మెత్తని డిష్ వాషింగ్ స్పాంజ్‌తో ఫ్రిజ్‌ను శుభ్రం చేస్తే సరి. కొత్తదానిలా మెరుస్తుంది. అయితే ఇదంతా చేయడానికి ముందు ప్లగ్ తీసేయడం మరచిపోవద్దు.
- ఇంట్లో లేదా బాత్‌రూంలో టైల్స్ నాచే పట్టేసినట్లుగా, రంగు మారినట్లుగా కనిపిస్తుంటాయి. వాటిపై మొండి మరలను వదిలించడానికి మగ్గ నీటిలో అరకప్పు ఉప్పు, స్పూన్ బేకింగ్ సోడాలను కలిపాలి. ఈ మిశ్రమాల్ని టైల్స్ మీద వేసి రుద్దాలి. ఆపై నీటితో కడిగేస్తే సరి.
- వంట చేసేటప్పుడు కొన్నిసార్లు గిన్నెలు మాడిపోతుంటాయి. ఆ నలుపుదనం వదిలించటం కష్టమే. అలాంటప్పుడు ఉప్పులో కాస్త వెనిగర్ వేసి.. మూడు చెంచాల నిమ్మరసం కూడా కలుపుకోవాలి. దాన్ని పేస్ట్‌లా చేసుకుని, ఆ మిశ్రమాన్ని పాత్రలకు రుద్దితే సరి. గిన్నెలు తెల్లగా మారుతాయి. ❑

# మహిళా సౌభాగ్యం 'కార్తికం'



మహిళలకు కోరిన వరాలు నిచ్చే సౌభాగ్య మాసం ఈ కార్తీక మాసం, ఉదయం దగ్గర్లోనే వున్న నదీ స్నానం ఆచరించి, శివాలయానికి వెళ్లి శివలింగానికి అభిషేకం చేయడం ఉత్తమం కార్తీకం ఎంతో విశిష్టమైనది. ఈ మాసంలోనే మహిళలు శ్రద్ధతో శివ పూజలు చేస్తారు. సాయంత్రం వాకిలి ముంగిట ముగ్గులు వేస్తారు. శ్రీలక్ష్మీదేవిని స్వాగతిస్తూ,



అత్యంత భక్తి శ్రద్ధలతో కోలుస్తారు. ఈ కార్తీక మాసంలో విష్ణు సహస్రనామం జరిపించాలి. కొందరు లలితా సహస్రనామం, మరికొందరు శ్రీ దుర్గా, లక్ష్మి, సరస్వతిలను ఆరాధిస్తారు.

మానవులకు పవిత్రమైన సందేశం అందజేసినది ఈ మాసం కావడం విశేషం కొన్ని ప్రాంతాలలో ఈ మాసంలో నోములు చేస్తారు. స్త్రీలు పసువు, పారాణి, ధరించి, ఆకిట్లో ముత్యాల ముగ్గులు వేసే కార్తీక మాసంనకు శుభ ఆహ్వానం పలుకుతారు. తెలుగింటి మహిళలు భక్తి శ్రద్దలతో చేసుకునే పండుగ వాతావరణం ఈ మాసంలోనే మనకు కనిపిస్తుంది. ఈ మాసంలో సంధ్య సమయంలో దీపాలు వెలిగించి కైలాస గిరినాధుని అమ్మవారిని పూజస్తే సకల సౌభాగ్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. అందరికీ శుభములు కలిగించే కార్తీక మాసం. మాసం ఎంతో శుభ దాయకం. అని పండితులు చెబుతారు. ముఖ్యంగా తెలుగు వారి పండుగలు ప్రారంభం అయ్యేది. ఈ మాసంలోనే కావడం విశేషం. కార్తీక మాసంలో హయగ్రీవ అవతారం ఉద్భవించింది. ఈ లోకానికి ధర్మస్థాపన అన్ని విధాలుగా సకల శుభకార్యాలకు పండుగల స్వీకారం ఈ మాసశుభ సమయం, శుభ ముహుర్తాలు కలిగివున్న మాసం ఈ కార్తీక మాసం హిందూ ధర్మ వికాసం కోసం అన్ని విధాలుగా శుభ ప్రదం ఈ మాసం మహిళలు తమ తమ ఇష్టదైవాలనుకార్తీక మాసంలో కొలిస్తే కార్యసిద్ది కాగలదు. విశిష్టమైన గాయత్రీ దేవి మంత్రం భువికి వచ్చిన మాసం ఈ పవిత్రమైన మాసం ఈ కార్తీక మాస శుభోదయం కావడం విశేషం. ఈ మాసంలోనే కార్తీక దీపాలు నదిలో వదులుతారు. ఇది చాలా మంచి శుభములు కలిగిస్తుంది. మహిళలు భక్తి శ్రద్దలతో చేసుకునే పండుగ మాసం ఈ కార్తీక మాసం. ❑

ఆధ్యాత్మికం

# ఎదిగే అమ్మాయిలకు ఆహారం..

**రజస్వల వయసుకి చేరువవుతోన్న అమ్మాయిల్లో శారీరకంగా, మానసికంగా పలు మార్పులు చోటుచేసుకోవడం సహజం. హార్మోన్ల స్థాయుల్లో హెచ్చు తగ్గుల వల్లే ఇలా జరుగుతుంటుంది. నిజానికి ఈ మార్పులు టీనేజీ దశలోకి ప్రవేశించే అమ్మాయిలకు కాస్త అసౌకర్యాన్ని, ఇబ్బందిని కలగజేస్తాయి. అయితే ఈ దశలో హార్మోన్లలో మార్పులొచ్చినా.. వాటి ప్రభావం వారిపై పడకుండా ఉండాలంటే.. వారి ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేయాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ముందు నుంచే కొన్ని పదార్థాల్ని వారికి అందించడం వల్ల.. పోషకాలన్నీ వారి శరీరానికి అంది.. ఈ దశనూ వారు సౌకర్యవంతంగా దాటేయగలరని చెబుతున్నారు. ఏంటా పదార్థాలు? తెలుసుకుందాం..**

- హార్మోన్లను సమతులంగా ఉంచడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి రజస్వలకు చేరవుతోన్న అమ్మాయిల్లో హార్మోన్ల ఆరోగ్యానికి ఐరన్ అధికంగా లభించే మునగాకు పొడి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. రోజూ టీస్పూన్ పొడిని వారు తినే వంటకాల్లో భాగం చేయడం లేదంటే ఉదయాన్నే ఓ గ్లాసు నీటిలో కలిపి ఇవ్వడం..వంటివి చేస్తే మంచిది.
- అవిసె గింజల్లో ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియంతో పాటు 'సి', 'ఇ', 'కె'.. వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరించేవే! కాబట్టి టీనేజ్ అమ్మాయిలకు ఇది మంచి ఆహారం. వీటిని లడ్డూలు, పొడి, కూరల్లో భాగం చేయడం ఇలా వారికి నచ్చినట్లుగా అందించచ్చు.
- రజస్వల ప్రారంభమైన తొలినాళ్లలో కొంతమంది అమ్మాయిలకు ఎక్కువ బ్లీడింగ్ అవుతుంటుంది. దీనివల్ల రక్తహీనత తలెత్తకుండా ముందు నుంచే జాగ్రత్తపడమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అంజీర్‌ను వారి ఆహారంలో చేర్చడం మంచిది. ఈ పండు హిమోగ్లోబిన్ స్థాయుల్ని పెంచడమే కాదు. రక్తాన్నీ శుద్ధి చేస్తుంది. అయితే వేడి శరీరం ఉన్న అమ్మియిలకు దీన్ని రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే ఇవ్వాలి. తద్వారా ఒంట్లో వేడి మరింత పెరగకుండా జాగ్రత్తపడచ్చు.
- క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు, పాల పదార్థాల్ని వారికి అందించాలి. ఒకవేళ ఇవి ఇష్టపడకపోతే.. బాదం/కొబ్బరి/సోయా పాలు చక్కటి ప్రత్యామ్నాయం. అలాగే ఆకుకూరలు, బ్రకలీ కూడా వారికి మేలు చేస్తాయి.
- శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల నీరసం, అలసట ఆవహిస్తుంది. వీటిని ఎదుర్కొని శారీరక శక్తి స్థాయుల్ని పెంచుకోవాలంటే బీన్స్, పప్పులు, చేపలు, నిమ్మజాతి పండ్లు సెరల్స్. వంటివి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.
- శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో మార్పుల కారణంగా కడుపుబ్బరం.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి ఎదిగే అమ్మాయిల్లో ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఫైబర్ అధికంగా ఉండే బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, తాజా పండ్లు, కాయగూరలు పప్పులు వారి మెనూలో చేర్చాలంటున్నారు.
- శరీరంలో హార్మోన్లు, ఎంజైమ్‌ల స్థాయుల్ని క్రమబద్ధీకరించి.. కండరాల్ని దృఢం చేయడంలో ప్రొటీన్ల పాత్ర కీలకం. కాబట్టి రజస్వలకు దగ్గరయ్యే అమ్మాయిలు.. ప్రొటీన్లు ఎక్కువగా లభించే చేపలు, మాంసం, పప్పులు, గింజలు, కోడిగుడ్లను ఆహారంలో చేర్చుకోవాలి. ❑



# టి20 ప్రపంచకప్‌కు 20 టీమ్‌లు రెడీ

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగే వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ ఫార్మాట్ ఎలా ఉంటుందన్నది తేలిపోయింది. మొత్తంగా 20 జట్లు ఈటోర్నీలో పాల్గొంటున్నాయి. టోర్నీకి సంబంధించిన వివరాలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వనేనడ ప్రపంచకప్ 2023 రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం టోర్నీలో 10 జట్లు పాల్గొనగా ఒక్క జట్టు మిగతా టీమ్‌లతో ఒకో మ్యాచ్ ఆడింది. అయితే టి20 ప్రపంచకప్ 2024 మాత్రం అందుకు భిన్నంగా ఉంటుంది. మొత్తం 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ఒక్కో గ్రూపులో ఐదు జట్లు ఉంటాయి. గ్రూప్‌లోని జట్టు అదే గ్రూప్‌లోని మిగతా నాలుగు టీమ్‌లతో తలపడాల్సి ఉంటుంది. మొత్తంగా లీగ్‌దశలో ఒక్కోగ్రూప్‌లో టాప–2లో నిలిచిన రెండు జట్లు సూపర్–8కి అర్హత సాధిసానతయి. సూపర్–8లోనూ జట్లను మరో రెండుగ్రూపులుగా విభజిస్తారు. అందులో నాలుగేసి జట్లతో రెండుగ్రూపులను ఏర్పాటుచేస్తారు. అయితే ఈ గ్రూపులను ఎలా విభజిస్తారన్నది తెలియాలి. సూపర్ 8 పోరులో రెండుగ్రూపుల్లోను తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు సెమీఫైనల్‌కు క్వాలిఫై అవుతాయి. అందులో గెలిచిన జట్లు ఫైనల్‌కు చేరతాయి. మొత్తంగా చూసేనత ఎక్కువ మ్యాచ్‌లు జరుగుతాయి. టోర్నీకి అర్హత సాధించిన జట్లను ఐసిసి విడుదలచేసింది. వెస్టిండీస్, యుఎస్ఎ జట్లు ఆతిథ్య హోదాలో నేరుగా అర్హత సాధించాయి. 2022 టి20 ప్రపంచకప్‌లో టాప్ 8లో నిలిచిన జట్లుసైతం క్వాలిఫై అయ్యాయి. అందులో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్; పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంకలున్నాయి. టి20 ర్యాకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఈటోర్నీకి అర్హత సాధించాయి. కెనడా( అమెరికా క్వాలిఫయర్), నేపాల్, ఒమన్; (ఆసియా క్వాలిఫయర్), పపువాన్యూగునియా(ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్') ఐర్లాండ్; స్కాట్లాండ్(యూరోప్ క్వాలిఫయర్) నమీబియా, ఉగాండా(ఆఫ్రికా క్వాలిఫయర్) జట్లు కూడా టి20 ప్రపంచకప్ 2024లో భాగం కానున్నాయి.






## భారత్ సిరీస్‌లో బజ్‌బాల్‌ను కొనసాగిస్తాం
### ఇంగ్లండ్ క్రికెటర్ ఓలీ పోప్

**లండన్:** ఇంగ్లండ్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కోసం వచ్చే ఏడాదిజనవరిలో భారత్‌కు వస్తోంది. జనవరి 25నుంచి రెండుజట్లమధ్య హైదరాబాద్‌లో తొలిటెస్టు ప్రారంభం అవుతుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023–2025లో భాగంగా ఈ సిరీస్ జరగనుంది. అయితే ఈహైప్రొఫైల్ సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ టెస్టు బ్యాటర్ ఓలీ పోప్ కీలక వానయఖ్యలుచేసాడు. భారత్ టెస్టు సిరీస్‌లో కూడా బజ్‌బాల్‌ను కొనసాగిస్తామని ఓలీపోప్ ధీమా ప్రకటించాడు. కొంతకాలంగా టెస్టుల్లో ఇంగ్లండ్ బజ్‌బాల్ విధానం అనుసరిస్తోంది. అంటే దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటివరకూ ఏటెస్టుల్లో ఏవిధంగా ఆడామో అదే కొనసాగిస్తామని, ప్రతిమ్యాచ్‌లోను సెంచరీలు చేయాలని మాపై అంచనాలు ఉంటాయని, సెంచరీలు చేయకుంటే విఫలం అయినట్లు భావిస్తారన్నాడు. కొన్ని పిచ్‌ల్లో 200 కొట్టినా మంచి స్కోరు కావచునచయ. భారత స్పిన్నర్లనుంచి మారైట్‌హ్యాండ్ బాటర్లకు గట్టి సవాలు ఎదురవుతుంది. అశ్విన్‌ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్నర్ ఆతడితోపాటు రవీంద్రజడేజా, అక్షర్ వంటి అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నారు. మేం పరుగులు సాధించాలంటే బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టడం ఒక్కటే మార్గం అని భారత్‌పరిస్థితుల్లో మ్యాచ్‌లను గెలవడం అంత సులభం కాదని, కానీ గెలిచేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తామని అన్నాడు.




### దక్షిణాఫ్రికా సిరీస్‌కు టీమ్ సెలక్షన్స్
## కెప్టెన్‌లుగా రోహిత్, రాహుల్ ఖాయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో టి20 సిరీస్ ముగిసిన తర్వాత టీమిండియా, దక్షిణాఫ్రికా పర్యటనకువెళుతోంది. వచ్చేనెల 10వ తేదీ జరిగే తొలతి టి20తో టీమిండియా షెడ్యూలు మొదలు కానుంది. అయితే సఫారీలతో టి20 సిరీస్‌కోసం రోహిత్‌శర్మను కెప్టెన్‌గా వన్డేసిరీస్‌కు కెఎల్‌రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించినట్లు తెలిసింది. మొత్తం 45 మందితో జంబో టీమ్‌ను సఫారీ పర్యటనకు పంపిస్తున్నారు. ఇక టీమిండియా టి20 కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, ఏడాదితర్వాత మళ్లీ కెప్టెన్సీ తీసుకున్నాడు. ఇక సఫారీలతో సిరీస్‌కు కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్‌నుప్రకటించారు. ఇక దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా మూడు టి20లు ఆడనుండగా ఆసిరీస్‌కు రోహిత్ కెప్టెన్‌గా ఉంటాడు. ఈసిరీస్‌ముగిసాకా టీమిండియా మూడు వన్‌డేలు,రెండు టెస్టులు ఆడుతుంది. వన్డేలకు కెఎల్‌రాహుల్‌ను ఎంపికచేసానతరని తెలుస్తోంది. 2024 టి20 ప్రపంచకప్‌లో టీమిండియాను రోహిత్‌శర్మ ముందుండి నడిపించడం ఖాయం అని తెలుస్తోంది. 2022 టి20 ప్రపంచకప్ తర్వాత రోహిత్‌శర్మ టి20 ఆడటంలేదు. మరోవైపు కెఎల్‌రాహుల్‌ణు వన్డేలకు కెప్టెన్‌చేస్తారన్న అంచనాలక్రమంలో రోహిత్ వన్డేలనుంచి తప్పుకోవచ్చున్న విశ్లేషణలు కూడా ఉన్నాయి., ఇక వైట్‌బాల్‌క్రికెట్‌నుంచి కొంతకాలం బ్రేక్ తీసుకుంటానంటూ కోహ్లీ ఇప్పటికే బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో టెస్టులకోసం మాత్రమే కోహ్లీపేరు పరిగణిసానతరు. దక్షిణాఫ్రికా పర్యటనకోసం బిసిసిఐ 45మంది ఆటగాళ్లను పంపిస్తుందని సమాచారం. ఈమేరకు వీసాకోసం కూడా దరఖాస్తుచేసారు. దక్షిణాఫ్రికాతో టి20 డిసెంబరు పదిన జరుగుతుంది. రెండో టి20 అదేనెల 12, మూడో టి20 14వ తేదీల్లో జరుగుతాయి. వన్డేలపరంగా మొదటి వన్డే డిసెంబరు 17 కాగా రెండో వన్డే డిసెంబరు 19, మూడో వన్డే డిసెంబరు 21న జరుగుతుందని అంచనా. ఇక టెస్టులపరంగా డిసెంబరు 26నుంచి 30వ తేదీవరకూ మొదటి టెస్టు, జనవరి మూడునుంచి ఏడు తేదీల్లో రెండో టెస్టు జరుగుతుంది.

## బాబర్‌పై నెటిజన్ల మీమ్స్ వెల్లువ





**న్యూఢిల్లీ:** ఉగాండా క్రికెట్‌జట్టు ప్రపంచకప్‌కు అర్హత సాధించినరకమంలో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజం ట్రెండింగ్‌లోకి వచ్చాడు. ఇకపై తనను జిబాంబర్ అని కాకుండా బగాండా అజం అని పిలవాలని కోరతాడేమోనని నెటిజన్లు జోకులు పేలుస్తున్నారు.య మాజీ వరల్డ్‌నంబర్‌వన్ బ్యాటర్‌పై పెద్ద ఎత్తున మీమ్స్‌కూడా షేర్‌చేస్తున్నారు. జూన్ 4నుంచి టి20 ప్రపంచకప్ టోర్నీ మొదలవుతోంది. అమెరికా, వెస్టిండీస్‌ల వేదికగాజరిగే ఈ ఐసిసి ఈవెంట్‌కు ఆఫ్రికా దేశం ఉగాండా తొలిసారి క్వాలిఫై అయింది. ఆఫ్రికా రీజినల్ క్వాలిఫయర్స్‌లో భాగంగా గురువారం రువాండాను తొమ్మిది వికెట్లు తేడాతో చిత్తుచేసి అర్హత సాధించింది. ఉగాండా గెలుపును పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజంతో ముడిపెట్టి నెటిజన్లు కామెంట్లు పెట్టారు. వరలఖ్ క్లాస్ బ్యాటర్‌గా పేరున్న బాబర్ పసికూనలు నేపాల్; జిబాంబ్వేలపై మాత్రమే ప్రతాపం చూపిస్తాడన్న ఛలోక్తులున్నాయి. ఆసియాకప్‌లో నేపాల్‌పై 151పరుగులు,జిబాబ్వేతో మ్యాచ్‌లోను ఇన్నింగ్స్ సాధించాడు. బాబర్ విఫలం అయినపుడల్లా జింబాంబర్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేయడం పరిపాటిగా మారింది. నేను మరో వేటకు సిద్ధం కావాల్సిందే. ఇకపై నేను జింబాబర్‌కాదు. బగాండా ఆజం అయిపోతా అంటున్నట్లుగా మీమ్స్ సృష్టిస్తున్నారు. బాబర్ షికారుకు మరోపసికూన బలికావడం లాంఛనమే అని సరదా ట్రోల్స్ హోరెత్తిస్తున్నారు. మెగా టోర్నీకి ఇప్పటికే 12 జట్లు నేరుగా అర్హత సాధించాయి.

## చేతికర్రలతో నడుస్తున్న బెన్‌స్టోక్స్



**లండన్:** ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ వన్డేలకు ప్రకటించిన రిటైర్‌మెంట్‌ను కూడా పక్కనబెట్టి ఇటీవల వరల్డ్‌కప్‌లో ఆడిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో పలు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న స్టోక్స్ ఆ తర్వాత బరిలో దిగి కొద్దిమేర రాణించినప్పటికీ ఇంగ్లండ్ జట్టుకు ఘోరపరాజయాలు మాత్రం తప్పలేదు. వరల్డ్‌కప్‌లో స్టోక్స్ బ్యాటింగ్ అయితే చేసినా బౌలింగ్‌కు మాత్రం దూరంగా ఉన్నాడు. దీనితో తన ఆల్‌రౌండర్ ట్యాగ్‌కు న్యాయం చేయలేకపోయాడు. అందుకు కారణం సుదీర్ఘకాలంగా వేధిస్తున్న మోకాలి గాయమే. ప్రపంచకప్ ముగియడంతో స్వదేశానికి వెళ్లిపోయిన స్టోక్స్ మోకాలికిశస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆసుపత్రి ఎదుట చేతి కర్రల సాయంతో నిలుచున్న ఫోటోను స్టోక్స్ సోషల్‌మీడియాలో పంచుకున్నాడు. ఆసుపత్రిలో చేరాను. డిశ్చార్జి అయ్యాను. శస్త్రచికిత్స జరిగింది. ఇక కోలుకోవడమే తరువాయి అంటూ ట్వీట్‌చేసాడు. స్టోక్స్ టెస్టుల్లో ఇంగ్లండ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. వచ్చే ఏడాది జనవరిలో టెస్టుసిరీస్‌కోసం ఇంగ్లండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ పరనయటనకల్లా స్టోక్స్ కోలుకుని బరిలో దిగే అవకాశాలున్నాయి.

## ఉచితాలపై ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి అసంతృప్తి!

**ముంబై, నవంబరు 30:** ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ఇటీవల అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అయితే ఈ క్రమంలో కొన్ని కామెంట్స్ వ్యతిరేకతను అందుకుంటున్నాయి. తాజాగా బెంగళూరు టెక్ సమ్మిట్‌లో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి ఉచితాలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నుంచి సబ్సిడీ రేట్లలో సేవలను పొందిన తర్వాత సమాజానికి తిరిగి ఇవ్వాలని ప్రజలను కోరారు. భారత్ సంపన్నమైన దేశంగా మారాలంటే పెట్టుబడిదారి విధానం మాత్రమే పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. తాను ఉచితాలకు వ్యతిరేకిని కాదని పరిస్థితులను తాను కూడా అర్థం చేసుకోగలనని అన్నారు. తాను సైతం పేద కటుంబం నేపథ్యం నుంచి వచ్చానని, అయితే ఆ ఉచిత రాయితీలను పొందిన వారి నుంచి సమాజానికి కొంత బాధ్యతను తిరిగి ఆదేశించాలని అన్నారు. పథకాలను పొందే వ్యక్తులు వారి పిల్లలు, మనవళ్లు, భవిష్యత్తు తరాల మేలు కొరకు వారిని పాఠశాలకు పంపే విషయంలో మెరుగ్గా ఉండేలా పెద్ద బాధ్యత స్వీకరించాలని అన్నారు. దేశంలో సమర్థవంతమైన, అవినీతి రహిత, ప్రభావవంతమైన ప్రజా వస్తువులను సృష్టించడానికి, అభివృద్ధి చెందిన దేశాల్లో చూస్తున్న దానికంటే ఎక్కువ పన్నులు ఉండాలన్నారు. మనలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, చైనా, భారత్ కంటే 5–6 రెట్లు జిడిపికి చేరుకుందని మూర్తి తెలిపారు. అందువల్ల రాజకీయ నాయకులు చైనాను చాలా జాగ్రత్తగా అధ్యయనం చేసి, చైనా నుంచి మనం నేర్చుకోగల మంచి విషయాలు ఏమిటో చూడాలని అన్నారు. దీని వల్ల ఇండియా చైనాలాగా వేగంగా వృద్ధి బాట పడుతుందన్నారు.



## ఆరేళ్ల గరిష్టానికి విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు!
### ఒక్క నవంబరులోనే రూ.14,556 కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశీయ మార్కెట్లలోకి నవంబరు నెలలో విదేశీ పెట్టుబడులు భారీగా వచ్చాయి. ప్రత్యేకించి విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ పరంగా చూస్తే ఆరేళ్ల గరిష్ట స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. దేశీయంగా బాండ్ల మార్కెట్ ఆశాజనకంగా ఉంది. జెపిమోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్ గ్లోబల్ బాండ్ సూచి కూడా ఆశాజనకమైన సంకేతాలివ్వడంనతో విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు 14,556 కోట్ల రూపాయలు ఈ నెలలోనే పెట్టుబడులు కుమ్మరించారు. ఎన్ఎస్‌డిఎల్ గణాంకాలప్రకారంచూస్తే గతఆరేళ్లలో ఇంతటి గ రిష్టస్థాయి విదేశీ పెట్టుబడులు డెట్ మార్కెట్లకు రాలేదని తెలుస్తోంది. ఎకునకవ రాబడులున్న కూపన్‌రేట్లు డెట్ మార్కెట్లలో ఇన్వెస్టర్లను ఊరిస్తున్నాయి. అందువల్లనే ఎఫ్‌పిఐ పెట్టుబడులు గణనీయంగా ఉన్నాయని రాక్‌ఫోర్ట్ ఫిన్‌క్యాప్ వ్యవస్థాపకుడు వెంకటకృష్ణన్ శ్రీనివాసన్ తెలిపారు. అమెరికా పదేళ్ల ట్రెజరీ రాబడులు గణనీయంగా తగ్గాయి. 4.30శాతానికి పడిపోయాయి. భారత ప్రభుత్వం జారీచేసిన పదేళ్ల ట్రెజరీ రాబడులను పరిశీలిస్తే తక్కువే. భారత్ బాండ్ల కూపన్‌రేటు 7.25శాతంగా ఉన్నట్లు శ్రీనివాసన్ తెలిపారు. ఇదే తీరు కొనసాగితే విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంట్లు మరింతగా పెరుగుతాయని ఆయన అంచనా వేసారు.



ఇప్పటివరకూ ఈ ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు 50,057 కోట్ల రూపాయలు భారతీయ డెట్‌మార్కెట్లకు పెట్టుబడులు పెట్టినట్లు తేలింది. గత ఆరేళ్లలో డెట్‌మార్కెట్లలోకి పెట్టుబడులు ఆశాజనకంగా మెరుగుపడినట్లు తేలింది. సావరిన్, కార్పొరేట్ బాండ్లు ఈ దశలో ఉత్సాహాన్నిస్తున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు వీటికే మొగ్గుచూపిస్తున్నారు. దేశీయ ఇన్వెస్టర్ల కంటే విదేశీ ఇన్వెస్టర్లే ఎక్కువ ఇపుడు డెట్ మార్కెట్లపై దృష్టిపెట్టారు. ఇక ఇన్వెస్టర్లు ఈ తీరులో చూస్తే పదేళ్ల బాండ్లవైపు చూస్తున్నారు. సెక్యూరిటీ మార్కెట్లపైనే ఎక్కువ దృష్టికేంద్రీకరించినట్లు ఇన్వెస్టర్లు చెపుతున్నారు. జెపి మోర్గాన్ జిబిఐ ఇఎం సూచీలో భారత్ చేరడంతో మొత్తం 25 నుంచి 50 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని డెట్ మార్కెట్ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే ఇన్వెస్టర్లు ఎక్కువ రిటర్నులు వచ్చే కార్పొరేట్ బాండ్లపైనే ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ఇపుడు డెట్ మార్కెట్లలో డిమాండ్ కూడా పెరిగిందని పరిశీలకులు చెపుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఉదయం స్వల్ప లాభాల మధ్య ప్రారంభమై చివరికి లాభాల్లో ముగిసాయి. బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 87 పాయింట్లు లాభపడి 66,988 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 37 పాయింట్లు పుంజుకొని 20,133 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 85 పాయింట్ల నష్టాన్ని చవిచూసినప్పటికీ, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 290 పాయింట్ల మేర పుంజుకుంది. ఈ క్రమంలో ఫార్మా, రియాల్టీ రంగాలకు చెందిన షేర్లు లాభాలతో మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. ఎన్ఎస్ఇలో అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అపోలో హాస్పిటల్స్, భారతీ ఎయిర్ టెల్, సన్‌ఫార్మా, బిపిసిఎల్, ఐషర్ మోటార్స్, ఎస్‌బిఐ లైఫ్, హీరో మోటార్స్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బ్రిటానియా, విప్రో, ఒఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, ఎల్‌టి, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, సిప్లా జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టాటా కన్జూమర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ కంపెనీలతో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అదానీ పోర్ట్స్, ఎల్‌టిఐఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్ టిసిఎస్, ఏసియన్‌పెయింట్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, హిండాల్కో, టక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, యుపిఎల్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.


## అంబానీతో చేతులు కలిపిన ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్

**ముంబై, నవంబరు 30:** ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్ ఎస్ఎంసిపి భారతమార్కెట్లోకి ప్రవేశించాలని నిర్ణయించింది. ఇందుకోసం అంబానీకి చెందిన రిటైల్ వెంచర్–రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఈ కంపెనీ సాండ్రో, మెజే, ఫోర్స్‌క్ బ్రాండ్ల కింద తన ఫ్యాషన్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. అంబానీతో ఒప్పందం తర్వత ఈ బ్రాండ్ దుస్తులు రిలయన్స్ రిటైల్ ద్వారా దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రియులకు విక్రయించవచ్చని తెలుస్తోంది. సాండ్రో అండ్ మజే 2024లో దేశంలో తమ మొదటి స్టోర్‌ని ప్రారంభిస్తుందని అంచనా. అంబానీతో ఫ్రెంచ్ కంపెనీ కొత్త భాగస్వామ్యం ఎస్ఎంసిపి కంపెనీని ప్రపంచవ్యాప్తంగా 47 దేశాల్లో విస్తరించడంలో భాగంగా జరిగింది. ప్రీమియం నుంచి లగ్జరీ లైఫ్‌స్టైల్ బ్రాండ్‌ల వరకు దేశంలోని అగ్రగామి కంపెనీ అయిన రిలయన్స్ బ్రాండ్స్, బొట్టెగా వెనెటా, టిఫనీ అండ్ కో, వాలెంటినో, వెర్సేస్, జెగ్నా వంటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్రాండ్‌లతో భాగస్వామ్య కలిగి ఉంది. ఇటీవల రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ నీతా అంబానీ రిలయన్స్ రిటైల్ మొదటి స్వదేశ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు.



## చైనా ఫుడ్ వ్యాపారంలోకి జాక్ మా..!

**చైనా, నవంబరు 30:** తాజాగా ఆలీబాబా ఫౌండర్ జాక్ మా ఆహార వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. మా కిచెన్ ఫుడ్ పేరుతో దీనిని ప్రజల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. సమాచారం ప్రకారం కంపెనీ గతబుధవారం తూర్పు చైనాలోని జాక్ మా స్వస్థలమైన హాంగ్‌జౌలో స్టార్టప్ కంపెనీని రిజిస్టర్ చేశారు. ఇది ఇ–కామర్స్, మీల్స్ వ్యాపారంలో విస్తృతంగా వ్యాపారాన్ని విస్తరించాలని చూస్తున్నట్లు ఊహాగానాలు నడుస్తున్నాయి. టెక్ దిగ్గజం అలీబాబాకి కూడా స్థావంగా పనిచేస్తుంది. మా కొత్త వెంచర్ ముందుగా ప్యాక్ చేయబడిన ఆహారం, దిగుమతులు, ఎగుమతులు, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడంపై దృష్టిపెడుతుందని నేషనల్ ఎంటర్‌ప్రైజ్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ పబ్లిసిటీ సిస్టమ్ సమాచారం ప్రకారం వెల్లడైంది. కంపెనీని 10 మిలియన్ యువాన్ల పెట్టుబడితో ప్రారంభించినట్లు తెలిసింది. జాప్ మా 100 శాతం యాజమాన్యాన్ని కలిగి ఉంది. సెటప్ చైనాలో రేడీమేడ్ చైనా ప్రధాన నగరాల్లో రెడీటూఈట్ భోజన కిట్లు, ఇతర రకాల ప్రీ – ప్యాకేజ్డ్ ఫుడ్‌లకు కూడా డిమాండ్ పెరిగింది. సాధారణ అసెంబ్లీ లేదా వంట అవసరమయ్యే ఫుడ్ బాక్స్‌ల విక్రయాలు 2018లో 10.6 బిలియన్ యూవాన్ నుంచి 29.1 బిలియన్ యువాన్‌కి దాదాపు మూడు రెట్లు పెరుగుదలను నమోదుచేసింది.



## లిస్టింగ్‌లో టాటా జోష్

**ముంబై, నవంబరు 30:** రెండు దశాబ్దాల తర్వాతటాటాల నుంచి వచ్చిన ఐపిఒ ఇన్వెస్టర్లను లాభాల్లో ముంచేసింది. తొలిరోజే ఏకంగా ఇష్యూ ధర కంటే 140శాతం లాభాలతో ప్రీమియం ధర వద్ద స్టాక్ మార్కెట్లో జాబితా చేయబడింది. టాటా టెక్నాలజీస్ ఐపిఒ పెట్టుబడిదారులకు ఊహించని లాభాలను తొలిరోజు అందించి లాభాల పంట పండించింది. చాలాకాలం ఎదురుచూపుల తర్వాతగురువారంఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో షేర్ జాబితా అయ్యిం ది. స్టాక్ 140 శాతం అద్భుత ప్రీమియం రేటు రూ.1190.95 వద్ద బిఎస్ఇలో, రూ.1200 రేటు వద్ద ఎన్ఎస్ఇలో లిస్ట్ అయ్యాయి. షేర్లు లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే బిఎస్ఇలో స్టాక్ ధర ఇష్యూ రేటు కంటే దాదాపు 180శాతం పెరిగి రూ.1398కి చేరుకున్నాయి. వాస్తవానికి టాటా టెక్నాలజీస్ ఐపిఒ కోసం తన షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.475–500గా ప్రకటించింది. అయితే తొలిరోజు నుంచే ఇష్యూ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందనను పొందింది. దీంతో గ్రేమార్కెట్లో భారీగా ప్రీమియం పెరిగింది. అయితే గురువారం మార్కెట్లో బలమైన లాభాలను పెట్టుబడిదారులకుఅందించింది. ఇది 18యేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టాటా గ్రూప్ నుంచి వచ్చిన ఐపిఒ కావడంతో అత్యధికంగా ఇన్వెస్టర్లను ఆకర్షించింది. దీనికి ముందు చివరిగా 2004లో టిసిఎస్ ఐపిఒ టాటాల నుంచి వచ్చింది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం ఐపిఒ నవంబరు 22న ప్రారంభమై నవంబరు 24న ముగిసింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.3,042 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది.టాటా టెక్ ఐపిఒ 6.09కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్‌ను కలిగి ఉంది.

# వాణిజ్యం

## 'పోతే పోండి..బెదిరించొద్దు'.. అడ్వర్టైజర్లపై మస్క్ ఫైర్!

**న్యూయార్క్, నవంబరు 30:** తమ సామాజిక మాధ్యమం 'ఎక్స్'పై వాణిజ్య ప్రకటనలను నిలిపివేసిన కంపెనీలపై ఎలాన్ మస్క్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను చేసిన కొన్ని వ్యాఖ్యలను సాకుగా చూపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని అభిప్రాయపడ్డారు. అలాంటి వారి ప్రకటనలు తమకు అవసరం లేదని, వెళ్లాలనుకునేవారు వెళ్లొచ్చని కఠినంగా వ్యాఖ్యానించారు. మరోవైపు ఇటీవల 'ఎక్స్'లో ఓ యూదు వ్యతిరేక పోస్టుకు మద్దతునిచ్చినందుకు మస్క్ తాజాగా క్షమాపణలు చెప్పారు. తాను ఇప్పటి వరకు చేసిన మెజేస్‌లలో ఇదే అత్యంత దారుణమైన పోస్ట్ అని అన్నారు. 'ఎక్స్' నుంచి



వాణిజ్య ప్రకటనలను ఉపసంహరించుకోవాలని చూస్తున్న వారికి ఇది ఆయుధంగా మారిందని పేర్కొన్నారు. అయితే తాను యూదు వ్యతిరేకిని అని ప్రచారం చేస్తూ బెదిరించాలనుకోవద్దని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యల సందర్భంగా ఆయన ఓ అభ్యంతరకర పదాన్ని పలుసార్లు ఉపయోగించారు. అలాగే 'ఎక్స్'కు వాణిజ్య ప్రకటనలను నిలిపివేసిన కంపెనీల జాబితాలో ఉన్న వాల్ట్ డిస్నీ సిఇఒ బాబ్ ఇగర్ పేరును నేరుగా ప్రస్తావించారు. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం నేపథ్యంలో 'గ్రేట్ రీ ప్లేస్‌మెంట్' పేరిట సామాజిక మాధ్యమాల్లో ఓ యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్న విషయం విదితమే. వామపక్షవాదులు, యూదులు కలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్వేతజాతి వ్యతిరేక ఉద్యమాన్ని నడుపుతున్నారన్నది 'గ్రేట్ రీప్లేస్‌మెంట్' సారాంశం. దీన్ని ఆధారం చేసుకొని ఇటీవల ఓ వ్యక్తి 'ఎక్స్'లో యూదు వ్యతిరేక పోస్ట్ చేశారు. దీనికి మస్క్ మద్దతు తెలిపారు. నాటి నుంచి మస్క్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం ఇజ్రయెల్‌లో ఆయన పర్యటించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్నవారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.